


పెన్ పవర్
తెలంగాణ రౌండప్

# తప్పుడు లేఅవుట్‌లో..! విల్లాలకు అక్రమ అనుమతులు..!


## జీహెచ్ఎంసీలో విలీనానికంటే ముందే..అనుమతులు మంజూరు..

- అక్రమ లేఅవుట్‌లో దాదాపు 200 పైగా విల్లాలు గుర్తించి, మున్సిపల్ నిషేధం..
- కత్వ చెరువు ఎఫ్‌టిఎల్ బఫర్ జోన్‌లో దాదాపు 30 అక్రమ నిర్మాణాలు గుర్తింపు..
- చెరువు పరిధిలోని ఆ 30లో 15 విల్లాలు గతేడాది కూల్చివేసిన హైడ్రా..
- మల్లంపేట్‌లో ఈ భూబాగోతం,సుమారు 5-20 ఎకరాలు సర్కారీ జమీన్ మాయం ..

మాధవ్ పత్తి..
మేడ్చల్ జిల్లా బ్యూరో, పెన్ పవర్, మే 15:

గతంలో ఏసిబి దాడులు జరిగినా ఆ అధికారిలో "ధనదాహం" తీరలేదు కాబోలు.. భార్యా భర్తలు ఇద్దరూ ప్రభుత్వంలో ఉన్నతాధికారులే.. ఎంత లేదన్నా ఇద్దరికీ కలిపి నెల నెలా రూ.5 లక్షలు పైమాటే వేతనాలు వస్తాయి.. అయినప్పటికీ అక్రమ సంపాదనపై వ్యామోహం తగ్గలేదు, అవినీతి ఆరోపణల నేపథ్యంలో 'అనీశా' అధికారులు, ఆదాయానికి మించిన ఆస్తులు గుర్తించి ఊడ్చుకెళ్ళారు.. ఇలాంటి అధికారులు తదుపరి, విధుల నిర్వహణలో అయినా..! ఎంతో జాగ్రత్త వహించాలి.. అలాంటి అధికారి, గత నష్టాన్ని పూడ్చాలని చూశాడో..! లేక వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకున్నాడో తెలియదు కానీ..! మున్సిపాలిటీలు జీహెచ్ఎంసిలో విలీనం చేసే ప్రక్రియను, ఆసారు బాగా వినియోగించుకున్నాడని స్పష్టమవుతుంది..?మరోసారి తన చేతివాటాన్ని ప్రదర్శించి, "ఇన్‌స్టాంట్ అప్రువల్ బిల్డింగ్ పర్మిషన్‌ల" (ఐఏబిపి) మాటున తప్పుడు అనుమతులు మంజూరు చేయడం, వివాదాస్పదంగా మారింది.. అందులోనూ ప్రభుత్వ భూమిలో, విచిత్రంగా ప్లాట్ నెంబర్‌లు వేసి, వక్రమార్గంలో "8 పర్మిషన్‌లు మంజూరు చేశారు.. దీంతోపాటు వాటికి మార్టిగేజ్ రిజిస్ట్రేషన్‌లు కూడా పూర్తి చేయడం గమనార్హం..

-4లో




రెవెన్యూ అధికారుల స్కెచ్ మ్యాప్‌లో ఆక్రమణల పర్వం స్పష్టత..

- మల్లంపేట్ 'జిఎల్‌సి' క్రిబ్స్ కాలనీ పేరిట ప్రభుత్వ భూమిలో దర్జాగా నిర్మాణాలు..
- కొనుగోలు చేసిన భూమి పేరుతో..! బిల్డర్ బినామీలకు ప్రభుత్వ భూమి రిజిస్ట్రేషన్..
- మల్లంపేట్‌కి చెందిన ఈ భూవివాదంపై మేడ్చల్ రిజిస్ట్రార్‌కు ఫిర్యాదు..
- అక్రమంగా మార్టిగేజ్ రిజిస్ట్రేషన్‌లపై విచారణ కోరిన ఆకుల సతీష్..
- మల్లంపేట్ సర్వే నెంబర్లు 170/3, 170/4, 170/5లో అక్రమ రిజిస్ట్రేషన్‌ల ఆరోపణలు.
- 8 విల్లాలకు సంబంధించిన మార్టిగేజ్ రిజిస్ట్రేషన్‌లపై విచారణ డిమాండ్
- కొనుగోలు చేసిన భూమి కంటే..అదనంగా రిజిస్ట్రేషన్‌లు జరిగాయని ఆరోపణలు..
- తదుపరి రిజిస్ట్రేషన్‌లు అయినా నిలిపివేయాలని జిల్లా రిజిస్ట్రార్‌కు విజ్ఞప్తి..

01
ఇప్పుడు పెన్ పవర్ దిన పత్రికలో
క్లాసిఫైడ్ యాడ్స్
కేవలం
యాడ్ 100/-కే
' ఐదు రోజులకు '
'4 సెం.మీ 4 సెం.మీ'
'మరిన్ని వివరాలకు సంప్రదించండి '
93948 55244
షరతులు వర్తిస్తాయి

## పేట్ బషీరాబాద్ పియస్‌లో.. సోషల్ మీడియా ఖాతాలపై కేసులు..

- పోక్సో మైనర్ బాలిక ఫోటోలు, వీడియోలు ప్రచారం..
- సోషల్ మీడియా ఖాతాల నిర్వాహకుల గుర్తింపు..
- ఎఫైఆర్ నెం. 706/2026 కింద కేసు నమోదు..
- పోక్సో, జువైనల్ జస్టిస్ యాక్ట్, బిఎన్ఎస్ సెక్షన్‌ల అమలు..
- బాధితుల వివరాల ప్రచారంపై పోలీసుల హెచ్చరిక..

-5 లో




## బండి సంజయ్ తల్లి శకుంతలకు గుండెపోటు

హుటాహుటీన కరీంనగర్ నుంచి హైదరాబాద్ తరలింపు
గచ్చిబౌలిలోని మెడికవర్ ఆసుపత్రిలో చికిత్స
స్టంట్ వేసి ఐసీయూలో చికిత్స అందిస్తున్న వైద్యులు





**హైదరాబాద్ పెన్ పవర్:**కేంద్ర సహాయమంత్రి బండి సంజయ్ తల్లి శకుంతల గుండెపోటుకు గురయ్యారు. దీంతో కుటుంబసభ్యులు ఆమెను హుటాహుటిన కరీంనగర్ నుంచి హైదరాబాద్‌కు తీసుకువచ్చారు. ఆమెను గచ్చిబౌలిలోని మెడికవర్ ఆసుపత్రిలో చేర్పించారు. శకుంతల గుండెకు వైద్యులు స్టంట్ వేశారు. ప్రస్తుతం ఆమె ఐసీయూలో వైద్యుల పర్యవేక్షణలో ఉన్నారు. ఆమె ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని వైద్యులు తెలిపారు.బండి సంజయ్ కూడా మెడికవర్ ఆసుపత్రికి చేరుకున్నారు. తల్లి ఆరోగ్య పరిస్థితిపై వైద్యులతో మాట్లాడి తెలుసుకున్నారు. శకుంతలకు గుండెపోటు రావడంతో బండి సంజయ్ కుటుంబ సభ్యులు ఆందోళన చెందుతున్నారు. గత వారం రోజులుగా బండి భగీరథ్ పోక్సో కేసు మీడియాలో, సోషల్ మీడియాలో చర్చనీయాంశంగా మారిన విషయం తెలిసిందే.

# తప్పుడు లేఅవుట్‌లో..! విల్లాలకు అక్రమ అనుమతులు..!



మల్లంపేట్ 'జిఎల్‌సి'లో 8 అక్రమ అనుమతుల, అక్రమ నిర్మాణాలు..



GOVERNMENT OF TELANGANA
Registration and Stamps Department

From
The Public Information Officer
Quthbullapur,
Medchal-Malkajgiri District.

To
Sri.Dhulipudi Veera Venkata Prasad
Plot No.13, Sitarama Homes,
Near Bharat Petrol Pump
Nizampet Road, Bachupally,
Hyderabad, Pin Code:500090.
Mobile No. 8008588846.

Lr. No. 36/40/RTI/2021 Dated: 13-01-2022

Sub: Application under Right to Information Act, 2005 – Certain Information sought for – Furnishing of - Regarding.

Ref: Application of Sri.Dhulipudi Veera Venkata Prasad,Dt: 18.12.2021

@@@

With reference to your letter cited, it is to inform you that properties sold by M/s. Lakshmi Srinivasa Constructions (total 307 transactions with 47473 Sq.Yds) and purchased by M/s. Lakshmi Srinivasa Constructions (total 62550 Sq.Yds through 16 documents). Out of 307 transactions, 26 open plots registered with HMDA permission and other transactions were registered with structures, constructed by getting permission from Grampanchayat Mallampet and registered in the year 2020 & 2021. All the documents registered after getting sanction plan from the then Grampanchayat Mallampet. No irregularities occurred in registration of Villas in Sy. Nos. 170/3, 170/4, 170/5 at Mallampet village, Dundigal-Gandimaisamma Mandal, Medchal-Malkajgiri Dist. All transactions were done as per the provisions of the Registration Act, 1908.


This office cannot stop registrations unless it is covered in Court case or it is notified under section 22-A of the Registration Act-1908.

Hence informed under RTI Act, 2005.

Public Information officer/
Sub Registrar Quthbullapur,
Medchal-Malkajgiri District.
PUBLIC INFORMATION OFFICER
SUB-REGISTRAR
SRO QUTHBULLAPUR, M.M. DIST.

## జీహెచ్‌ఎంసి యాక్ట్- హెచ్‌ఎండిఏ నిబంధనలు ఉల్లంఘన..

ఈ మొత్తం వ్యవహారం జీహెచ్‌ఎంసి యాక్ట్: 1955, హెచ్‌ఎండిఏ నియమావళి ఉల్లంఘనగా భావించాలని సతీష్ ఆరోపించారు.. అక్రమంగా జారీ చేసిన అన్ని అనుమతులను తక్షణమే రద్దు చేయాలి.. A1, B1, C1, D1 పేర్లతో జారీ చేసిన ప్లాట్ అనుమతులపై పూర్తి స్థాయి విచారణ జరపాలి.. అప్పటి మున్సిపల్ కమిషనర్ పాత్రపై కూలంకషంగా విచారణ జరిపి శాఖాపరంగా, చట్టపరమైన చర్యలు తీసుకోవాలి.. అక్రమ నిర్మాణాలను నిలిపివేసి బాధ్యులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలి.. ప్రభుత్వ భూములను రక్షించి ప్రజలను మోసపూరిత లావాదేవీల నుంచి కాపాడాలి..ఈ అంశంపై ప్రభుత్వం, సిఎంసి, జీహెచ్‌ఎంసి సంబంధిత శాఖలు తక్షణ చర్యలు తీసుకుని ప్రజా ప్రయోజనాలను కాపాడాలని ఆకుల సతీష్ డిమాండ్ చేశారు.



CYBERABAD MUNICIPAL CORPORATION
O/o the Deputy Commissioner,
Dundigal Circle-59,
CMC, Hyderabad.

INTIMATION

Lr. No.A/12/TPS/DUND/C-59/CMC/2026,Dt: 05-05-2026

Sub:-CMC – Dundigal Circle-59 – Town Planning Section – Complaint regarding alleged unauthorized layout development and building permissions in GLC Cribs Colony, Survey Nos.170/3, 170/4, 170/5 & 170/1 of Mallampet Village – Complaint examined – Show Cause Notice issued to the permit holder – Intimation – Reg.

Ref:- Your complaint submitted through Prajavani Grievance No.A/12 /TPS/ HO /CMC/2026, dated 04-05-2026.

<<<>>>

With reference to the complaint cited, it is to inform that the allegations made by you regarding unauthorized layout development, discrepancies in land extent, alleged Government land encroachment, and permissions granted in GLC Cribs Colony situated in Survey Nos.170/3, 170/4, 170/5 & 170/1 of Mallampet Village have been taken on record and examined by this office.

In this regard, Show Cause Notices have been issued on 05-05-2026 to the concerned eight individual owners, calling upon them to submit detailed explanations along with title documents, revenue records, layout approval particulars, and other supporting documents regarding the legality and permissibility of the subject land and constructions.

Further, the permit holders have also been directed to attend a personal hearing before the undersigned on 12-05-2026 at 11:00 AM. The matter will be examined in detail based on the records, explanations, and field verification, and further necessary action will be taken in accordance with the provisions of the GHMC Act, 1955, TG-bPASS Act, 2020, and other applicable laws.

This is for your information.

Deputy Commissioner,
Dundigal Circle-59,
CMC, Hyderabad.


To
Sri Akula Sathish,
P NO.20, Srinivas Nagar,
Nizampet, Medchal Dist -500090
Ph No.9912345194

## స.హ.చట్టం సమాచారంతో సంచలన నిజాలు..

ఆర్టీఐ సమాచారం ద్వారా సంచలన నిజాలు వెలుగులోకి వచ్చాయి.. అనుమతి లేని లేఅవుట్‌లో సుమారు 200 కుపైగా విల్లాలు నిర్మించారని, సర్వే నెంబర్ 170/1 ప్రభుత్వ భూమిలో సుమారు 35 విల్లాలు నిర్మించినట్లు ఆరోపణలు ఉన్నాయి.. కత్వ చెరువు పరిధిలో సుమారు 30 అక్రమ విల్లాలు నిర్మించారని, అందులో 15 విల్లాలు గతేడాది హైడ్రా అధికారులు కూల్చేశారని అన్నారు.. బిల్డర్ భూమి కొనుగోలు చేసిన విస్తీర్ణం కంటే..! అదనంగా భూమిని విక్రయించి రిజిస్ట్రేషన్లు చేసినట్లు రికార్డులు సూచిస్తున్నాయని ఆకుల సతీష్ పేర్కొన్నారు..

- 3 పేజి తరువాయి

దుండిగల్ మండలం, దుండిగల్ సర్కిల్-59 సిఎంసి పరిధిలోని, మల్లంపేట్ గ్రామ శివారు సర్వే నెంబర్లు 170/3, 170/4, 170/5లో, 8 అక్రమ విల్లాలకు సంబంధించి, అక్రమ మార్ట్‌గేజ్ రిజిస్ట్రేషన్‌లు జరిగాయని ఆరోపిస్తూ, ఈ వ్యవహారంపై సమగ్ర విచారణ చేపట్టాలని ఆకుల సతీష్ కోరారు.. ఆర్‌టీఐ ద్వారా లభించిన సమాచారం ప్రకారం గతంలో జరిగిన లావాదేవీలలో, బిల్డర్ భూ ఆక్రమణలకు పాల్పడినట్లు తేటతెల్లం అయింది..కొనుగోలు చేసిన భూమి కంటే, అదనపు భూమికి రిజిస్ట్రేషన్ జరిగినట్లు రికార్డులు సూచిస్తున్నాయని ఫిర్యాదులో పేర్కొన్నారు.. వివాదాస్పద భూములపై దుండిగల్ సర్కిల్ అధికారులు అక్రమంగా మంజూరు చేసిన అనుమతుల, ఆధారంగా రిజిస్ట్రేషన్లు కొనసాగడంపై అనుమానాలు వ్యక్తం అవుతున్నాయని సతీష్ ఆరోపించారు.. ఈ అక్రమ రిజిస్ట్రేషన్లు సాఫీగా కొనసాగితే, ఇతరులకు హక్కులు ఏర్పడి.. ప్రభుత్వ భూములకు, ప్రజా ప్రయోజనాలకు నష్టం వాటిల్లే అవకాశం ఉందని హెచ్చరించారు.. ఈ నేపథ్యంలో సంబంధిత మార్ట్‌గేజ్ రిజిస్ట్రేషన్లను వెంటనే రద్దు చేయాలని ఫిర్యాదులో పేర్కొన్నారు.. తదుపరి క్రయవిక్రయాలు నిలిపి వేయకపోతే, తప్పుడు రిజిస్ట్రేషన్‌లు ప్రోత్సహించిన వారు అవుతారని అన్నారు.. అవసరమైతే రిజిస్ట్రేషన్ చట్టం సెక్షన్ 22-ఏ కింద భూములను నోటిఫై చేసి ప్రజా ప్రయోజనాలను కాపాడాలని, విచారణలో అక్రమాలు తేలితే బాధ్యులపై చర్యలు తీసుకోవాలని ఆకుల సతీష్ విజ్ఞప్తి చేశారు..



GOVERNMENT OF TELANGANA
REVENUE DEPARTMENT

ADDITIONAL COLLECTOR (LOCAL BODIES) PESHI
20 NOV 2021
MEDCHAL- MALKAJGIRI DIST.

From:
Dr.S. Harish, I.A.S.,
Collector & District Magistrate,
Medchal – Malkajgiri District.

To:
The Municipal Commissioner,
Dundigal Municipality,
Medchal-Malkajgiri District

Lr.No. A1/2256/2021, Dated: 18.11.2021

Sir,

Sub: DISTRICT ADMINISTRATION – LOCAL BODIES - Medchal-Malkajgiri District – Illegal permissions & constructions in FTL/Buffer Zone of Katwa Cheruvu of Mallampet village, Dundigal Mandal - Instructions issued to take action against illegal encroachments and also to file criminal cases against the wrong doers - Regarding.

Ref : Report of the District Panchayat Officer, Medchal-Malkajgiri District, Lr.No. 2784/2021-B2 (Pts), dated: 16.11.2021.

***

Attention is drawn to the reference cited, wherein it has been reported that the EE (I & CADD), Hyderabad has identified illegal constructions going on in FTL/Buffer Zone of Katwa Cheruvu, Mallampet village, Dundigal Mandal. Further reported that (08) villas are coming under Buffer Zone and Municipal Commissioner, Dundigal Municipality has informed that permission for few villas was accorded by the then Panchayat Secretaries, Grampanchayat.

In this regard, it is noticed that, the Municipal Commissioner has not bothered to stop illegal structures taken up in Buffer Zone of Katwa Cheruvu of Mallampet village. The commissioner and staff are supposed to verify the genuinity of permission but failed to do so.


In view of the above, it is hereby directed to take stringent action against the illegal / invalid (260) permissions and illegal constructions in the Buffer Zone / FTL of Katwa Cheruvu and other areas and also directed to take necessary steps to file the criminal cases under appropriate act/rules against the wrong doers and report compliance immediately. Report on the above should reach this office in (7) days.

Yours faithfully,
Sd/-
Collector &
District Magistrate,
Medchal-Malkajgiri District.

Copy to the Additional Collector (Local Bodies), Medchal-Malkajgiri District with a request to pursue the matter and report compliance.

//Attested//
District Revenue Officer,
Medchal-Malkajgiri District.

2022 అక్టోబర్ 3న దుండిగల్ మున్సిపల్ నుండి 208 అక్రమ విల్లాలు నిషేధిత జాబితాలో..



DUNDIGAL MUNICIPALITY MEDCHAL-MALKAJGIRI DISTRICT

Office of the Municipal Commissioner,
Dundigal Municipality,
Dundigal-Gandimysamma Mandal,
Medchal-Malkajgiri District.

To
The District Collector,
Medchal-Malkajgiri District,
HYDERABAD.

Lr No.170/DM/TPS/MMD/2022, dt. 03-10-2022

Sub: DM – Town Planning Section – Unauthorisedly constructed 208 buildings relating to M/S. Lakshmi Srinivasa Constructions, in Survey Nos. 170/3 and 170/5, situated at Mallampet Village, Dundigal-Gandimysamma Mandal, Medchal-Malkajgiri District – Request to instruct the Sub-Registrar under section 22 (a) for inclusion of 208 buildings in prohibitory watch register and not to register them as they have constructed with fake building permissions; TPCPDCL for not to provide either temporary and permanent power supply connections and HMWS & SB for not to provide either temporary or permanent water supply connections – Regarding.

Ref: 1. Memo vide Roc No.404188/2021/K2-2, dated 06-01-2022 of CDMA, Hyd.
2. This office Lr No.170/DM/TPS/MMD/2022, dated

<><><>

With reference to the subject cited and in continuation to this office letter referred to 2nd cited, it is to submit that in terms of Memo referred to 1st cited above M/S. Lakshmi Srinivasa Constructions have unauthorisedly constructed 208 buildings in Survey Nos. 170/3 and 170/5, situated at Mallampet Village, Dundigal-Gandimysamma Mandal, Medchal-Malkajgiri District with fake building permissions, your kind authority is requested to instruct the Sub-Registrar under Section 22 (a) to include the said 208 buildings in the prohibitory watch register and not to register them as they have constructed with fake building permissions; TPCPDCL for not to provide either temporary and permanent power supply connections and HMWS & SB for not to provide either temporary or permanent water supply connections.

Yours faithfully,
COMMISSIONER
Dundigal Municipality

2021లో మల్లంపేట్ 'జిఎల్‌సి' వెంచర్‌లో 260 అక్రమ విల్లాలపై చర్యలకు కలెక్టర్ ఆదేశాలు..

## అక్రమ లేఅవుట్‌లో..! విచిత్రమైన ప్లాట్ నెంబర్‌లు..

మల్లంపేట్ గ్రామ పరిధిలోని సర్వే నెంబర్లు 170/1, 170/3, 170/4 170/5లో అక్రమ లేఅవుట్లు, అనధికార విల్లాల నిర్మాణాలు, నకిలీ రిజిస్ట్రేషన్‌లు, చట్టవిరుద్ధంగా భవన నిర్మాణ అనుమతుల వ్యవహారం, సంబంధిత అధికారుల చేతివాటాన్ని బట్టబయలు చేస్తోంది.. వివాదాస్పదంగా మారిన మల్లంపేట్ 'జిఎల్‌సి' క్రిబ్స్ కాలనీ పేరుతో అభివృద్ధి చేసిన లేఅవుట్‌కు, అటు హెచ్‌ఎండిఏ అనుమతులు లేకపోయినా..! ఇటు గ్రామపంచాయతీ, మున్సిపల్ రికార్డుల్లోనూ ఎటువంటి అప్రూవ్డ్ లేఅవుట్‌గా ఆధారాలు లేనప్పటికీ..! A1, B1, C1, D1 పేర్లతో ప్లాట్ నెంబర్‌లు సృష్టించి, నిబంధనలకు విరుద్ధంగా ఎనిమిది విల్లాలకి అక్రమంగా అనుమతులు మంజూరు జారీ చేయడమే కాకుండా..! మరో 16 విల్లాలకు చేసుకున్న దరఖాస్తులు "షార్ట్ ఫాల్" కింద ఫైండింగ్‌లో పెట్టారు.. అందులో 'జిఎల్‌సి' బిల్డర్ గుర్రం విజయలక్ష్మి ఐదు అనుమతులకు దరఖాస్తు చేసినట్టు ఆకుల సతీష్ ఆరోపించారు..

## మాజీ డిప్యూటీ కమిషనర్ అండతోనే..?

జీహెచ్‌ఎంసిలో మున్సిపల్ విలీన పక్రియ, కొందరు అవినీతి అధికారులకు.. భూ కబ్జాదారులకు, అక్రమ నిర్మాణ దారులకి వరంగా మారిందనే చెప్పాలి.. ఈ విలీన ప్రక్రియకు ముందు పెద్ద కుంభకోణానికి తెరలేపినట్టు ఒకటొకటిగా వెలుగులోకి వస్తున్నాయి.. 2025 డిసెంబర్‌లో అప్పటి మున్సిపల్ కమిషనర్, జీహెచ్‌ఎంసిలో విలీనం జరగకముందే, సర్వే నెంబర్ 170/1, 170/3, 170/4, 170/5లో చట్టవిరుద్ధంగా భవన నిర్మాణ అనుమతులు మంజూరు చేసినట్లు సమాచారం.. ఇప్పటికే సంబంధిత సర్వే నంబర్‌లపై, 2021 నుండి పలురకాల వివాదాలపై కలెక్టర్ ఆదేశాలు, ప్రొసీడింగ్‌లు ఉన్నాయి.. దుండిగల్ సర్కిల్-59 సిఎంసి అధికారులకు ఈ విషయం తెలియనిది కాదు..! కలెక్టర్ ఆదేశాలతో, స్వయంగా పోలీస్ కేసుల నమోదుకు ఫిర్యాదు మొదలుకొని, రిజిస్ట్రేషన్‌ల నిలిపివేత, మౌలిక సదుపాయాల కల్పన రద్దుకు, చర్యలు చేపట్టిన అదే దుండిగల్ సర్కిల్-59 సిఎంసి అధికారులచే, ఈ అక్రమ అనుమతులు ఎలా మంజూరు చేశారని ఆకుల సతీష్ ప్రశ్నించారు..

# 'సర్'ను ఏడాదిన్నరపాటు చేపట్టాలి

### పారదర్శకంగా, నిష్పక్షపాతంగా నిర్వహించాలి

### మహేశ్‌కుమార్‌గౌడ్ నేతృత్వంలో కాంగ్రెస్ బృందం వినతి



**హైదరాబాద్ పెన్ పవర్:** తెలంగాణలో ఓటర్ల జాబితా సమగ్ర సవరణ (సర్) ప్రక్రియను సజావుగా, పారదర్శకంగా, నిష్పక్షపాతంగా నిర్వహించాలని ఎన్నికల కమిషన్‌ను పీసీసీ కోరింది. రాష్ట్రంలో ఎన్నికలకు ఇంకా రెండేళ్లకు పైగా సమయం ఉన్నందున ఇతర రాష్ట్రాల్లో మాదిరిగా 2-3 నెలల్లో హడావిడిగా ముగించకుండా, ఏడాదిన్నరపాటు జాగ్రత్తగా చేయాలని సూచించింది. 'సర్'లో ఓటు తొలగిస్తే దరఖాస్తు చేసుకోవడానికి గడువును 3 నెలలకు పెంచాలని విజ్ఞప్తి చేసింది. ఈ మేరకు పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్ నేతృత్వంలో కాంగ్రెస్ ప్రతినిధుల బృందం శుక్రవారం హైదరాబాద్‌లోని బూర్గుల రామకృష్ణారావు భవన్‌లో రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి (సీఈవో) సుదర్శన్‌రెడ్డిని కలిసింది. తెలంగాణలో జరుగుతున్న 'సర్' ముందస్తు మ్యాపింగ్‌లో భాగంగా కొన్ని ఆందోళనకర విషయాలపైన.. అలాగే పలు సూచనలు చేస్తూ 22 అంశాలతో కూడిన వినతిపత్రం సుదర్శన్‌రెడ్డికి అందజేసింది. సీఈవోను కలిసినవారిలో మంత్రి పొన్నం ప్రభాకర్, ఎంపీలు చామల కిరణ్‌కుమార్‌రెడ్డి, అనిల్‌కుమార్ యాదవ్, ప్రభుత్వ విప్ బల్మూరి వెంకట్, ఎమ్మెల్యేలు కవ్వంపల్లి సత్యనారాయణ, శ్రీగణేష్, నవీన్ యాదవ్, వివిధ కార్పొరేషన్ల ఛైర్మన్లు, వైస్ ఛైర్మన్లు ఉన్నారు.కేంద్ర మంత్రులు కిషన్‌రెడ్డి, బండి సంజయ్ బోగస్ ఓట్లతోనే గెలిచారని మహేశ్‌కుమార్‌గౌడ్ ఆరోపించారు. సుదర్శన్‌రెడ్డిని కలిసిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. "లౌకికవాదాన్ని నమ్ముకున్నవారి ఓట్లను.. సర్ పేరిట తొలగించే ప్రక్రియ జరుగుతోంది. దానికి పశ్చిమబెంగాల్ ఎన్నికలే నిదర్శనం. అక్కడ 90 లక్షల ఓట్లు తొలగించి.. 60 లక్షల ఓట్లు కలిపారు. 30 లక్షల మందికి దరఖాస్తు చేసుకునేందుకు తగినంత గడువు ఇవ్వలేదు. జనగణన ప్రక్రియ ఇప్పటికే జరుగుతున్నందున దాంతోపాటే సర్ నిర్వహిస్తే.. సిబ్బందిపై ఒత్తిడి పెరుగుతుంది. బూత్ లెవెల్ అధికారులు ప్రత్యక్షంగా 3-4 సార్లు ప్రతి ఇంటికి వెళ్లి ఓటు తనిఖీ చేయాలి. విదేశీయులు ఉన్నారనే నెపంతో ఓట్లు తొలగించే ప్రక్రియ సరికాదు" అని మహేశ్‌కుమార్‌గౌడ్ పేర్కొన్నారు.





# బండి భగీరథ్‌కు హైకోర్టులో చుక్కెదురు



- ముందస్తు బెయిల్ పిటిషన్‌పై ముగిసిన ఇరుపక్షాల వాదనలు..
- అరెస్ట్ చేయకుండా రక్షణ కల్పించాలన్న భగీరథ్ తరపు న్యాయవాది నిరంజన్‌రెడ్డి..
- వెకేషన్ బెంచ్ సమయంలో.. ఇంటరిమ్ రిలీఫ్ ఇవ్వడం నిషేధం:బాధితురాలి తరపు న్యాయవాది..
- తదుపరి విచారణలో తుది ఉత్తర్వులు ఇస్తామన్న హై కోర్టు..

## ఈ పరిస్థితిలో ఎలాంటి మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వబోమన్న హైకోర్టు..

**హైదరాబాద్, పెన్ పవర్, మే 15:** పోక్సో కేసులో బండి భగీరత్‌కు చుక్కెదురు అయింది.. మధ్యంతర ముందస్తు బెయిల్‌కు తెలంగాణ హైకోర్టు నిరాకరించింది..పోక్సో చట్టం కింద నమోదైన కేసులో బండి భగీరత్‌కు తెలంగాణ హైకోర్టులో మధ్యంతర ముందస్తు బెయిల్ మంజూరు చేయాలన్న అభ్యర్థనను హైకోర్టు తిరస్కరించింది.. ఈ సందర్భంగా పిటిషనర్ తరపు న్యాయవాది నిరంజన్ రెడ్డి కోర్టులో పలు వాదనలు వినిపించారు. కేసులో నమోదైన ఫిర్యాదు, బాధితురాలి ప్రవర్తన, కాల్ రికార్డులు, చాటింగ్ వివరాలు తదితర అంశాలను ప్రస్తావిస్తూ తన క్లయింట్‌పై వచ్చిన ఆరోపణలపై అనుమానాలు ఉన్నాయని వాదించారు..నిరంజన్ రెడ్డి వాదనల ప్రకారం, బాధితురాలి తల్లి ఇచ్చిన ఫిర్యాదులో తన కుమార్తెను డిసెంబర్ 31న రెండు రోజుల పాటు ఫామ్‌హౌస్‌లో ఉంచారని పేర్కొన్నారని తెలిపారు.. అలాగే బలవంతంగా ఆల్కహాల్ తాగించారని కూడా ఫిర్యాదులో ఆరోపణలు ఉన్నాయని చెప్పారు.. అయితే అదే ఫిర్యాదులో బాధితురాలు, నిందితుడితో పాటు మరో ఐదుగురు కూడా ఫామ్‌హౌస్‌లో ఉన్నట్లు పేర్కొన్నారని కోర్టు దృష్టికి తీసుకెళ్లారు.. ఈ సందర్భంగా ఫోటోలు, వీడియోల అంశాన్ని కూడా ప్రస్తావించిన నిరంజన్ రెడ్డి, స్నేహితులు తీసుకున్న ఫోటోలను పరిశీలిస్తే బాధితురాలు స్వచ్ఛందంగానే ఆల్కహాల్ తీసుకున్నట్లు కనిపిస్తోందని అన్నారు.. బాధితురాలిని కించపరచాలనే ఉద్దేశ్యం తమకు లేదని, తన క్లయింట్‌పై జరుగుతున్న దుష్ప్రచారంపై స్పష్టత ఇవ్వడం కోసమే ఈ విషయాలను వెల్లడిస్తున్నామని తెలిపారు. అవసరమైతే తమ వద్ద ఫోటోలు, వీడియోలు కూడా ఉన్నాయని కోర్టుకు తెలిపారు..

### పబ్లిక్ ప్రాసిక్యూటర్ వాదనలు..

భాదితురాలు ముమ్మాటికీ మైనర్ గర్ల్.. 10వ తరగతి సర్టిఫికెట్‌లో కూడా 2008లో జన్మించినట్లు ఉందని పీపీ వాదించారు.. జీహెచ్ఎంసి హైద్రాబాద్,రికార్డ్స్‌లో కూడా 2008 ఆగస్టు 12న జన్మించినట్లు ఉందని పేర్కొన్నారు.. అమ్మాయిపై నేరం జరిగిన నాటికి వయసు 17 ఏళ్ళ 3 నెలల 15 రోజులు ఉందని బాధితురాలి తరపున పీపీ వాదించారు.. వాటిని ఆధారంగా చేసుకొనే పోలీసులు ఫోక్సో కేసు నమోదు చేశారని ప్రస్తావించారు.. పోలీసులు ఇప్పటికే భాదితురాలను రెండు సార్లు స్టేట్మెంట్ రికార్డ్ చేశారు.. భాదితురాలిపై "13 మార్చ్ 2025" రోజున తల్లిదండ్రులు లేరని గమనించి, అదే సమయంలో నిందితుడు స్లీప్ ఓవర్‌కి వెల్దామని అడిగాడు.. అనేక సార్లు భాదితురాలిపై లైంగిక దాడి జరిగిందని స్టేట్మెంట్ ఇచ్చారు..

### కేసు నమోదు ఆలస్యంపై.. నిరంజన్‌రెడ్డి ప్రశ్నలు..

కేసు నమోదు ఆలస్యంపైనా పిటిషనర్ తరఫు న్యాయవాది నిరంజన్‌రెడ్డి ప్రశ్నలు లేవనెత్తారు. ఘటన జరిగిన నాలుగున్నర నెలల తరువాత ఎందుకు ఫిర్యాదు చేయాల్సి వచ్చిందని ప్రశ్నించారు.. బాధితురాలు మానసికంగా, శారీరకంగా ఇబ్బందులు ఎదుర్కొన్నట్లు తల్లి ఫిర్యాదులో పేర్కొన్నప్పటికీ, విషయం తెలిసిన వెంటనే పోలీసులకు ఎందుకు ఫిర్యాదు చేయలేదని వాదించారు.. అంతే కాకుండా ఫిర్యాదులో 2025 అక్టోబర్ 25న శారీరక వేధింపులు జరిగాయని పేర్కొన్నారని, కానీ ఆ తరువాత రోజే బాధితురాలు స్వయంగా నిందితుడిని సినిమాకు రావాలని ఆహ్వానిస్తూ టికెట్లు పంపిందని కోర్టుకు తెలిపారు. నవంబర్ 12, 13, 14 తేదీల్లో బాధితురాలు తన క్లయింట్‌తో ఎనిమిది గంటలకు పైగా ఫోన్‌లో మాట్లాడిందని, నవంబర్ 14న గంటల తరబడి చాటింగ్ కూడా జరిగిందని చెప్పారు. నిజంగా లైంగిక వేధింపులు జరిగి ఉంటే ఇంత సన్నిహితంగా ఫోన్ సంభాషణలు, చాటింగ్ కొనసాగేవా అని ప్రశ్నించారు.. పోక్సో చట్టం కింద నమోదైన కేసుల్లో ఆరోపణలపై అనుమానాలు ఉన్న సందర్భాల్లో నిందితులకు బెయిల్ మంజూరు చేసిన పలు కోర్టు తీర్పులు ఉన్నాయని నిరంజన్ రెడ్డి వాదించారు. అయినప్పటికీ కేసు తీవ్రత, ఆరోపణల స్వభావం వంటి అంశాలను పరిగణనలోకి తీసుకున్న తెలంగాణ హైకోర్టు బండి భగీరత్‌కు మధ్యంతర ముందస్తు బెయిల్ మంజూరు చేయడానికి నిరాకరించింది. కేసుకు సంబంధించిన తదుపరి విచారణ కొనసాగనుంది..






- పోక్సో మైనర్ బాలిక ఫోటోలు, వీడియోలు ప్రచారం..
- సోషల్ మీడియా ఖాతాల నిర్వాహకుల గుర్తింపు..
- ఎఫైఆర్ నెం. 706/2026 కింద కేసు నమోదు..
- పోక్సో, జువైనల్ జస్టిస్ యాక్ట్, బిఎన్ఎస్ సెక్షన్‌ల అమలు..
- బాధితుల వివరాల ప్రచారంపై పోలీసుల హెచ్చరిక..



# పేట్ బషీరాబాద్ పియస్‌లో.. సోషల్ మీడియా ఖాతాలపై కేసులు

**మేడ్చల్ జిల్లా బ్యూరో, పెన్ పవర్, మే 15:** మైనర్ బాలిక వివరాలు సోషల్ మీడియాలో ప్రచారం చేయడంపై పోలీసులు కేసులు నమోదు చేశారు.. వివరాల్లోకి వెళ్ళితే.. కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమారుడిపై నమోదైన పోక్సో కేసు నేపథ్యంలో సైబరాబాద్ పోలీసులు హెచ్చరికలు జారీ చేశారు..ఈ కేసులో బాధిత మైనర్ బాలిక ఫోటోలు, వీడియోలు, తల్లిదండ్రుల వివరాలను సోషల్ మీడియాలో ప్రచారం చేసిన వారిపై పేట్ బషీరాబాద్ పోలీసులు కేసులు నమోదు చేశారు.. మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా బాలల సంక్షేమ కమిటీ చైర్‌పర్సన్ ఫిర్యాదు మేరకు, ఇప్పటికే నమోదైన ఎఫ్ఐఆర్ నెంబర్ 684/2026 కేసుకు సంబంధించి బాధితురాలి వ్యక్తిగత వివరాలు సామాజిక మాధ్యమాల్లో విస్తృతంగా వైరల్ అవుతున్నట్లు గుర్తించారు.. దీనిపై పోలీసులు ఎఫ్ఐఆర్ నెంబర్. 706/2026 నమోదు చేశారు.. ఈ కేసులో జువెనైల్ జస్టిస్ చట్టంలోని సెక్షన్ 74, భారతీయ న్యాయ సంహిత (బిఎన్ఎస్) సెక్షన్ 72(1), అలాగే పోక్సో చట్టంలోని సెక్షన్ 23 కింద కేసులు నమోదు చేసినట్లు పోలీసులు వెల్లడించారు.. అదేవిధంగా బాధిత బాలికకు సంబంధించిన కంటెంట్‌ను ప్రచారం చేస్తున్న ఇన్‌స్టాగ్రామ్, ఫేస్‌బుక్ ఖాతాల వివరాలు, సంబంధిత యుఆర్ఎల్ లను గుర్తించి, వాటిని నిర్వహిస్తున్న వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకునేందుకు సంబంధిత అధికారులకు సమాచారం పంపినట్లు తెలిపారు.. బాధితురాలి ఫోటోలు, వీడియోలు లేదా కుటుంబ సభ్యుల వివరాలను ప్రచురించడం చట్టవిరుద్ధమని, బాధితురాలు, ఆమె కుటుంబానికి ఇది తీవ్ర మానసిక వేదన కలిగిస్తుందని పోలీసులు హెచ్చరించారు.. పోక్సో కేసుల్లో బాధితుల గోప్యతను భంగం చేసే వారిపై కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు.. ఈ మేరకు సైబరాబాద్ పరిధిలోని పేట్ బషీరాబాద్ పియస్ నుండి ఎస్‌హెచ్ఓ పత్రికా ప్రకటన విడుదల చేశారు..

# గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవాలి

**రాజన్న సిరిసిల్ల పెన్ పవర్:** ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక లో భాగంగా విద్యా వారోత్సవాల కింద రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్ర గ్రంథాలయంలో గ్రంథాలయ దినోత్సవం.విద్యార్థులందరూ గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ పిలుపు నిచ్చారు. ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక లో భాగంగా ఈ నెల 11వ తేదీ నుంచి 17 వ తేదీ వరకు విద్యా వారోత్సవాల కింద రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్ర గ్రంథాలయంలో గ్రంథాలయ దినోత్సవాన్ని శుక్రవారం నిర్వహించగా,ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ముందుగా జయ జయహే తెలంగాణ పాటను వినిపించారు. లైబ్రరీ లో చదివి ఉద్యోగాలు సాధించిన వారిని సన్మానించారు. ఈ సందర్భంగా గ్రంథాలయంలో ఏర్పాటు చేసిన పుస్తకాలను పరిశీలించారు.పాఠశాలల విద్యార్థుల కోసం ఏర్పాటు చేసిన ప్రత్యేక పుస్తక ప్రదర్శన, మానసిక ఉల్లాసానికి అందుబాటులో ఉంచిన వివిధ ఆటల పరికరాలను పరిశీలించి..విద్యార్థులు ఈ పుస్తకాలు,ఆటల పరికరాలను సద్వినియోగం చేసుకునేలా చూడాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు.జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.సీఎం రేవంత్ రెడ్డి మార్చి 6వ తేదీన ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని ప్రారంభించారని గుర్తు చేశారు. ఇందులో భాగంగా జూన్ 12వ తేదీ వరకు 10 శాఖల ఆధ్వర్యంలో జిల్లావ్యాప్తంగా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. గ్రామ పంచాయతీలు, మున్సిపాలిటీల్లో ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలు, చెత్తాచెదారం తొలగింపు పనులు చేయించామని వివరించారు. వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో వారోత్సవాల సందర్భంగా రెసిడెన్షియల్ విద్యాలయాల్లో విద్యార్థులకు వైద్య పరీక్షలు, ఆరోగ్య అవగాహన సదస్సులు చేపట్టామని వెల్లడించారు. ఆరు రకాల ప్రత్యేక వైద్య నిపుణులతో రోగ నిర్ధారణ పరీక్షలు, సేవలు అందించామని తెలిపారు. పోలీస్, రవాణా శాఖ ఆద్వర్యంలో డ్రైవర్లకు వైద్య పరీక్షలు, కంటి పరీక్షలు చేయించామని



పేర్కొన్నారు.మూడేండ్ల వయసు, అలాగే ఆరేండ్లలోపు పిల్లలు తమ సమీపంలోని అంగన్వాడీ కేంద్రంలో నమోదు కావాలని సూచించారు. కోడి గుడ్లు, బాలామృతం, ఇక్రిశాట్ వారి సూచనల మేరకు రూపొందించిన స్నాక్స్, పాలు పోషకాహారం సద్వినియోగం చేసుకోవాలని పిలుపు నిచ్చారు. జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.జిల్లా కేంద్ర గ్రంథాలయంలో చాలా పుస్తకాలు అందుబాటులో ఉన్నాయని వాటిని సద్వినియోగం చేసుకోవాలని పిలుపు నిచ్చారు. లైబ్రరీ అనేది చదువుకునేందుకు మంచి అవకాశమని, మిగతా వారితో పోటీ పడే స్ఫూర్తి పొందుతారని పేర్కొన్నారు. తాను కూడా లైబ్రరీలో చదివానని గుర్తు చేశారు. పోటీ పరీక్షలకు సిద్ధం అవుతున్న అభ్యర్థులు వార్త పత్రికలు చదవాలని సూచించారు.దీంతో అన్ని విషయాలపై అవగాహన వస్తుందని వివరించారు.

సమయం చాలా విలువైందని, సోషల్ మీడియా కు దూరంగా ఉంటూ లక్ష్య సాధన పై దృష్టి సారించాలని సూచించారు. ప్రణాళిక ప్రకారం ముందుకు వెళ్లాలని, ప్రతి సబ్జెక్ట్ కు నిర్ణీత గడువు పెట్టుకొని చదవాలని తెలిపారు. పోటీ పరీక్షలకు సిద్ధం అవుతున్న వారు ఉన్నత ఉద్యోగాల్లో స్థిరపడాలని ఆకాంక్షించారు. సోషల్ మీడియాకు దూరంగా ఉండాలని సూచించారు. ఏదైనా కొలువు సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నాగుల సత్యనారాయణ గౌడ్, మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ స్వరూప,జిల్లా విద్యాధికారి జగన్ మోహన్ రెడ్డి, వార్డు కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు

# క్షతగాత్రుడైన ఆక్టోపస్ కానిస్టేబుల్ కుటుంబానికి రూ. 64 లక్షల బీమా చెక్కు అందజేత

**హైదరాబాద్ : పెన్ పవర్:** విధి నిర్వహణలో ప్రమాదానికి గురై కోమా స్థితిలో చికిత్స పొందుతున్న ఆక్టోపస్ కానిస్టేబుల్ జి. రజనీకాంత్ కుటుంబానికి స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా పోలీస్ శాలరీ ప్యాకేజీ కింద రూ. 64,00,000/- (అరవై నాలుగు లక్షల రూపాయలు) బీమా పరిహారం మంజూరైంది. బేగంపేటలోని ఆక్టోపస్ ప్రధాన కార్యాలయంలో శుక్రవారం నాడు నిర్వహించిన కార్యక్రమంలో.. డిజి ,(ఆపరేషన్స్) డాక్టర్ అనిల్ కుమార్ చేతుల మీదుగా ఈ మొత్తానికి సంబంధించిన చెక్కును కానిస్టేబుల్ తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులకు అందజేశారు. టి.జి.ఎస్.పి 3వ బెటాలియన్‌కు చెందిన కానిస్టేబుల్ జి. రజనీకాంత్.. జనవరి 8, 2025 నుండి ఆక్టోపస్‌లో డెప్యుటేషన్‌పై విధులు నిర్వహిస్తున్నారు. గతేడాది అక్టోబర్ 2వ తేదీన ఇబ్రహీంపట్నంలోని కమాండో ట్రైనింగ్ సెంటర్‌లో ఆపరేషనల్ విధులు ముగించుకుని తిరిగి వస్తుండగా.. ఉదయం 11.55 గంటల సమయంలో మోటార్ సైకిలిస్ట్ ఢీకొనడంతో రజనీకాంత్ రోడ్డు ప్రమాదానికి గురయ్యారు. ఈ ప్రమాదంలో ఆయన తలకు తీవ్ర గాయమైంది. వెంటనే స్పందించిన సిబ్బంది ఆయన్ను ఎల్బీనగర్‌లోని కామినేని ఆసుపత్రికి తరలించారు. న్యూరో సర్జన్ ఆధ్వర్యంలో రజనీకాంత్‌కు తలకు శస్త్రచికిత్స (స్కల్ ఫ్లాప్ సర్జరీ) జరిగింది. ప్రస్తుతం ఆయన సెమీ అన్ కాన్షియస్ స్టేట్ (పాక్షిక అపస్మారక స్థితి) లో ఉండటంతో, బంజారాహిల్స్‌లోని రిహాబిలిటేషన్ సెంటర్‌లో ఫిజియోథెరపీ, వైద్యుల పర్యవేక్షణలో చికిత్స పొందుతున్నారు. ఈ ఘటనపై అక్టోబర్ 2వ తేదీ రాత్రి ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్‌లో క్రైమ్ నంబర్ 573/2025 కింద కేసు నమోదైంది. రజనీకాంత్‌కు మొయినాబాద్ ఎస్‌బీఐ శాఖలో 'పోలీస్ శాలరీ సిల్వర్ ప్యాకేజీ' అకౌంట్ ఉంది. దీనికి ఓరియంటల్ ఇన్సూరెన్స్ కంపెనీతో థర్డ్ పార్టీ ఇన్సూరెన్స్ ఒప్పందం ఉంది. కానిస్టేబుల్ పరిస్థితిని గమనించిన ఆక్టోపస్ డీజీ డాక్టర్ అనిల్ కుమార్ .. వెంటనే స్పందించి ఇన్సూరెన్స్ క్లెయిమ్ ప్రక్రియను




వేగవంతం చేయాలని సూచించారు ఆక్టోపస్ ఎస్పీ (అడ్మిన్) ఎం. వెంకటేశ్వర్లు పర్యవేక్షణలో.. బ్రావో స్వాట్ టీమ్ డీఎస్పీ పి. విజయ్ కుమార్, బేగంపేట హెడ్‌క్వార్టర్స్ ఇన్‌స్పెక్టర్ (కమ్యూనికేషన్స్) బి. శ్రీనివాసరావు నిరంతరం బ్యాంకు, ఇన్సూరెన్స్ అధికారులతో సమన్వయం చేసుకుంటూ ప్రక్రియ పూర్తి చేశారు. దీనితో ఓరియంటల్ ఇన్సూరెన్స్ కంపెనీ నుండి రూ. 64 లక్షల క్లెయిమ్ మంజూరైంది. మంజూరైన రూ. 64 లక్షల చెక్కును డీజీ డాక్టర్ అనిల్ కుమార్ చేతుల మీదుగా రజనీకాంత్ తండ్రి కొమరయ్య, తల్లి నాగమణి, సోదరుడు నరేష్, సోదరి శిరీషలకు అందజేశారు. విపత్కర పరిస్థితుల్లో పోలీస్ శాఖ, ఉన్నతాధికారులు ఇంతలా అండగా నిలవడంపై కానిస్టేబుల్ కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలుపుతూ కన్నీటి పర్యంతమయ్యారు. ఎస్‌బీఐ పోలీస్ శాలరీ ప్యాకేజీ ద్వారా లభించే బీమా సౌకర్యాలు, భద్రతపై సిబ్బంది అంతా అవగాహన కలిగి ఉండాలని, ఈ ప్యాకేజీ సిబ్బంది కుటుంబాలకు కొండంత అండగా నిలుస్తుందని ఈ సందర్భంగా అధికారులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆక్టోపస్ ఎస్పీ (అడ్మిన్) ఎం. వెంకటేశ్వర్లు, అదనపు ఎస్పీ (ఆపరేషన్స్) బి. రఘునందన్ రావు, ట్రైనింగ్ కన్సల్టెంట్ కల్నల్ భరత్ ప్రసాద్, డీఎస్పీలు, ఓరియంటల్ ఇన్సూరెన్స్ కంపెనీ ప్రతినిధులు నరేందర్ చౌదరి, నందన్, ఆనంద్ తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు

# బక్రీద్ పండుగ నేపథ్యంలో పోలీస్ చెక్‌పోస్టుల ఏర్పాటు

## తనిఖీలను ముమ్మరం చేసిన కరీంనగర్ కమిషనరేట్ పోలీస్

**కరీంనగర్ పెన్ పవర్:** : రాబోయే బక్రీద్ పండుగను పురస్కరించుకొని కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో శాంతిభద్రతల పరిరక్షణ, అక్రమ రవాణా నివారణే ధ్యేయంగా సరిహద్దు ప్రాంతాలలో ప్రత్యేక పోలీస్ చెక్‌పోస్టులను ఏర్పాటు చేసినట్లు పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ చెక్‌పోస్టుల వద్ద నిరంతర నిఘా ఉంచడంతో పాటు విధుల్లో ఉండే సిబ్బందికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని రకాల మౌలిక వసతులు, భద్రతా పరికరాలను సమకూర్చుతున్నట్లు పేర్కొన్నారు.ఇందులో భాగంగానే కరీంనగర్ పరిధిలోని మగ్దూంపూర్ చెక్‌పోస్టును సీపీ గురువారం అర్ధరాత్రి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అక్కడ లైట్ రిఫ్లెక్టర్ జాకెట్లు, సరిపడా లైటింగ్ వసతి మినహా మిగిలిన రక్షణ పరికరాల కొరత ఉన్నట్లు గుర్తించారు. ఈ నేపథ్యంలో అధికారులు తక్షణమే స్పందిస్తూ తనిఖీలలో ఎలాంటి అలసత్వానికి తావులేకుండా శనివారం నుండి ప్రతి చెక్‌పోస్టు వద్ద అన్ని రకాల వసతులను విధిగా అందుబాటులో ఉంచాలని సంబంధిత అధికారులను సీపీ ఆదేశించారు.ఇకపై ప్రతి చెక్‌పోస్టు వద్ద రాత్రి వేళల్లో తనిఖీల కోసం 3 టార్చ్ లైట్లు,వాహనాలను నిలిపివేసేందుకు మరియు సిబ్బంది రక్షణ కొరకు 3 ఎల్ఈడీ బాటన్లు, అత్యవసర అలర్ట్‌ల కోసం సిబ్బంది వద్ద విజిల్స్ తప్పనిసరిగా అందుబాటులో ఉంచాలని స్పష్టం చేశారు.వీటితో పాటు



ప్రత్యేక కమ్యూనికేషన్ బేస్ సెట్లను ఇన్‌స్టాల్ చేయాలని సూచించారు. అలాగే చెక్‌పోస్టుల మీదుగా రాకపోకలు సాగించే అనుమానాస్పద వాహనాల వివరాలను నమోదు చేసేందుకు ప్రత్యేకంగా రిజిస్టర్లను నిర్వహించాలని ఆదేశాల్లో పేర్కొన్నారు.పండుగ వేళ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా, చట్టవిరుద్ధమైన రవాణాకు అడ్డుకట్ట వేసేందుకే ఈ తనిఖీలను ముమ్మరం చేసినట్లు సీపీ తెలిపారు. నిబంధనలను ఉల్లంఘిస్తూ చట్టాన్ని చేతుల్లోకి

చెక్‌పోస్టుల గుండా వెళ్లే ప్రతి వాహనం మరియు వ్యక్తుల కదలికలను నిరంతరం రికార్డ్ చేసేందుకు వీలుగా 2 సీసీటీవీ కెమెరాలను తక్షణమే ఏర్పాటు చేసి పక్కా నిఘా ఉంచాలని ఆదేశించారు. రాత్రి వేళల్లో సిబ్బంది సుదూర ప్రాంతాల వాహనదారులకు స్పష్టంగా కనిపించేలా తగినన్ని లైట్ రిఫ్లెక్టర్ జాకెట్లను ధరించాలని, అత్యవసర సమాచార మార్పిడి కోసం

తీసుకునే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పండుగను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని, ప్రజలు మరియు వాహనదారులు చెక్‌పోస్టుల వద్ద విధుల్లో ఉండే పోలీస్ సిబ్బందికి పూర్తి స్థాయిలో సహకరించాలని ఈ సందర్భంగా కోరారు.

# బాలుడి కిడ్నాప్ కేసులో నిందితుడికి ఉరి శిక్ష

**పోలీస్, ప్రాసిక్యూషన్ బృందాన్ని అభినందించిన సీపీ సజ్జనార్**

**హైదరాబాద్ పెన్ పవర్:** సనత్నగర్ బాలుడి దారుణ హత్య కేసులో నిందితుడికి ఉరిశిక్ష పడేలా పకడ్బందీగా ఆధారాలు సేకరించి, కోర్టులో సమర్థవంతంగా వాదనలు వినిపించిన పోలీస్, ప్రాసిక్యూషన్ బృందాన్ని నగర పోలీసు కమిషనర్ వి సి సజ్జనార్ సన్మానించారు. ఈ శిక్ష ఖరారులో కీలక పాత్ర పోషించిన పబ్లిక్ ప్రాసిక్యూటర్ జి.వి. రామకృష్ణారావు, ఇన్వెస్టిగేషన్ ఆఫీసర్ ముత్తు యాదవ్, సనత్ నగర్ ఎస్హెచ్ఓ అశోక్, ఎస్ఐ అబ్దుల్ హయ్యుమ్, కోర్టు డ్యూటీ ఆఫీసర్ శేఖర్లను అభినందించారు. నేరస్థులు ఎంతటి వారైనా చట్టం నుంచి తప్పించుకోలేరని ఈ ఉరిశిక్ష తీర్పు మరోసారి నిరూపించింది. ఇలాంటి పాశవిక చర్యలకు పాల్పడే వారికి ఈ తీర్పు ఒక బలమైన హెచ్చరిక. 'ఇన్వెస్టిగేషన్ మానిటరింగ్ సెల్' ద్వారా ప్రతి కేసును పర్యవేక్షిస్తూ బాధితులకు అండగా ఉంటామని అయన అన్నారు. 2023 ఏప్రిల్లో జరిగిన ఈ ఘాతుకం సమాజం తలదించుకునేలా చేసింది. కేవలం ?1 లక్ష అప్పు తిరిగి చెల్లించలేదనే కోపంతో, నిందితుడు ఇమ్రాన్ అలీ ఖాన్ 8 ఏళ్ల బాలుడిని కిడ్నాప్ చేశాడు. తన నివాసంలోనే ఆ పసివాడిని అత్యంత క్రూరంగా గొంతు నులిమి చంపేశాడు. నేరం చేసిన అనంతరం, నిందితుడు తన స్నేహితుడు రఫీక్ సాయంతో మృతదేహాన్ని ఒక బకెట్లో కుక్కి, సాక్ష్యాధారాలు దొరకకుండా సమీపంలోని నాలాలో పడేశాడు. ప్రధాన నిందితుడు ఇమ్రాన్ అలీ ఖాన్ కు ఉరి శిక్షతో పాటు రూ. 10,000 జరిమానా విధించింది. అలాగే కిడ్నాప్ కింద యావజ్జీవ శిక్ష, సాక్ష్యాధారాల ధ్వంసం కేసులో మరో 7 ఏళ్ల కఠిన కారాగార శిక్షను ఖరారు చేసింది. రెండో నిందితుడైన మహమ్మద్ రఫీక్కు సాక్ష్యాధారాలు ధ్వంసం చేసినందుకు ఏడేళ్ల కఠిన కారాగార శిక్ష విధిస్తూ కోర్టు తీర్పునిచ్చింది.

# రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు సంబంధించిన జాయింట్ స్టాఫ్ కౌన్సిల్ మీటింగ్

**హైదరాబాద్: పెన్ పవర్:** ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు సంబంధించిన జాయింట్ స్టాఫ్ కౌన్సిల్ మీటింగ్ శుక్రవారం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు అధ్యక్షతన జరిగింది. ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లకు సంబంధించిన వివిధ సమస్యలను వివిధ ఉద్యోగ సంఘాల నాయకులు సమావేశంలో ప్రస్తావించారు. ఉద్యోగులకు సంబంధించి పి.ఆర్.సి నివేదిక, హెల్త్ కార్డులు, పెండింగ్ బిల్లుల చెల్లింపులు, సర్వీస్ అంశాలు, ఉద్యోగుల బదిలీలు, 317 జి ఒ బదిలీలు, ఇతర అంశాలను సమావేశంలో చర్చించారు. గౌరవ ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు జూన్ 2వ తేదీ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా డిజిటల్ హెల్త్ కార్డులను లాంఛనంగా ప్రారంభించేందుకు తగు చర్యలు తీసుకోవాలని, అదేవిధంగా సమావేశంలో ప్రస్తావించిన ఆర్థికేతర అంశాలను వీలైనంత మేరకు పరిష్కరించాలని ఉన్నతాధికారులను ఆదేశించారు. పి.ఆర్.సికి సంబంధించి వీలైనంత త్వరలో తెప్పించుకునేందుకు ప్రయత్నిస్తున్నామని, ఆ దిశలో కమిషన్ కూడా తీవ్రంగా కృషి చేస్తోందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా జిల్లాలలో, డైరెక్టరేట్ స్థాయిల్లో కూడా జాయింట్ స్టాఫ్ కౌన్సిల్ మీటింగ్ లను ఏర్పాటు చేసేందుకు తగిన చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా, ఆధునీక టెక్నాలజీని వినియోగించుకొని ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేయాలని వివిధ సంఘాల నాయకులకు సూచించారు. ఈ సమావేశంలో స్పెషల్ సిఎస్ మహేశ్ దత్ ఎక్కా, సవ్యసాచిఘోష్, ఆర్థికశాఖ ముఖ్యకార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానీ యా, విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి డాక్టర్ యోగితారాణా, వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమశాఖ ముఖ్య కార్యదర్శి డాక్టర్ క్రిస్టినా చొంగ్తు, టిఎన్ జిఒ అధ్యక్షులు మారం జగదీశ్వర్, టిజిఒ అధ్యక్షులు ఏలూరి శ్రీనివాసరావు, వివిధ ఉద్యోగ సంఘాల నాయకులు పాల్గొన్నారు

# పోలీసు వాహనాల పాత విడిభాగాల వేలానికి విశేష స్పందన

**వరంగల్ పెన్ పవర్:** వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని పోలీసు వాహనాల పాత విడిభాగాలకు (స్క్రాప్) సంబంధించి శుక్రవారం కమిషనరేట్ కార్యాలయంలో బహిరంగ వేలం నిర్వహించారు. ఈస్ట్ జోన్ డీసీపీ అంకిత్ కుమార్, అడిషనల్ డీసీపీ సురేష్ కుమార్ ఎస్. బి ఏసీపీ జితేందర్ రెడ్డి, ఆర్. ఐ శ్రీధర్ మరియు ఇతర పోలీస్ అధికారుల పర్యవేక్షణలో ఈ ప్రక్రియ జరిగింది. ఈ వేలానికి ఉమ్మడి వరంగల్ జిల్లాతో పాటు హైదరాబాద్‌కు చెందిన పాత సామాను (స్క్రాప్) వ్యాపారస్తులు తరలివచ్చి ఉత్సాహంగా పాల్గొన్నారు

# ధాన్యం తరలింపు, అన్ లోడింగ్ వేగవంతం చేయాలి

**అదనపు కలెక్టర్ గడ్డం నగేష్**

**ఇల్లంతకుంట, బోయినిపల్లి, ఎల్లారెడ్డిపేట మండలాల్లోని పలు గ్రామాల్లో రైస్ మిల్లులు, ధాన్యం కొనుగోలు కేంద్రాల తనిఖీ**



**రాజన్న సిరిసిల్ల పెన్ పవర్:** కొనుగోలు కేంద్రాల్లో రైతుల నుండి సేకరించిన ధాన్యం మిల్లులకు తరలించడం, మిల్లుల్లో ఉన్న వాహనాలు అన్ లోడింగ్ వేగవంతం చేయాలని అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ ఆదేశించారు. శుక్రవారం ఇల్లంతకుంట మండలం తాళ్లపల్లి గ్రామంలోని రాజరాజేశ్వర రైస్ మిల్, రహీంఖాన్ పేట గ్రామంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ గోదాం, పొత్తూరు, బోయినిపల్లి మండలం మాన్వాడ, కొదురుపాక, ఎల్లారెడ్డిపేట మండలం వెంకటాపూర్ గ్రామాల్లోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను క్షేత్ర స్థాయిలో తనిఖీ చేసి కొనుగోలు కేంద్రాల నిర్వాహకులకు, రైస్ మిల్లుల యజమానులకు పలు సూచనలు చేశారు. కొనుగోలు కేంద్రాల్లో రైతుల నుండి సేకరించి తూకం వేసిన బస్తాలను వాహనాల ద్వారా మిల్లులకు వేగవంతంగా తరలించాలని, సంబంధిత కాంట్రాక్టర్లు వాహనాలు సమకూర్చి ఇబ్బందులు లేకుండా చూడాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. అకాల వర్షాల నేపథ్యంలో ధాన్యం తడవకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లను చేసుకుని సరిపడా టార్పాలిన్లు అందుబాటులో ఉండేలా చూసుకోవాలని అన్నారు. ధాన్యం కొనుగోలు చేసిన వెంటనే ట్యాబ్ ఎంట్రీ పూర్తి చేయాలన్నారు. అందుబాటులో నిరుపయోగంగా ఉన్న గోదాములు వినియోగంలోకి తీసుకువచ్చి ధాన్యం నిల్వ చేసేందుకు ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ప్రత్యేకంగా మిల్లుల్లో హమాలీల సంఖ్య పెంచుకుని వాహనాల్లోని ధాన్యం బస్తాలను వేగంగా అన్ లోడింగ్ చేయాలని సూచించారు.

# బెస్ట్ అవైలబుల్ స్కూల్ స్కీం లక్కీడ్రా

**సిద్దిపేట పెన్ పవర్:** : బెస్ట్ అవైలబుల్ స్కూల్ స్కీం ప్రక్రియ లో చేరే విద్యార్థులకు సంబంధించి లక్కీ డ్రా ను జిల్లా కలెక్టర్ కె. హైమావతి నేతృత్వంలో జరిగింది. జిల్లా గిరిజన సంక్షేమ శాఖ ఎస్టీ విద్యార్థులు బెస్ట్ అవైలబుల్ స్కూల్ లలో 3 వ తరగతిలో మొత్తం 5 సీట్లు ఉండగా 3 మాత్రమే దరఖాస్తు చేసుకున్నారని వారికి నేరుగా సర్టిఫికెట్ వెరిఫై చేసి 3 తరగతిలో అడ్మిషన్ ఇవ్వనున్నట్లు తెలిపారు.5వ తరగతిలో మొత్తం 3 సీట్లు ఉండగా 5 దరఖాస్తు చేసుకోగా వీరికి లక్కీ డ్రా ద్వారా 3 గురిలో ఒక బాలిక ఇద్దరు బాలురనీ ఎంపిక చేశారు. ఒకరిని రిజర్వ్ లో ఎంపిక చేశారు. ఇందులో ఎంపికైన ఎస్టీ విద్యార్థులకు సర్టిఫికెట వెరిఫై చేసి సిద్దిపేట అర్బన్ మండలం తడకపల్లి గ్రామంలోని శ్రీ విద్యారణ్య ఆవాస విద్యాలయంలో ఆయా తరగతులలో విద్యను అభ్యసిస్తారని తెలిపారు.

# రోడ్డు పక్కన వాహనాలు పార్క్ చేస్తున్నారా.. బీకేర్‌ఫుల్, తెలంగాణలో కొత్త రూల్స్!

**హైదరాబాద్, మే 15 పెన్ పవర్:** తెలంగాణలో వాహనాల పార్కింగ్ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపే దిశగా ప్రభుత్వం కఠిన చర్యలకు ఉపక్రమిస్తోంది. రోడ్లపై అడ్డగోలుగా వాహనాలు నిలపడం, రోజుల తరబడి వదిలేయడం వంటి చర్యలతో ట్రాఫిక్‌కు అంతరాయం కలగడంతో పాటు ప్రమాదాలు పెరుగుతున్న నేపథ్యంలో రాష్ట్ర రవాణా శాఖ కొత్త పార్కింగ్ పాలసీ ముసాయిదాను రూపొందించి ప్రభుత్వానికి సమర్పించింది. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు రూపుదిద్దుకున్న ఈ కొత్త విధానం అమల్లోకి వస్తే, వాహనదారుల జేబుకు చిల్లు పడటమే కాకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే వాహనాన్ని కోల్పోయే ప్రమాదం కూడా ఉంది.ఈ ముసాయిదాలోని నిబంధనల ప్రకారం ఇకపై ఎక్కడపడితే అక్కడ వాహనాన్ని పార్క్ చేస్తే కేవలం జరిమానాతో వదిలిపెట్టరు. ట్రాఫిక్‌కు ఇబ్బందిగా, ఫుట్‌పాత్‌లపై, నో పార్కింగ్ జోన్లలో ఉన్న వాహనాలను అధికారులు వెంటనే టోయింగ్ చేసి స్వాధీనం చేసుకుంటారు. వాహన యజమాని తన బండిని తిరిగి పొందాలంటే టోయింగ్ ఛార్జీలు, వాహనాన్ని యార్డులో ఉంచినన్ని రోజులకు రోజువారీ పార్కింగ్ ఫీజు చెల్లించాలి. అంతేగాక ఆ వాహనంపై ఉన్న పెండింగ్ చలాన్లు, ఇతర జరిమానాలు మొత్తం చెల్లించిన తర్వాతే వాహనాన్ని అప్పగిస్తారు.ఈ కొత్త విధానంలో అత్యంత కీలకమైన అంశం వాహనాల వేలం. అధికారులు స్వాధీనం చేసుకున్న వాహనాన్ని నెల నుంచి 45 రోజుల్లోగా యజమాని క్లెయిమ్ చేసుకోకపోతే, ఆ వాహనాన్ని ప్రభుత్వపరం చేసి బహిరంగ వేలం వేసే అధికారం అధికారులకు ఉంటుంది. ఇలా స్వాధీనం చేసుకున్న వాహనాలను భద్రపరిచేందుకు పీపీపీ పద్ధతిలో ప్రత్యేక పార్కింగ్ యార్డులు ఏర్పాటు చేయాలని కూడా రవాణా శాఖ ప్రతిపాదించింది.నిర్బంధించిన వాహనాలకు విధించే రోజువారీ పార్కింగ్ ఫీజులను కూడా ముసాయిదాలో స్పష్టంగా పేర్కొన్నారు. ప్రాంతాలను బట్టి ఈ ఛార్జీలు మారతాయి. ద్విచక్ర వాహనానికి రోజుకు రూ.20 నుంచి రూ.30, ఆటోకు రూ.35 నుంచి రూ.50, కారుకు రూ.60 నుంచి రూ.80, బస్సు లేదా లారీకి రూ.200 నుంచి రూ.300 వరకు వసూలు చేయాలని ప్రతిపాదించారు. ఎవరైనా వాహనాలను రోడ్లపై వదిలేసి వెళితే గతంలో జరిమానా విధించేవారు.. ఇకపై అలా కాదు జరిమానాలతో పాటుగా వాహనాన్ని స్వాధీనం చేసుకుంటారు. టోయింగ్ ఛార్జీలను కూడా వాహన యజమాని చెల్లించాల్సి ఉంటుంది.. అంతేకాదు ఆ వాహనాన్ని పోలీసుల దగ్గర ఉంచిన అన్ని రోజులకు పార్కింగ్ ఫీజు కూడా చెల్లించాల్సి ఉంటుంది. ఒకవేళ ఆ వాహనంపై ఏవైనా పెండింగ్ చలాన్లు ఉన్నా ఇతర డాక్యుమెంట్లకు సంబంధించి ఏవైనా జరిమానాలు ఉన్నా చెల్లించాల్సిందే. ఒకవేళ వాహన యజమాని నెల నుంచి 45 రోజుల్లో క్లెయిమ్ చేయకపోతే ఆ వాహనాన్ని వేలానికి పంపే అవకాశం ఉంటుంది. వాహనాలు ట్రాఫిక్‌కు ఇబ్బందిగా మారిన సమయంలో, బ్రేక్‌డౌన్ అయిన సందర్భంలో.. ఫుట్‌పాత్‌లపై, నో పార్కింగ్ జోన్లలో వాహనాల్ని టోయింగ్ చేయాలని రవాణాశాఖ ముసాయిదాలో పేర్కొన్నట్లు తెలుస్తోంది.ఈ వాహనాలు టోయింగ్, పార్కింగ్ ఫీజులకు సంబంధించి కూడా రవాణాశాఖ ఛార్జీలను ప్రతిపాదించింది. నగరాలు, గ్రామీణ ప్రాంతాల వారీగా ఈ ఛార్జీలు వేర్వేరుగా ఉన్నాయి. ఈ వాణాలను పార్క్ చేసేందుకు కొత్తగా పీపీపీ (ప్రభుత్వ ప్రైవేట్) భాగస్వామ్యంలో పార్కింగ్ యార్డులుఏర్పాటు చేయాలని కూడా ప్రతిపాదించారు. ఈ వాహనాలకు నగర, పట్టణ, గ్రామీణ ప్రాంతాలను బట్టి రోజువారి పార్కింగ్ ఫీజులు నిర్ణయించిన్లు తెలుస్తోంది. బైకులకు రోజుకు రూ.20 నుంచి 30, ఆటోలకు రూ.35 నుంచి 50, కార్లకు రూ.60 నుంచి 80, బస్సులకు రూ.200 నుంచి రూ.300 రోజుకు చెల్లించాలని ముసాయిదాల రవాణాశాఖ ప్రతిపాదించింది.ప్రస్తుతం ముసాయిదా దశలో ఉన్న ఈ పాలసీని ప్రభుత్వం ఆమోదించిన తర్వాత ప్రజల నుంచి సూచనలు, అభ్యంతరాలు స్వీకరించి తుది మార్పులతో అమలు చేయనుంది.

# వరంగల్, ఖమ్మం, కరీంనగర్ కార్పొరేషన్లకు ఔటర్ రింగ్ రోడ్డు

**హైదరాబాద్, మే 15, పెన్ పవర్:** తెలంగాణలో కొత్తగా మరికొన్ని నగరాలకు ఔటర్ రింగ్ రోడ్డులు రాబోతున్నాయి. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలోని మున్సిపల్ కార్పొరేషన్లతో పాటు ఇతర ప్రాంతాలకు సంబంధించి మెగా గ్రోత్ కారిడార్‌ల్లో ఏకరీతి అభివృద్ధి ప్రణాళికలను అమలు చేయాలని అధికారుల్ని ఆదేశించారు. వరంగల్, ఖమ్మం, కరీంనగర్ కార్పొరేషన్లకు ఔటర్ రింగ్ రోడ్డు నిర్మాణంపై మున్సిపల్‌శాఖకు సూచించారు. రాష్ట్రంలో మెగా గ్రోత్ కారిడార్ల అభివృద్ధి, వాటి ప్రణాళికలపై ఎంసీఆర్ హెచ్‌ఆర్డీలో మున్సిపల్ వ్యవహారాలు, పట్టణాభివృద్ధి శాఖ ఉన్నతాధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. తెలంగాణలోని ప్రతిపాదిత మెగా గ్రోత్ కారిడార్ల అభివృద్ధి ప్రణాళికలపై అధికారులకు పలు సూచనలు చేశారు.'మహబూబ్‌నగర్, భూత్పూర్, జడ్చర్లను కలుపుతూ గ్రోత్ కారిడార్ ఏర్పాటు ప్రణాళికలు రూపొందించాలి. కొత్తగూడెం, పాల్వంచ, సుజాతనగర్ కలిపి గ్రోత్ కారిడార్ ఏర్పాటు చేయాలి. నల్గొండ, యాదగిరిగుట్ట మధ్య టెంపుల్ కారిడార్‌ను, ఆదిలాబాద్, నాగోబా, బాసర, కడెం ప్రాజెక్టులను కలుపుతూ టూరిజం కారిడార్ ఏర్పాటు కావాలి. కృష్ణా పుష్కరాలను దృష్టిలో ఉంచుకొని అలంపూర్ జోగులాంబ ఆలయ అభివృద్ధి ప్రణాళికలు సిద్ధం చేయాలి. సింగరేణి పరిధిలో ఉన్న అన్ని మున్సిపాలిటీలను ఒక యూనిట్‌గా అభివృద్ధి చేయాలి. సింగరేణి సంస్థ సీఎస్ఆర్ నిధులను స్థానికంగానే ఖర్చు చేయాలి. ఘన వ్యర్థాల నిర్వహణ ప్లాంట్లు, రింగ్ రోడ్లు, మురుగునీటి శుద్ధి ప్లాంట్లు, భూగర్భ డ్రైనేజీ వ్యవస్థలతో పాటు ఇతర అంశాలన్నీ గ్రోత్ కారిడార్లలో స్పష్టంగా ఉండాలి' అని రేవంత్ రెడ్డి సూచించారు.'తెలంగాణలో రాబోయే విమానాశ్రయాలను దృష్టిలో ఉంచుకొని అభివృద్ధి ప్రణాళికలు, పనులు చేపట్టాలి. వరంగల్ విమానాశ్రయం ఏర్పాటుతో ఆ ప్రాంతం రూపురేఖలు పూర్తిగా మారుతాయి. ఆ విమానాశ్రయానికి కావలసిన నీటి అవసరాలను కూడా దృష్టిలో పెట్టుకోవాలన్నారు. ఆదిలాబాద్ ఎయిర్ పోర్ట్‌ను రక్షణ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు కాబోతుంది. గ్రోత్ కారిడార్లలో వచ్చే 25 ఏళ్లకు సరిపోయేలా ప్రతిదీ డిజైన్ చేయాలని స్పష్టంగా ఉండాలి. నగరాల్లో ఖర్చును తగ్గించుకోవడానికి ఈవీ వాహనాలను ప్రవేశపెట్టాలి. లీజుకు తీసుకునే వాహనాలు కూడా ఈవీ వాహనాలే ఉండాలి. ప్రతి చోట పునరుత్పాదక విద్యుత్ ఉత్పత్తి చేసుకునేలా ప్రణాళికలు ఉండాలి' అన్నారు.'మున్సిపాలిటీలలో సోలార్ విద్యుత్ ప్లాంట్లను నిర్మించాలి. ప్రధానంగా నగరాలు, పట్టణాల్లో రేడియేషన్ తగ్గించడానికి మల్టీ యుటిలిటీ టవర్స్ ఏర్పాటు చేయాలి. నగరాలు, పట్టణాల్లో సమస్యలను పరిష్కరించడానికి ప్రధానంగా ట్రాఫిక్ నియంత్రణకు సంబంధించి ఏఐ వినియోగం కోసం సాంకేతిక నిపుణుల సలహాలు తీసుకోవాలి. భూగర్భ డ్రైనేజీ, స్మార్ట్ పోల్స్, రోడ్లు, ఎస్టీపీలు, పునరుత్పాదక విద్యుత్ ఉత్పత్తి, ఈవీ వంటి అంశాల పైన ప్రతి చోట ఒకే విధమైన ప్రణాళికతో ముందుకు వెళ్లాలి' అని ముఖ్యమంత్రి సూచించారు

# గులాబీ జోరు అందుకుంటుందా..

**హైదరాబాద్, మే 15, పెన్ పవర్:** తెలంగాణాకు మోడీ వచ్చి సగం రోజు అక్కడే ఉండి చేసిన రాజకీయ కలకలం అంతా ఇంతా కాదు, సీఎం రేవంత్ రెడ్డిని తమతో కలవమని బంపర్ ఆఫర్ ఇచ్చారు. దాంతో ఎవరికి తోచిన విధంగా వారు దీని

మీద విశ్లేషించి రచ్చ చేశారు. ఇక రెండు తెలుగు రాష్ట్రాలలో ఎన్డీయే బలోపేతం మీద మోడీ మిత్రులతో చర్చించారు అన్న వార్తలతో అటు ఆంధ్రాలో వైసీపీ ఇటు తెలంగాణాలో బీఆర్ఎస్ కూడా ఉలిక్కిపడి ఫ్యూచర్ కోర్స్ ఆఫ్ యాక్షన్ లోకి దిగిపోతున్నాయి. కేసీఆర్ ఎర్రవల్లి ఫాంహౌస్ లో తాజాగా బీఆర్ఎస్ సీనియర్లతో అతి ముఖ్యమైన సమావేశాన్ని నిర్వహించారు. ఎన్నడూ లేని విధంగా ఏకంగా ఆరు గంటల సేపు ఈ మీటింగ్ సాగింది అని అంటున్నారు. ఈ మీటింగ్ వేరీ సీరియస్ గానే సాగింది అని అంటున్నారు. ఏకంగా బీఆర్ఎస్ ని గ్రౌండ్ నుంచి టాప్ లెవెల్ వరకూ కొత్త రూపుతో షేపుతో తీర్చిదిద్దాలని కేసీఆర్ పార్టీ వర్గాలకు దిశా నిర్దేశం చేశారని అంటున్నారు బీఆర్ఎస్ విషయంలో పెద్ద ఎత్తున సంస్థాగత మార్పులు చేపట్టాలని కూడా డిసైడ్ అయినట్లుగా తెలుస్తోంది. అలాగే బీఆర్ఎస్ భవిష్యత్తు కార్యాచరణపై కూడా లోతైన చర్చ సాగింది అని అంటున్నారు. బీఆర్ఎస్ ని పూర్తిగా గ్రామ స్థాయి నుంచి బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని అధినాయకుడు కేసీఆర్ పార్టీ వర్గాలకు సూచించారు అని అంటున్నారు. గతానికి భిన్నంగా తెలంగాణా రాజకీయం మారుతోంది అని బీఆర్ఎస్ పెద్దలు గుర్తించారు. బీజేపీ తెలంగాణాలో అధికారం విషయంలో గట్టి పట్టుదలతో ఉందని కూడా అర్థం అవుతోంది. మోడీ బహిరంగ సభలో అయితే వచ్చేది బీజేపీనే అని స్ట్రాంగ్ స్టేట్మెంట్ ఇచ్చారు. బీజేపీ కనుక ఒక చోట అధికారంలోకి రావాలనుకుంటే దానికి సంబంధించి గ్రౌండ్ వర్క్ చాలా ముందుగానే రెడీ చేసి పెట్టుకుంటుంది. దానికి తాజా ఉదాహరణ పశ్చిమ బెంగాల్ లో ఆ పార్టీ ఘన విజయం. అసలు ఓటమి లేదు అనుకున్న మమతా బెనర్జీ ఓటమి పాలు అయ్యారు. దాంతో అంతకంటే బలమైన ప్రాంతీయ పార్టీల నేతలు ఎవరూ లేరని అంటున్నారు. ఈ క్రమంలోనే బీఆర్ఎస్ కూడా పూర్తి స్థాయిలో అలెర్ట్ అవుతోంది అని అంటున్నారు ఇక బీఆర్ఎస్ ని బూత్ లెవెల్ నుంచి గ్రామ వార్డు స్థాయి నుంచి కమిటీలతో నింపాలని నిర్ణయించారు. అలాగే నియోజకవర్గం స్థాయి జిల్లా స్థాయి వరకూ కూడా బలమైన సమర్థులైన నాయకులతో పార్టీని పటిష్టం చేయాలని కూడా నిర్ణయించారు ఇక పార్టీ శ్రేణులలో సరికొత్త ఉత్సాహం నింపాలని రానున్న రోజులలో నేతలంతా జనంలో ఉంటూ బీఆర్ఎస్ ని పరుగులు పెట్టించాలని కూడా తీర్మానించారని అంటున్నారు. జీహెచ్ఎంసీ సహా ఏ ఎన్నికలు జరిగినా విజయమే పరమావధిగా పార్టీ పోరాడాలని కూడా నిర్ణయించారు. మొత్తానికి 2028 ఎన్నికలకు బీజేపీ రెడీ అని మోడీ గట్టిగా చెప్పి వెళ్లారు. దాంతో బీఆర్ఎస్ కూడా జోరు చేస్తోంది అని అంటున్నారు. చూడాలి మరి రానున్న రోజులలో బీఆర్ఎస్ స్పీడ్ ఏ విధంగా ఉంటుందో.

# నాంపల్లి రైల్వే స్టేషన్ లో అగ్ని ప్రమాదం.. జైపూర్ ఎక్స్‌ప్రెస్ బోగిలో చెలరేగిన మంటలు



**హైదరాబాద్ పెన్ పవర్:** నాంపల్లి రైల్వేస్టేషన్ లో శుక్రవారం (మే15) సాయంత్రం భారీ అగ్నిప్రమాదం జరిగింది. స్టేషన్ లో ఆగివున్న హైదరాబాద్ - జైపూర్ స్పెషల్ ట్రైన్ బోగీల్లో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. ఏసీ కోచ్ డీ2 బోగిలో చెలరేగిన మంటలు క్షణాల్లో ఇతర బోగీలకు వ్యాపించాయి. దీంతో ప్రయాణికులు భయంతో పరుగులు పెట్టారు. విషయం తెలుసుకున్న రైల్వే పోలీసులు, ఫైర్ సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకుని మంటలార్పారు. ఘటన జరిగినప్పుడు బోగీలలో ఎవరూ లేకపోవడంతో పెద్ద ప్రమాదం తప్పింది. ప్రమాద సమయంలో హైదరాబాద్ నుంచి జైపూర్ కు వెళ్లేందుకు ప్లాట్ ఫాం పై వేచి ఉందని అధికారులు తెలిపారు.

03
ఇప్పుడు పెన్ పవర్ దిన పత్రికలో
కోర్టు పబ్లికేషన్ యాడ్స్
కేవలం
యాడ్ 500/-
'పో. 12 సెం.మీ, వె. 8 సెం.మీ'
'మరిన్ని వివరాలకు సంప్రదించండి'
93948 55244
షరతులు వర్తిస్తాయి

# ఘనంగా జాతీయ టెక్నాలజీ డే

## ఈ-ట్రాక్టర్, ఈ-టిల్లర్ పై నేషన్వైడ్ రోడ్షో

**హైదరాబాద్ పెన్ పవర్:**
హైదరాబాద్ లోని సీఎస్ఐఆర్-నేషనల్ జియోఫిజికల్ రీసెర్చ్ ఇన్స్టిట్యూట్ (సీఎస్ఐఆర్-ఎన్జీఆర్ఐ) లో జాతీయ టెక్నాలజీ డే వేడుకలతో పాటు ఈ-ట్రాక్టర్, ఈ-టిల్లర్ పై నేషన్వైడ్ రోడ్షోను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సీఎస్ఐఆర్-ఐఐసీటీ డైరెక్టర్ డాక్టర్ డి. శ్రీనివాస రెడ్డి హాజరై ప్రసంగించారు. వ్యవసాయ రంగంలో ఆధునిక సాంకేతికత వినియోగం ద్వారా రైతులకు తక్కువ ఖర్చుతో అధిక ప్రయోజనం అందించవచ్చని ఆయన పేర్కొన్నారు. సీఎస్ఐఆర్-సీఎంఈఆర్ఐ అభివృద్ధి చేసిన ఈ విద్యుత్ ఆధారిత ఈ-ట్రాక్టర్, ఈ-టిల్లర్ యంత్రాలు చిన్న, సన్నకారు రైతులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని తెలిపారు. డీజిల్ ఆధారిత యంత్రాలకు ప్రత్యామ్నాయంగా రూపొందించిన ఈ పరికరాలు తక్కువ నిర్వహణ ఖర్చు, సులభ వినియోగం, పర్యావరణ హిత పనితీరు వంటి ప్రత్యేకతలను కలిగి ఉన్నాయని వివరించారు. మహిళా రైతులు కూడా సులభంగా వినియోగించుకునేలా ప్రత్యేక డిజైన్తో రూపొందించినట్లు వెల్లడించారు. సుస్థిర వ్యవసాయం, గ్రీన్ ఎనర్జీ వినియోగాన్ని ప్రోత్సహించడమే ఈ రోడ్షో ప్రధాన లక్ష్యమని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతులు ఈ యంత్రాల పనితీరును ప్రత్యక్షంగా పరిశీలించి ఆసక్తి వ్యక్తం చేశారు. రైతులు, పరిశ్రమ ప్రతినిధులు, విధాన నిర్ణేతలు సహా 150 మందికి పైగా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# నిర్మాతలు వర్సెస్ ఎగ్జిబిటర్లు

**హైదరాబాద్, మే 15 పెన్ పవర్:**
రామ్ చరణ్ 'పెద్ది' సినిమా విడుదలకు ముందు టాలీవుడ్‌లో నిర్మాతలు వర్సెస్ ఎగ్జిబిటర్లు అన్నట్లుగా మారింది. ఈ సినిమా జూన్ 4న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ నేపథ్యంలో తెలంగాణ ఎగ్జిబిటర్స్ అసోసియేషన్ నిన్న కీలక నిర్ణయం తీసుకుంది. సింగిల్ స్క్రీన్‌లలో పర్సంటేజీ విధానానికి అంగీకరించిన నిర్మాతల సినిమాలనే ప్రదర్శిస్తామని ఎగ్జిబిటర్స్ అసోసియేషన్ ప్రకటించింది.ఈ నిర్ణయంపై యాక్టివ్ ప్రొడ్యూసర్స్ గిల్డ్ బుధవారం మీడియా సమావేశం నిర్వహించింది. రవిశంకర్ యలమంచిలి, నాగవంశీ, సాహు గారపాటి, సతీష్ కిలారు తదితరులు ప్రెస్ మీట్‌లో పాల్గొన్నారు. చిత్ర పరిశ్రమలో ఎగ్జిబిటర్లతో పాటు నిర్మాతలు, డిస్ట్రిబ్యూటర్లు కూడా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వారు పేర్కొన్నారు. మూడు సెక్టార్లు కూర్చుని మాట్లాడుకుని సమస్యను పరిష్కరించుకోవాలని అన్నారు.రవిశంకర్ మాట్లాడుతూ, తాము ఎవరికీ వ్యతిరేకం కాదని అన్నారు. సినిమా అనేది ఏ ఒక్కరి కష్టం కాదని పేర్కొన్నారు. చిత్ర పరిశ్రమలో ఒక ఎకో సిస్టమ్ ఉందని తెలిపారు. ఎగ్జిబిటర్ల ఇబ్బందులను తాము అర్థం చేసుకుంటామని అన్నారు. అయితే పరిశ్రమలో అందరూ కలిసి మాట్లాడుకొని సమస్యను పరిష్కరించుకోవాలని సూచించారు. ఎగ్జిబిటర్ వ్యవస్థలో మార్పు రావాలని, కానీ ఇప్పటికిప్పుడు మార్పు రావాలంటే కష్టమని అన్నారు.హరిహర వీరమల్లు విడుదల సమయంలో పర్సంటేజీ విధానం బయటకు వచ్చిందని, ఆ తర్వాత మరెన్నో సినిమాలు విడుదలయ్యాయని అన్నారు. ఇప్పుడు పెద్ది సినిమా విడుదల అవుతున్న సందర్భంగా బ్లాక్‌మెయిల్ చేయడం సరికాదని అభిప్రాయపడ్డారు.పర్సంటేజీ విధానాన్ని అమలు చేసే సినిమాలనే ప్రదర్శిస్తామని ఎగ్జిబిటర్లు ఏకపక్షంగా నిర్ణయం తీసుకోవడం సరైన విధానం కాదని నాగవంశీ అన్నారు. ఎగ్జిబిటర్లు అడుగుతున్న పర్సంటేజీని తాము ఇవ్వలేమని అన్నారు. మల్టీప్లెక్స్‌లు ఉన్న ఒక ఎగ్జిబిటర్ సింగిల్ స్క్రీన్ కష్టాల గురించి మాట్లాడటం, అలాగే పర్సంటేజీ ప్రకటించిన 23 థియేటర్లు లీజులోనే ఉండటం హాస్యాస్పదమని అన్నారు.ఇప్పుడు సింగిల్ స్క్రీన్ థియేటర్లలో బాల్కనీ టికెట్ రేటు 200 లోపే ఉంది. ఇంకా స్పష్టంగా చెప్పాలంటే... 175 రూపాయలు. ఆన్ లైన్ టికెటింగ్ యాప్స్ అయిన పేటీఎమ్, బుక్ మై షోలో బుక్ చేస్తే 200 అవుతుంది. బాల్కనీ తర్వాత వంద రూపాయలు, నేల టికెట్టు 50 రూపాయలు ఉంది. సినిమా విడుదలైనప్పటి నుంచి మొదటి వారం లేదా పది రోజులు టికెట్ రేట్లు పెంచుకోవడానికి అనుమతి లభిస్తే ఆ రేటు 200 నుంచి 400 లేదా 500 వరకు వెళుతోంది. బెనిఫిట్ షో రేట్లు అయితే 1000 నుంచి 2000 వరకు ఉంటున్నాయి. ఇప్పుడు టికెట్ రేట్లు పెంచమని తెలంగాణ ఎగ్జిబిటర్స్ అసోసియేషన్ స్పష్టంగా చెప్పడం వల్ల మొదటగా నష్టపోయే సినిమా మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ 'పెద్ది'యే.జూన్ 4న 'పెద్ది' విడుదల అవుతోంది. సినిమాకు కావాల్సిన బజ్ ఆల్రెడీ విడుదలైన పాటలు, ప్రచార చిత్రాలు తీసుకు వచ్చాయి. అభిమానులు, ప్రేక్షకులు కొందరు నాలుగు వందలు అయినా టికెట్ పెట్టి సినిమా మొదటి వారం సినిమా చూసేందుకు రెడీ. ఆల్రెడీ టికెట్ రేట్లు గురించి ప్రభుత్వంతో చిత్ర నిర్మాత వెంకట సతీష్ కిలారు మాట్లాడినట్టు తెలిసింది. జీవో వచ్చినా సింగిల్ స్క్రీన్ థియేటర్లు టికెట్ రేట్లు పెంచి సినిమా ప్రదర్శించేందుకు ససేమిరా ఒప్పుకోమని చెబితే నిర్మాతకు వచ్చే వసూళ్ళకు పెద్ద గండి పడుతుంది. మైత్రి డిస్ట్రిబ్యూషన్, సింగిల్ స్క్రీన్ ఎగ్జిబిటర్స్ మధ్య కొన్ని రోజులుగా ఇష్యూలు ఉన్నాయి. ఇప్పుడు అవి 'పెద్ది' మీద ఎఫెక్ట్ చూపించేలా

# అప్పుల పాలవుతున్న జీహెచ్ఎంసి

**హైదరాబాద్, మే 15, పెన్ పవర్:**
ఆర్థిక సంక్షోభంలో కూరుకుపోయిన జీహెచ్ఎంసీకి భరోసా కల్పించాల్సిన సర్కారు సంస్థ ఉనికిని ప్రశ్నార్థకం చేసింది. జీహెచ్ఎంసీని సైబరాబాద్ (సీఎంసీ), మల్కాజిగిరి (ఎంఎంసీ)గా విభజించిన సర్కారు..ఆస్తుల విభజన, అప్పులను సీజీజీ నేతృత్వంలో కమిటీ వేయగా.. దాదాపు రూ. 4,717 కోట్ల అప్పులను సర్కారు ఆదుకోవాలంటూ ప్రతిపాదనలు సమర్పించింది. ఈ నేపథ్యంలోనే అప్పులను టెకోవర్ చేసుకునేందుకు ససేమిరా అంటున్నది. ఓటీఎస్ (వన్ టైం సెటిల్‌మెంట్) ద్వారా సర్దబాటు చేసుకోవాలంటూ ఉచిత సలహా ఇవ్వడం విశేషం..కాగా బల్దియా చేసిన వేల కోట్ల అప్పులను నేరుగా టేకోవర్ చేసేందుకు సాంకేతిక ఇబ్బందులు ఉన్న దృష్ట్యా, పన్ను బకాయిల రూపంలో నిధులను సర్దుబాటు చేసి సంస్థను బలోపేతం చేయాలని నిర్ణయించింది.తెలంగాణ వార్తలు ప్రభుత్వ భవనాల నుంచి రావాల్సిన భారీ బకాయిలను వన్ టైమ్ సెటిల్ మెంట్ ద్వారా చెల్లించడం.. అప్పుల భారాన్ని తగ్గించాలని ఇటీవల కేబినెట్ నిర్ణయం తీసుకున్నది. అయితే ఇప్పటి వరకు ఎ లాంటి అధికారిక జీవో వెలువడలేదు. ఈ తరుణంలోనే ప్రభుత్వ కార్యాలయాల నుంచి రావాల్సిన ఆస్తి పన్నును ఓటీఎస్ ద్వారా సర్దుబాటు చేయడం ద్వారా మూడు కార్పొరేషన్లకు సుమారు రూ. 1,686 కోట్లు తక్షణమే అం

దుతాయని అధికారులు అంచనా వేస్తున్నారు..మిగిలిన దాదాపు రూ.3వేల కోట్ల అప్పులు ఏడాది కాలంలో ఒక్క జీహెచ్ఎంసీతోనే ఎలా సాధ్యమవుతుందన్న ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి.స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖ నుంచి జీహెచ్ఎంసీకి ఆరేండ్లుగా రావాల్సిన స్టాంపు డ్యూటీ రూ.3,030 కోట్లను గతేడాది జనవరి నెలలో రిలీజ్ చేసింది. మొత్తం రూ. 3,169 కోట్లు రావాల్సి ఉంది. ఇందులో స్టాంప్ డ్యూటీకి సంబంధించి రూ. 3030 కోట్లు, మ్యూటేషన్ ఫీజుల కింద రూ. 139 కోట్లు రావాల్సి ఉండగా, ఇందులో స్టాంప్ డ్యూటీ మొత్తాన్ని బల్ది యా పర్సనల్ డిపాజిట్స్ (పీడీ) అకౌంట్‌లో జమ చేసింది. అయితే ఈ నిధులను రెవెన్యూ ఖర్చు కోసం మాత్రమే వినియోగించాలని నిబంధన పెట్టింది.డెవలప్‌మెంట్‌కు ఒకేసారి

వాడుకునేందుకు వీలులేకపోవడం, ఉద్యోగుల జీతాలు, మెయింటనెన్స్ లోన్ల రీ పేమెంట్స్ కోసం వినియోగించారు. మొత్తంగా రూ. 1000 కోట్లను మాత్రమే వినియోగించుకున్నారు. ఇంకా నెలవారీగా ఈ నిధులను రెవెన్యూ ఖర్చులకు వినియోగించుకోవాలని అధికారులు భావిస్తున్న తరుణంలో, కుడి చేత్తో ఇచ్చి ఎడమ చేత్తో తీసుకున్నట్లుగా సర్కారు బల్దియా ఈ నిధులను వెనక్కి తీసుకున్న కోలుకోని షాక్‌కు గురి చేసింది. ఉన్న ఫళంగా రూ. 2వేల కోట్లకు పైగా లాగేసుకుని కనీసం ఆ ప్రస్తావన తీసుకురాకపోవడంపై తీవ్రంగా మండిపడుతున్నారు.జీహెచ్ ఎంసీని మూడు కార్పొరేషన్లుగా విడగొట్టి, ఒకో దానికి రూ. 500 కోట్లు ఇస్తామని ప్రగల్భాలు పలికిన పాలకులు..ఆ హామీని గాలికి వదిలేశారు. స్పెషల్ ఆఫీసర్ జయేశ్ రంజన్ ప్రతి కార్పొరేషన్‌కు రూ. 500కోట్ల మేర నిర్వహణ ఖర్చులకు ఇస్తామని ప్రకటించారు. కానీ బడ్జెట్‌లో కనీసం నయా పైసా కేటాయింపులు జరపలేదు. ఫలితంగా నగర శివారులోని 27 పురపాలికలను జీహెచ్ఎంసీలో కలపడం ద్వారా ఆ ప్రాంతాల రూపురేఖలు మారిపోతాయన్న ఆశలు ఆవిరైపోయాయి. విలీనం ముందు బడంగ్‌పేట, నార్సింగి, మణికొండ

పురపాలికలు ప్రతి ఏటా రూ.200కోట్ల మేర సర్‌ప్లస్‌లో బడ్జెట్ ఉండేదని, ఇప్పుడు మౌలిక వసతుల కల్పనపై తీవ్ర ప్రభావం పడుతుందని స్థానికులు మండిపడుతున్నారు.

# బాబు బాటలోనే లోకేష్.. మ్యాటర్ ఏంటంటే... !

**హైదరాబాద్ పెన్ పవర్:** ప్రస్తుతం అధికారంలో ఉన్న కూటమికి నేతృత్వం వహిస్తున్న టిడిపిలో ఒక చర్చ ఉంది. నాయకుల విషయంలో చంద్రబాబు సంతృప్తి చెందడం అనేది చాలా కష్టమైన విషయం అనే భావన నాయకులు ఆది నుంచి వినిపిస్తున్నారు. తాము ఎంత పని చేసినప్పటికీ చంద్రబాబు అంత త్వరగా సంతృప్తి చెందరని, మరింత కష్టపడితే తప్ప మార్పులు వేయరని నాయకులు తరచుగా చెబుతూ ఉంటారు. గతంలో మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలలో అనేకమంది నాయకులు ఇదే అభిప్రాయం వ్యక్తం చేశారు. చంద్రబాబును మెప్పించడం అంత తేలిక కాదని, తాము 100% కష్టపడితే చంద్రబాబు దగ్గర 10% కూడా మార్కులు రావని చాలామంది నాయకులు చెబుతూ ఉంటారు. పార్టీ విధానాలను గమనిస్తే ఇదే విషయం తెలుస్తుంది. క్షేత్రస్థాయిలో ఉన్న పరిస్థితులను తను స్వయంగా తెలుసుకోవడంతో పాటు నాయకులు చెబుతున్న విషయాలను బేరీజు వేసుకొని చంద్రబాబు పోల్చి చూసుకుంటారు. ఆ తర్వాత నాయకుల విషయంలో నిర్ణయానికి వస్తారు. ఇది నాయకులకు ఒక రకంగా ఇబ్బందికర అంశమే అయినప్పటికీ పార్టీని డెవలప్ చేసే విషయంలో చంద్రబాబు నిర్ణయాన్ని తప్పు పట్టే అవకాశం లేదు. అయితే ఇప్పుడు పార్టీలో యువతరం వచ్చింది. పార్టీ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ గా నారా లోకేష్ నియమితులయ్యారు. దీంతో ఈ వ్యవహారంపై నాయకులు ఆశలు పెట్టుకున్నారు. అంటే తాము పడుతున్న కష్టానికి మంచి మార్కులు వస్తాయి అని వారు అంచనా వేస్తున్నారు. కానీ, నారా లోకేష్ వ్యవహారాన్ని గమనించినప్పటికీ నాయకుల విషయంలో ఈ తరహా పరిస్థితి ఉండడం లేదని చెబుతున్నారు.



చంద్రబాబు మాదిరిగానే నారా లోకేష్ కూడా వ్యవహరిస్తున్నారన్నది పార్టీలో జరుగుతున్న అంతర్గత చర్చ. అంత తేలికగా నాయకులకు మార్కులు వేసే పరిస్థితి నారా లోకేష్ దగ్గర కూడా లేదని ఎంతో కష్టపడితే తప్ప ఆయన దగ్గర మార్పులు సంపాదించడం చాలా కష్టమని అంటున్నారు. రాయలసీమకు చెందిన కొంతమంది ఎమ్మెల్యేలు ఇటీవల నారా లోకేష్ ను కలిశారు. తమ నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి, అదేవిధంగా ప్రజల సంతృప్తి అంశాలపై వారు ఒక నివేదికను అందజేశారు. కానీ ఇదే సమయంలో ఆయన వెంటనే వారిని పాఠశాలల పరిస్థితి ఏ విధంగా ఉంది.. మధ్యాహ్నం భోజనం పై వస్తున్న వార్తలు మీ దృష్టికి వచ్చాయా.. వాటి విషయంలో మీరు ఎలాంటి నిర్ణయాలు తీసుకున్నారు అని ప్రశ్నలు సంధించారు.

దీంతో వారు ఒక్కసారిగా అవాక్కయ్యారు. తాము ఒక కోణంలో ఆలోచిస్తే పార్టీ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ గా మరింత లోతుగా లోకేష్ ఆలోచించడంతో వారంతా మౌనంగా ఉండిపోయారు. కష్టపడే విషయంలో అన్ని కోణాలను పరిశీలనలోకి తీసుకుంటామని, ఏ చిన్న తేడా వచ్చిన నాయకులకు మార్కులు వేసేది లేదని ఈ సందర్భంగా లోకేష్ చెప్పారు. అంటే ఒక రకంగా చంద్రబాబు బాటలోనే నారా లోకేష్ కూడా పయనిస్తున్నారనే విషయం నాయకులకు స్పష్టమైనది. దీనిని బట్టి నాయకులు తమ పని విధానాన్ని తమ ఆలోచన విధానాన్ని ప్రజలకు చేరువ అయ్యే విధానాన్ని కూడా మరింతగా మెరుగుపరుచుకోవాల్సిన అవసరం స్పష్టం అవుతోంది.

# సైకిల్‌పై పది కిలోమీటర్ల ప్రయాణం.. మండుటెండలో మంత్రి నిమ్మల సాహసం!

**హైదరాబాద్ పెన్ పవర్:** ఏపీ జలవనరుల మంత్రి నిమ్మల రామానాయుడు తీరు విలక్షణంగా ఉంటుంది. ఆయన ఏం చేసినా తనదైన మార్కు కచ్చితంగా వేస్తారు. అధికార దర్పానికి కాస్త దూరంగా ఉండే మంత్రి నిమ్మల.. సోషల్ మీడియాను ఆకర్షించే పనులకు మాత్రం చాలా దగ్గరగా ఉంటారని పరిశీలకులు వ్యాఖ్యానిస్తుంటారు. ఏపీ కేబినెట్ మంత్రుల్లో అందరికంటే భిన్నంగా నడుచుకుంటూ సోషల్ మీడియా దృష్టిని ఆకర్షిస్తున్న మంత్రి నిమ్మల తాజాగా మరో సాహసం చేశారు. ఆ వీడియో ఇప్పుడు వైరల్ అవుతోంది. టీడీపీ శ్రేణులు కూడా మా మంత్రి కష్టం చూడండి అంటూ ట్రెండింగ్ చేస్తున్నారు.

చమురు సంక్షోభం నేపథ్యంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పొదుపు చర్యలకు పిలుపునిచ్చిన విషయం తెలిసిందే. ప్రధాని మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు వంటి బడా నేతలు తమ కాన్వాయ్ ల్లో కార్ల సంఖ్యను సగానికి తగ్గించుకుంటున్నారు. ప్రధాని కేవలం రెండు కార్లలోనే తిరుగుతుండగా, సీఎం చంద్రబాబు తన కాన్వాయ్ వాహనాలను కూడా పరిమితం చేశారు. ఇక క్యాబినెట్ మంత్రులు కూడా తమ వాహన శ్రేణిని తగ్గించుకోవాలని సలహా ఇచ్చారు. అంతేకాకుండా ప్రతి శుక్రవారం నో వెహికల్ డేగా పరిగణించాలని పిలుపునిచ్చారు.

ముఖ్యమంత్రి ఆదేశాలను పాటించాలనే ఉద్దేశంతో మంత్రి నిమ్మల శుక్రవారం తన కారును పక్కన పెట్టేశారు. విజయవాడ బెంజ్ సర్కిల్ కి సమీపంలో ఉన్న తన క్యాంపు కార్యాలయం నుంచి ముఖ్యమంత్రి నివాసానికి దాదాపు పది కిలోమీటర్ల దూరం సైకిల్ పై వెళ్లారు. మండుటెండలో మంత్రి నిమ్మల ఒక్కరే చకచక సైకిల్ తొక్కుకుంటూ వెళ్లడం స్థానికులను అబ్బురపరిచింది. ఈ దృశ్యాలు సోషల్



మీడియాలో తెగ వైరల్ అవుతున్నాయి. అసలే విజయవాడలో ఎండలు మండిపోతుంటాయి. అలాంటి వాతావరణంలో ట్రాఫిక్ ను దాడుకుంటూ మంత్రి సైకిల్ పై ముందుకు సాగిపోవడం వైరల్ అవుతోంది.ఇక మంత్రి నిమ్మల మాదిరిగా చంద్రబాబు క్యాబినెట్ లో కీలక బాధ్యతలు చూస్తున్న ఎక్సైజ్ మంత్రి కొల్లు రవీంద్ర కూడా నో వెహికల్ డే పాటించారు. కాకపోతే ఆయన తన సొంత నియోజకవర్గమైన మచిలీపట్నంలో తన నివాసం నుంచి పార్టీ కార్యాలయానికి సైకిల్ వెళ్లి ముఖ్యమంత్రి చంద్రబాబు సూచనలను పాటిస్తానని ప్రకటించారు. ఇలా ఏపీకి చెందిన ఇద్దరు మంత్రుల ఫొటోలు, వీడియోలు సోషల్ మీడియాలో మెరుస్తుండటంపై ఆసక్తికర కామెంట్లు వస్తున్నాయి. చమురు సంక్షోభం నేపథ్యంలో దేశంలోని పలువురు ప్రజాప్రతినిధులు హంగు ఆర్భాటాలకు దూరంగా ఉంటామని చెప్పుకునేందుకు ప్రయత్నిస్తున్నారని పరిశీలకులు వ్యాఖ్యానిస్తున్నారు. ప్రస్తుతం పొలిటీషియన్స్ అంతా ప్రచారం కోసం ఈ ట్రెండ్ ను ఫాలో అవుతున్నారా? లేక నిజంగా నా దేశం నా బాధ్యత అన్న సిద్ధాంతానికి కట్టుబడే ఇలా చేస్తున్నారా? అన్నది విస్తృత చర్చగా ఉంది.

# 'జగన్ వస్తే.. ఇవి ఉండవ్'- టీడీపీ కొత్త ప్రచారం.. !



**హైదరాబాద్ పెన్ పవర్:** తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో పరిశీలించిన తర్వాత ఏపీలో అనేక మార్పులు వస్తాయన్న వాదన బలంగా వినిపిస్తోంది. ప్రధానంగా గత ప్రభుత్వాల పథకాలను అమలు చేస్తామని హామీ ఇచ్చిన పార్టీలకు మాత్రమే తమిళనాడు అసెంబ్లీలో చోటు దక్కింది. కానీ ఏపీ విషయానికి వచ్చేసరికి గత ప్రభుత్వాలు అమలు చేసిన పథకాలను జగన్ వచ్చిన తర్వాత 2019 -24 మధ్య రద్దు చేశారు. వీటిలో ప్రధానంగా అన్నా క్యాంటీన్, షాదీ ముబారక్ వంటి కీలక పథకాలు ఉన్నాయి.

అదే విధంగా ఉన్నత విద్యను అభ్యసించే వారికి విదేశాలకు వెళ్లే సదుపాయాన్ని కూడా దాదాపు తీసేశారు. ఇవన్నీ వైసీపీ ప్రభుత్వానికి తీవ్ర ఇబ్బందులు కలిగించాయి. అదే సమయంలో టిడిపికి అనుకూల ఓటు బ్యాంకు ను పెంచాయి. దీనిని గమనించిన చంద్రబాబు వైసీపీ అమలు చేసిన పథకాలను కొనసాగిస్తామని గత ఎన్నికల సమయంలో హామీ ఇచ్చారు. అలాగే వాటిని కొనసాగిస్తున్నారు. ఉదాహరణకు అమ్మఒడి పేరుతో వైసిపి హయంలో అమలు చేసిన పథకాన్ని తల్లికి వందనం పేరుతో మరింత బలంగా ప్రజల్లోకి తీసుకువెళ్లారు.

అదే విధంగా రైతు భరోసా పేరుతో వైసిపి అమలు చేసిన పథకాన్ని అన్నదాత సుఖీభవ పేరుతో అమలు చేస్తున్నారు. అదే సమయంలో అన్న క్యాంటీన్లను తిరిగి తెరిచారు. రాష్ట్రవ్యాప్తంగా వీటిని మరింత పెంచాలని కూడా భావిస్తున్నారు. వీటికి తోడు విదేశీ రుణాలు, షాదీ ముబారక్ వంటి పథకాలను కూడా పునరుద్ధరించారు. ఇక ఇప్పుడు వైసీపీ పరిస్థితి ఏంటి అనేది ప్రశ్నార్థకంగా మారుతుంది. టిడిపి అమలు చేస్తున్న పథకాలను కొనసాగిస్తారా అంటే తమ విధానాలు తమకు ఉన్నాయని ఇటీవల బొత్స సత్యనారాయణ వ్యాఖ్యానించారు.దీన్ని బట్టి టిడిపి అమలు చేస్తున్న పథకాలు వైసీపీ వస్తే తీసేసే ప్రమాదం ఉందన్నది స్పష్టమవుతుంది. ఇది ఎన్నికల సమయంలో స్పష్టంగా ఆ పార్టీకి ఇబ్బందికర పరిణామాలు సృష్టించడం ఖాయం అవుతుంది. వీటిని టార్గెట్గా చేసుకుని టిడిపి ఇప్పుడు ప్రచారం చేయాలని నిర్ణయించుకుంది. ప్రస్తుతం అమలవుతున్న పథకాలను వచ్చే ఎన్నికల్లో వైసీపీ గెలిస్తే పూర్తిగా రద్దు చేస్తుందని ప్రధానంగా మహిళలకు ఉచితంగా అమల్లోచేస్తున్న బస్సు ప్రయాణాలు రద్దవుతాయని చెప్పనుంది.

అదేవిధంగా సూపర్ సిక్స్ పథకాలను కూడా రద్దు చేస్తారని ప్రచారం చేయాలని టిడిపి నిర్ణయించింది. తద్వారా వైసిపిని అడ్డుకునేందుకు సాధ్యమైనన్ని వ్యూహాలను అమలు చేయాలని టిడిపి నాయకత్వం ఒక నిర్ణయానికి వచ్చింది. మహానాడు వేదికగా దీనికి సంబంధించి ప్రకటన చేయనున్నారు. ఎలా చూసుకున్నప్పటికీ ప్రజల్లో విస్తృతంగా ఉన్న కొన్ని పథకాల విషయంలో వైసిపి మారకపోతే కష్టం అనే భావన వినిపిస్తోంది.

# 23 నెలలు.. 23 లక్షల కోట్లు.. 24 లక్షల ఉద్యోగాలు.. చంద్రబాబు మైండ్ బ్లోయింగ్ లెక్కలు



**విజయవాడ, మే 15, పెన్ పవర్:** పుట్టిపర్తి వేదికగా ముఖ్యమంత్రి చంద్రబాబు ఆసక్తికర లెక్కలు చెప్పారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 23 నెలల్లో సాధించిన ప్రగతిని గణాంకాలతో సహా వివరించారు. పుట్టపర్తిలో ఫైటర్ జెట్ తయారీ కేంద్రం నిర్మాణానికి రక్షణ మంత్రి రాజనాథ్ సింగ్ తో కలిసి ముఖ్యమంత్రి చంద్రబాబు శంకుస్థాపన చేశారు. అనంతరం సభలో ప్రసంగించిన సీఎం చంద్రబాబు గత పాలనలో రాష్ట్రంలో తీవ్ర విధ్వంసం చేశారని ఆరోపించారు. "పరిశ్రమలను తరిమేశారు, సాగునీటి రంగాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేశారు. ఆ గండం నుంచి రాష్ట్రాన్ని గట్టెక్కించి, సంక్షేమం, అభివృద్ధి, సుపరిపాలనతో 'ఏపీ బ్రాండ్'ను మళ్లీ పునరుద్ధరించామని" వెల్లడించారు. ఈ కొద్ది కాలంలోనే... కేవలం 23 నెలల్లోనే రూ. 23 లక్షల కోట్ల పెట్టుబడులను మనం సాధించగలిగాం. వీటి ద్వారా రానున్న రోజుల్లో మన రాష్ట్రంలో దాదాపు 24 లక్షల మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు వస్తాయి. విశాఖపట్నం, అమరావతి, తిరుపతి కేంద్రాలుగా మూడు భారీ 'ఎకనామిక్ రీజియన్లు' ఏర్పాటు చేస్తున్నాం. ఇప్పటికే గూగుల్, ఆర్సెలార్ మిట్టల్ లాంటి అంతర్జాతీయ దిగ్గజాలు రాగా, త్వరలోనే రిలయన్స్, బీపీసీఎల్ వంటి భారీ ప్రాజెక్టులు వస్తున్నాయి. సామాజిక బాధ్యతతో అనంతపురంలో సేవలు అందిస్తున్న ఆర్డీటీ సంస్థకు విదేశీ విరాళాల విషయంలో సమస్య వస్తే, మంత్రి లోకేష్ కేంద్రంతో మాట్లాడి ఆ సమస్యను పరిష్కరించారు. అదీ మన ప్రభుత్వ పనితీరు అంటూ ముఖ్యమంత్రి వివరించారు. రాయలసీమలో ఇనుపఖనిజం, సున్నపు రాయి లాంటి ఖనిజ వనరుల్ని సమర్ధంగా వినియోగించుకుంటామని సీఎం వివరించారు. కడప స్టీల్ ప్లాంటును జూన్ లో ప్రారంభిస్తామని, 2027 డిసెంబరు నాటికి పూర్తి చేస్తామని అన్నారు. స్టీల్, సిమెంట్ ప్లాంట్లు, సోలార్, విండ్, పంప్డ్ స్టోరేజ్ ప్రాజెక్టులకు సీమ కేంద్రంగా మారుతుందని సీఎం ఆశాభావం వ్యక్తం చేశారు. డిఫెన్స్, స్పేస్, ఏరోస్పేస్, ఎలక్ట్రానిక్స్ లాంటి పరిశ్రమలతో రాయలసీమ రతనాల సీమగా మారుతుందన్నారు. కొప్పర్తి పారిశ్రామిక నోడ్ ఎలక్ట్రానిక్స్ తయారీ హబ్ గా మారుతుందని, తిరుపతిలో రాయల్ ఎన్ ఫీల్డ్ ప్లాంట్, శ్రీహరికోట సమీపంలో స్పేస్ సిటీ ఏర్పాటు చేస్తామని సీఎం ప్రకటించారు. కియా పరిశ్రమలో తయారైన 18 లక్షల కార్లు 80 దేశాల్లో తిరుగుతున్నాయని వెల్లడించారు.

ఇక త్వరలో కర్నూలు జిల్లాలో జొన్నగిరిలో ప్రారంభమయ్యే గోల్డ్ మైన్ పైన ముఖ్యమంత్రి చంద్రబాబు ఆసక్తికర వివరాలు వెల్లడించారు. మనకు గోల్డెన్ ఛాన్స్ అంటూ చెప్పిన చంద్రబాబు గతంలో గోల్డ్ అంటే KGF గుర్తుకు వచ్చేది. ఇప్పుడు గోల్డ్ అంటే JGF గుర్తుకు రాబోతుందని అన్నారు. కర్నూలు జిల్లా జొన్నగిరి గోల్డ్ ఫీల్డ్ (JGF) రాష్ట్రానికి వరంగా మారనుందని చంద్రబాబు ఆశాభావం వ్యక్తం చేశారు. త్వరలో ప్రారంభించనున్న ఈ గోల్డ్ మైన్ నుంచి తొలి ఏడాది 600 కిలోల బంగారం ఉత్పత్తి చేయనున్నామని తెలిపారు. ఏటా ఉత్పత్తి సామర్థ్యం పెంచుతామని, దేశ అవసరాలు తీర్చేలా బంగారం ఉత్పత్తికి చర్యలు తీసుకుంటామని సీఎం వివరించారు.

# గ్రేటర్ సిటీలుగా విజయవాడ, తిరుపతి

**విజయవాడ, మే 15, పెన్ పవర్:** ఏపీలో రెండు నగరాలు గ్రేటర్ సిటీలుగా మారనున్నాయి. విజయవాడ, తిరుపతిలకు గ్రేటర్ హోదా రానుంది. ఈ రెండు నగరాల్లో 138 పంచాయతీల విలీన ప్రతిపాదనల్ని ప్రభుత్వం పరిశీలిస్తోంది. గ్రేటర్ విశాఖపట్నంలో మరో 63 పంచాయతీలను చేర్చేందుకు కసరత్తు చేస్తున్నారు. ఈమేరకు గ్రామాల విలీనానికి సంబంధించి అంశంపై ఫోకస్ పెట్టారు. త్వరలోనే ఈ ప్రక్రియను పూర్తి చేయాలని భావిస్తున్నారు..ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మరో రెండు నగరాలను 'గ్రేటర్' హోదాకు మార్చబోతోంది. విజయవాడ, తిరుపతి నగరాల గ్రేటర్ ప్రతిపాదనలకు సంబంధించి మరో అప్డేట్ వచ్చింది. ఏపీ ప్రభుత్వం రెండు నగరాల విస్తీర్ణం పెంచేందుకు.. 10 మండలాల్లోని 138 గ్రామ పంచాయతీలను విలీనం చేసే అంశాన్ని పరిశీలిస్తోంది. గ్రేటర్ విశాఖపట్నం పరిధిలోకి మరో 64 పంచాయతీలను విలీనం చేసే ప్రతిపాదనల్ని పరిశీలిస్తున్నారు. రాష్ట్రంలో జనగణన పూర్తయ్యేలోగా ఈ ప్రక్రియను పూర్తి చేయాలని భావిస్తున్నారు. వాస్తవానికి గ్రేటర్ నగరాల ప్రతిపాదనలపై ఇప్పటికే నిర్ణయం తీసుకోవాల్సింది కానీ జనగణన కారణంగా పక్కన పెట్టారు.విజయవాడ గ్రేటర్ సిటీ ప్రతిపాదనలో భాగంగా ఆ్న మండలాల్లో ఉన్న 75 పంచాయతీలను కార్పొరేషన్‌లో విలీనం చేయాలని 2014-2019 మధ్య ప్రతిపాదనలు వచ్చాయి. కానీ గత ఐదేళ్లు ఈ ప్రతిపాదనల్ని పక్కన పెట్టారు. కూటమి ప్రభుత్వం తాజాగా ఈ ప్రతిపాదనల్ని మళ్లీ తెరపైకి తీసుకొచ్చింది. విజయవాడ గ్రేటర్ కార్పొరేషన్ ఏర్పాటైతే కేంద్రం నుంచి నిధులు కూడా వస్తాయి.. అభివృద్ధి పనులు చేపట్టే అవకాశం ఉంటుంది.. అందుకే ఈ ప్రక్రియన వేగవంతం చేయనున్నారు. విజయవాడలోకి ఇప్పటికే చుట్టుపక్కల ఉన్న ఎన్నో గ్రామాలు, పట్టణాలు కలిసిపోయాయి.. కానీ మున్సిపాలిటీలు, గ్రామ పంచాయతీల హోదాలోనే ఉన్నాయి. అందుకే అభివృద్ధికి అవకాశం లేకుండా పోయింది. అందుకే విలీన ప్రక్రియను పూర్తిచేసి విజయవాడను గ్రేటర్ కార్పొరేషన్‌గా మార్చాలని భావిస్తున్నారు.తిరుపతిని గ్రేటర్ కార్పొరేషన్‌గా ఏర్పాటు, గ్రామాల విలీనానికి సంబంధించి గతేడాది తీర్మానం చేసి ప్రభుత్వానికి పంపారు. తిరుపతి రూరల్, రేణిగుంట, చంద్రగిరి మండలాల్లోని 64 గ్రామాలను గ్రేటర్ తిరుపతిలోకి విలీనం చేయాలని ప్రతిపాదించారు. ఇప్పటికే మంగళం, అవిలాలలు తిరుపతి నగరంలో కలిసిపోయాయి.. అవి పంచాయతీలుగా ఉండటంతో అభివృద్ధి పనులు నిలిపోయాయి. ప్రతిపాదించిన గ్రామాలతో పాటుగా నగరంలో కలిసిన ప్రాంతాలతో గ్రేటర్ తిరుపతి నగరపాలక సంస్థను ఏర్పాటు చేయాలని భావిస్తున్నారు. విలీన ప్రక్రియపై త్వరలోనే క్లారిటీ వస్తుంది అంటున్నారు.గ్రేటర్ విశాఖపట్నంలోకి 64 గ్రామాలను విలీనం చేయాలని ప్రతిపాదించారు. ఈ గ్రామాలు ఆనందపురం, పద్మనాభం, పెందుర్తి మండలాల్లో ఉన్నాయి. తాజాగా ప్రతిపాదించిన గ్రామాల్లో 60శాతం నగరంలో కలిసిపోయాయి. అందుకే ఈ పంచాయతీలను గ్రేటర్ పరిధిలోకి తీసుకుంటే మరింత అభివృద్ధి చెందుతాయని భావిస్తున్నారు. ఆయా నియోజకవర్గాల ఎమ్మెల్యేలు కూడా గ్రామాల విలీనం చాలా ముఖ్యమని చెబుతున్నారు. గతంలో అనకాపల్లి, భీమిలి, గాజువాక మున్సిపాలిటీలు గ్రేటర్ విశాఖపట్నంలో విలీనమైన తర్వాతే అభివృద్ధి చెందాయని చెబుతున్నారు. మొత్తం మీద విజయవాడ, తిరుపతి గ్రేటర్ సిటీలుగా మారబోతున్నాయి.. విటు గ్రేటర్ విశాఖపట్నంలో మరికొన్ని గ్రామాలు విలీనంకానున్నాయి

# జగన్ మావిగన్ యూ టర్న్...

**విజయవాడ, మే 15, పెన్ పవర్:** ఏపీ రాజకీయాల్లో ఒకప్పుడు మూడు రాజధానుల మంత్రం పఠించిన వైసీపీ హఠాత్తుగా మావిగన్ అనే ఊహాజనిత రాజధానిని ప్రకటించింది. జగన్ రెడ్డి ప్రకటించిన ఆ రాజధాని కాస్తా ఇప్పుడు ఆ పార్టీకి మింగుడు పడని వ్యవహారంగా మారింది. అమరావతికి పోటీగా అత్యంత ఖర్చు తక్కువతో ఈ కారిడార్‌ను అభివృద్ధి చేయవచ్చని అధినేత జగన్ మోహన్ రెడ్డి ప్రతిపాదించినా, అది క్షేత్రస్థాయిలో ప్రజల ఆదరణ పొందకపోగా.. తీవ్ర స్థాయిలో ఎకసెక్కాలకు గురవుతోంది. సోషల్ మీడియాలో వస్తున్న సెటైర్లు, విమర్శలకు సమాధానం చెప్పుకోలేక ఇప్పుడు వైసీపీ శ్రేణులు ఈ అంశంపై వ్యూహాత్మక మౌనం పాటిస్తున్నాయి.అమరావతిని అవినీతి గనిగా అభివర్ణిస్తూ, దానికి ప్రత్యామ్నాయంగా మావిగన్ మోడల్‌ను తెరపైకి తెచ్చినప్పుడు వైసీపీ నేతలు ఆకాశమే హద్దుగా మాట్లాడారు. కానీ, అది కేవలం ఒక ఊహాజనిత పదంగానే మిగిలిపోయిందని, దానికి ఎలాంటి శాస్త్రీయ పునాది లేదని మేధావుల నుంచి వచ్చిన విమర్శలతో ఆ పార్టీ డిఫెన్స్‌లో పడింది. అసలు మావిగన్ అనే పేరు వినగానే జనాల్లో వస్తున్న నవ్వులు చూశాక, ఈ అంశంపై చర్చ పెడితే పరువు పోవడం ఖాయమని గ్రహించిన నేతలు.. ఇప్పుడు ఆ ఊసే ఎత్తడం లేదు. రోజా వంటి వారు సైతం ఇప్పుడు ఆ రెండు ప్రాంతాలు ఒక్కటే కదా అంటూ సర్దుబాటు మాటలు మాట్లాడుతుండటం ఆ పార్టీలో నెలకొన్న అయోమయానికి నిదర్శనం.అమరావతికి కేంద్ర ప్రభుత్వం చట్టబద్ధమైన గుర్తింపు ఇచ్చి, నిధులు కూడా మంజూరు చేస్తున్న తరుణంలో మావిగన్ ప్రస్తావన వైసీపీకి సెల్ఫ్ గోల్‌లా మారింది. ఒకవైపు అమరావతిలో పనులు శరవేగంగా జరుగుతుంటే, కేవలం ప్లాన్-బి అంటూ లేని కారిడార్ గురించి మాట్లాడటం వల్ల ప్రజల్లో విశ్వసనీయత తగ్గుతుందని ఆ పార్టీకి ఆలస్యంగా జ్ఞానోదయం అయినట్లు కనిపిస్తోంది. అందుకే ఇప్పుడు మేధావులతో చర్చలు లేవు, సోషల్ మీడియాలో పోస్టులు లేవు. కేవలం తాడేపల్లి ప్యాలెస్‌కే పరిమితమైన ఈ మావిగన్ సిద్ధాంతాన్ని జనం మరిచిపోయేలా చేయడమే ఇప్పుడు వైసీపీ ముందున్న ఏకైక మార్గంలా కనిపిస్తోంది.అమరావతిని దెబ్బకొట్టాలని తీసిన మావిగన్ అస్త్రం తిరగబడి సొంత పార్టీకే తగిలింది. రాజకీయంగా మైలేజ్ వస్తుందని ఆశించిన ఈ కాన్సెప్ట్ కాస్తా, ఇప్పుడు కేవలం మీమ్స్‌కు మాత్రమే పరిమితం కావడంతో వైసీపీ నేతలు ఇప్పుడు గన్ తీసి పక్కన పెట్టి, మళ్ళీ పాత సంక్షేమ రాగాన్నే అందుకోవాలని చూస్తున్నారు.

Printed by Published by GANTYADA APPARAO on behalf of GANTYADA APPARAO, printed at SRI SAI GANGA PRINTERS AND PUBLICATIONS D.NO: 49-1-35, MIRIYALAPALEM CENTER, RAILWAY STATION ROAD, PRAKASAM, ANDHRA PRADESH - 523001 and published at Plot No: 29, H.NO: 1-24-725, Sri Gayatri Nilayam, Dwaraka Nagar, Tirumalagiri, Secundrabad, Telangana. Editor : GANTYADA APPARAO. PRGI Registration No. "TGTEL/25/A3106". e-mail : editorpenpower@gmail.com, Mobile: 9059465965

# ఇంటర్ రీవాల్యుయేషన్ లో వెలుగు చూసిన సత్యం.. '0' మిస్.. రిజల్ట్ పూర్తిగా రివర్స్



పట్టుమని పది రోజులు చదివితేనే పాస్ మార్కులు దాటేసే రోజులివి. అలాంటిది అహోరాత్రులు శ్రమించి, కార్పొరేట్ కాలేజీల ఒత్తిడిని తట్టుకుని చదివిన విద్యార్థులకు ఫలితాల రోజున 'ఫెయిల్' అని వస్తే ఆ గుండె ఎంతలా లబోదిబోమంటుంది? తాజాగా గుంటూరు జిల్లాలో వెలుగుచూసిన ఒక ఘటన ఇంటర్మీడియట్ బోర్డుల కంప్యూటరైజేషన్, డేటా ఎంట్రీల వెనుక ఉన్న డొల్లతనాన్ని, దారుణమైన నిర్లక్ష్యాన్ని మరోసారి బట్టబయలు చేసింది. గుంటూరు జిల్లా మంగళగిరి మండలం నూతక్కి గ్రామానికి చెందిన కావ్య అనే విద్యార్థిని ఇంటర్ సెకండియర్ ఫలితాలు చూసుకుని ఒక్కసారిగా షాక్‌కు గురైంది. మిగతా అన్ని సబ్జెక్టుల్లోనూ అత్యుత్తమ మార్కులు సాధించిన ఆమెకు, బోటనీలో కేవలం 6 మార్కులు మాత్రమే వచ్చాయి. దాంతో ఆమె ఫెయిల్ అయినట్లు రిజల్ట్స్‌లో చూపించింది. తాను రాసిన పరీక్షపై నమ్మకంతో, ఆందోళన చెందిన విద్యార్థిని రీవాల్యుయేషన్ కోసం దరఖాస్తు చేసుకుంది.

**రీవాల్యుయేషన్ లో షాక్**

రీవాల్యుయేషన్ ఫలితాలు వచ్చాక అందరి నోళ్లు వెళ్లబెట్టే పరిస్థితి ఏర్పడింది. ఎందుకంటే ఆరు మార్కులు వచ్చిన సబ్జెక్టులో కావ్యకు ఏకంగా 60కి 60 మార్కులు వచ్చాయి. అంటే పేపర్ దిద్దిన ఎగ్జామినర్ సరిగ్గానే మార్కులు వేసినప్పటికీ, వాటిని ఆన్‌లైన్ లో ఎంటర్ చేసిన సిబ్బంది నిర్లక్ష్యం కారణంగా 60కి బదులు 6 అని టైప్ చేశారు. ఒక డిజిట్ మిస్ అవ్వడం వల్ల ఆ విద్యార్థిని, కుటుంబం నరకయాతన అనుభవించినట్లు వాపోతున్నారు.

**గతంలోనూ ఇలాంటి ఘటనలు**

ఇలాంటి ఘోరాలు జరగడం ఇదే మొదటిసారి కాదు. గతంలో తెలుగు రాష్ట్రాల్లో ఇలాంటి డేటా ఎంట్రీ లోపాలు, మూల్యాంకన లోపాల వల్ల విద్యార్థులు ప్రాణాలు కోల్పోయిన ఉదంతాలు కూడా ఉన్నాయి. తెలుగు రాష్ట్రాల చరిత్రలోనే అత్యంత పెద్ద ఇంటర్ ఫలితాల వివాదం 2019లో తెలంగాణలో జరిగింది. గ్లోబరీనా అనే ప్రైవేట్ సంస్థ సాఫ్ట్‌వేర్ లోపాల వల్ల వేలాది మంది ప్రతిభావంతులైన విద్యార్థులు ఫెయిల్ అయ్యారు. అందులో ఒక విద్యార్థినికి తెలుగులో '0' మార్కులు వచ్చాయి. పొరపాటు గ్రహించి రీవెరిఫికేషన్ చేయగా ఆమెకు 99 మార్కులు వచ్చాయి. ఇలాంటి సాంకేతిక, మానవ తప్పిదాల వల్ల ఆ సమయంలో దాదాపు 25 మందికి పైగా విద్యార్థులు మనస్తాపంతో ఆత్మహత్యలు చేసుకోవడం తీవ్ర విషాదాన్ని నింపింది.ఏపీ, తెలంగాణల్లో గత కొన్నేళ్లుగా ఓఎంఆర్ షీట్ల స్కానింగ్, బార్ కోడింగ్ లోపాల వల్ల విద్యార్థులు హాజరైనా ఆబ్సెంట్ అని రావడం, ప్రాక్టికల్స్ మార్కులు కలపకపోవడం వంటి వందలాది కేసులు రీ-వెరిఫికేషన్‌లో వెలుగుచూస్తూనే ఉన్నాయి. గత ఏడాది కూడా ఏపీలో రీకౌంటింగ్, రీవెరిఫికేషన్ దరఖాస్తు చేసుకున్న వందలాది మంది విద్యార్థులకు 10 నుంచి 30 మార్కుల వరకు పెరిగాయి. కేవలం టోటలింగ్ లోపం, మార్కుల పోస్టింగ్ లో స్క్రూటినైజర్లు సరిగ్గా వ్యవహరించకపోవడమే దీనికి కారణమంటున్నారు.

**చర్యలు ఏవీ?**

బోటనీలో 60 మార్కులు రావాల్సిన విద్యార్థినికి 6 మార్కులు వేసి ఫెయిల్ చేయడం అనేది కేవలం చిన్న సాంకేతిక పొరపాటని అధికారులు కొట్టిపారేయవచ్చు. కానీ, ఫలితాలు వచ్చిన రోజు నుంచి రీవాల్యుయేషన్ మార్కులు చేతికి వచ్చేంతవరకు ఆ విద్యార్థిని పడే మానసిక క్షోభ, సమాజం నుంచి ఎదుర్కొనే అవమానాలకు బాధ్యులెవరు? అన్నదే ప్రశ్నగా చెబుతున్నారు. ఒకవేళ ఆ విద్యార్థిని గనుక తీవ్ర నిర్ణయం తీసుకుని ఉంటే అప్పుడు పరిస్థితికి ఎవరు బాధ్యత వహిస్తారని నిపుణులు నిలదీస్తున్నారు. పేపర్ కరెక్షన్ చేసిన తర్వాత ఆన్‌లైన్ లోకి మార్కులు ఎక్కించే సమయంలో క్రాస్ చెక్ చేసుకునే డబుల్ ఎంట్రీ లేదా ట్రిపుల్ వెరిఫికేషన్ సిస్టమ్‌ను బోర్డు అధికారులు ఎందుకు పకడ్బందీగా అమలు చేయడం లేదని ప్రశ్నిస్తున్నారు. ఇంటర్మీడియట్ విద్యామండలి ఇటువంటి తీవ్రమైన డేటా ఎంట్రీ లోపాలపై కఠినంగా వ్యవహరించాలని కోరుతున్నారు.

# అప్పుడు సాయిబాబా.. ఇప్పుడు సీబీఎన్: లోకేష్



చంద్రబాబు దూరదృష్టిని కొందరు సందేహిస్తున్నారని.. మరికొందరు సెటైర్లు వేస్తున్నారని మంత్రి నారా లోకేష్ వ్యాఖ్యానించారు. కానీ, వాస్తవానికి విజన్ ఎప్పుడూ.. తొలినాళ్లలో నవ్వుల పాలవుతుందని.. కానీ, దాని ఫలాలు అందుకున్నాక.. విజన్ విలువ తెలుస్తుందని చెప్పారు. దీనికి ఉదాహరణగా పుట్టపర్తి సాయిబాబాను ఆయన పేర్కొన్నారు. ఒకప్పుడు 100 కుటుంబాలు కూడా లేని పుట్టపర్తిలో సాయిబాబా అంతర్జాతీయ విమానాశ్రయం నిర్మించారని తెలిపారు. అప్పట్లో సాయిబాబా విజన్‌ను అందరూ తప్పుబట్టారని.. వృథాగా నిర్మిస్తున్నారని వ్యాఖ్యానించారని లోకేష్ చెప్పారు.కానీ, ఇప్పుడు ఈ విమానాశ్రయం కూడా సరిపోనంతగా ప్రజలు ఇక్కడకు వస్తున్నారని తెలిపారు. బెంగళూరు, అనంతపురం ప్రాంతాలకే కాకుండా.. ఇతర ప్రాంతాలకు కూడా ఈ విమానాశ్రయం ఎంతో కలిసి వస్తోందన్నారు. అదేవిధంగా చంద్రబాబు కూడా దూర దృష్టితో రాయలసీమలో అనేక ప్రాజెక్టులను ప్రారంభించారని చెప్పారు. కియా కార్ల పరిశ్రమను అనంతపురం జిల్లాకు తీసుకువచ్చినప్పుడు కూడా అనేక మంది విమర్శలు చేశారని లోకేష్ చెప్పారు. కానీ, అదే కరువు నేలపై ఏర్పడిన కియా పరిశ్రమ ఇప్పుడు దేశవ్యాప్తంగానే కాకుండా.. ప్రపంచ వ్యాప్తంగా కూడా కార్లను ఉత్పత్తి చేస్తోందని తద్వారా సీమకు, ఏపీకి కూడా పేరు వస్తోందన్నా రు. అప్పట్లో సాయిబాబా విజన్ ఎలా అయితే.. సీమ ప్రాంతాన్ని ప్రపంచం దృష్టి ఆకర్షించేలా చేసిందో ఇప్పుడు చంద్రబాబు విజన్ కూడా అలానే దేశాన్ని, ప్రపంచాన్ని కూడా ఆకర్షించేలా చేస్తుందన్నారు.

ఈ సందర్భంగా ప్రధాని నరేంద్ర మోడీ-రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్-సీఎం చంద్రబాబుల వయసును మంత్రి లోకేష్ ప్రస్తావించారు. వీరింతా ఇంచుమించు 75 ఏళ్ల వయసులోనే ఉన్నారని.. కానీ, వీరి ముందు 25 ఏళ్ల యువకులు కూడా సరిపోరని.. అంత వేగంగా నిర్ణయాలు తీసుకుంటున్నారని కొనియాడారు. అంతే వేగంగా పనులు కూడా చేస్తున్నారని తెలిపారు. రాష్ట్రంలోని డబుల్ ఇంజిన్ బుల్లెట్ ట్రైన్ సర్కార్ వల్లే అన్ని ప్రాంతాలు సమానంగా అభివృద్ధి చెందుతున్నాయని చెప్పారు. త్వరలోనే కర్నూలులో హైకోర్టు బెంచ్‌ను ఏర్పాటు చేయనున్నట్టు వెల్లడించారు.

# పాకిస్తాన్-టర్కీ-సౌదీ-ఖతార్ కూటమి.. భారత్‌కు కొత్త సవాల్?

ప్రపంచ రాజకీయాలు వేగంగా మారుతున్న వేళ భారత్‌కు మరో కొత్త భద్రతా సవాల్ ఎదురయ్యే అవకాశాలపై చర్చ మొదలైంది. ఇప్పటికే వ్యూహాత్మకంగా దగ్గరగా ఉన్న పాకిస్తాన్, టర్కీ, ఖతార్, సౌదీ అరేబియా దేశాలు ఒక రక్షణ కూటమిగా మారే అవకాశాలపై అంతర్జాతీయ వర్గాల్లో ఊహాగానాలు వినిపిస్తున్నాయి. ఈ కూటమి రూపుదిద్దుకుంటే దక్షిణాసియా మధ్యప్రాచ్య భద్రతా సమీకరణాల్లో పెద్ద మార్పులు చోటుచేసుకునే అవకాశముందని విశ్లేషకులు భావిస్తున్నారు.

ఈ ప్రతిపాదిత కూటమిలో పాకిస్తాన్‌కు అణ్వాయుధ సామర్థ్యం ప్రధాన బలం. ఇప్పటికే అణుశక్తి దేశంగా గుర్తింపు పొందిన పాకిస్తాన్, సైనిక రంగంలో చైనాతో కూడా సన్నిహిత సంబంధాలు కొనసాగిస్తోంది. మరోవైపు టర్కీ అత్యాధునిక డ్రోన్లు, యుద్ధ సాంకేతికత, రక్షణ పరికరాల తయారీలో ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందుతోంది. బైరాక్తార్ వంటి డ్రోన్లు ఇప్పటికే పలు యుద్ధాల్లో తమ సామర్థ్యాన్ని నిరూపించాయి. సౌదీ అరేబియా, ఖతార్‌ల వద్ద అపార ఆర్థిక వనరులు ఉండటం ఈ కూటమికి మరో ప్రధాన బలం అవుతుంది. భారీ ఆయుధాల కొనుగోళ్లు, రక్షణ మౌలిక సదుపాయాల అభివృద్ధి, సైనిక పెట్టుబడులకు ఈ దేశాలు ఆర్థికంగా వెన్నుదన్నుగా నిలిచే అవకాశం ఉంది. ముఖ్యంగా ఇంధన సంపద ఆధారంగా ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో ప్రభావం చూపగల సామర్థ్యం ఈ దేశాల వద్ద ఉంది. ఈ కూటమి "ఒక దేశంపై దాడి అంటే అన్ని దేశాలపై దాడి" అనే సూత్రంతో పనిచేస్తే అది నాటో తరహా భద్రతా ఒప్పందంగా మారే అవకాశం ఉందని అంతర్జాతీయ పరిశీలకులు చెబుతున్నారు. అలా జరిగితే భారత్‌కు వ్యూహాత్మక ఒత్తిడి పెరగొచ్చు. ముఖ్యంగా కాశ్మీర్ అంశం, హిందూ మహాసముద్ర భద్రత,



పశ్చిమాసియా దౌత్య సంబంధాలపై ప్రభావం పడే అవకాశం ఉందని భావిస్తున్నారు. అయితే ఈ కూటమి నిజంగా కార్యరూపం దాల్చుతుందా? అన్నది ఇంకా స్పష్టత లేని అంశమే. ఎందుకంటే ఈ దేశాల మధ్య కూడా పలు రాజకీయ, వ్యూహాత్మక భేదాభిప్రాయాలు ఉన్నాయి. సౌదీ అరేబియా-టర్కీ సంబంధాలు గతంలో ఉద్రిక్తంగా మారిన సందర్భాలు ఉన్నాయి. అలాగే ఖతార్‌కు గల ప్రత్యేక విదేశాంగ విధానం కూడా భిన్నంగా ఉంటుంది.

ఇదిలా ఉంటే భారత్ ఇప్పటికే అమెరికా, ఫ్రాన్స్, ఇజ్రాయెల్ వంటి దేశాలతో రక్షణ సంబంధాలను బలోపేతం చేస్తోంది. అలాగే క్వాడ్ వంటి వేదికల ద్వారా ఇండో-పసిఫిక్ ప్రాంతంలో తన ప్రభావాన్ని పెంచుతోంది. కాబట్టి కొత్త కూటముల ఏర్పాట్లను భారత్ కూడా వ్యూహాత్మకంగా పరిశీలించే అవకాశం ఉంది.ప్రస్తుతం ఈ అంశం అధికారిక స్థాయిలో నిర్ధారించబడకపోయినా, భవిష్యత్ జియోపాలిటిక్స్‌లో ఇది కీలక చర్చగా మారుతోంది.

# యుద్ధ ఉద్రిక్తతల మధ్య భారత్ ఎగుమతుల జోరు..



ప్రపంచం మరోసారి యుద్ధ మేఘాల నీడన చిక్కుకుంది. పశ్చిమాసియాలో ఇరాన్-అమెరికా మధ్య నెలకొన్న తీవ్ర ఉద్రిక్తతలు అంతర్జాతీయ సరఫరా గొలుసులను చిన్నాభిన్నం చేస్తున్నాయి. సముద్ర మార్గాల్లో భద్రతా లేమి, ఆకాశాన్ని తాకుతున్న ఇంధన ధరలు, సరుకు రవాణా నౌకల మళ్లింపు వంటి ప్రతికూలతలు ప్రపంచ దేశాల ఆర్థిక వ్యవస్థలను కుదిపేస్తుంటే భారత్ మాత్రం వీటన్నింటినీ తట్టుకుని సరికొత్త రికార్డులను సృష్టిస్తోంది. 2026 ఏప్రిల్ నెలకు సంబంధించిన వాణిజ్య గణాంకాలు భారత ఆర్థిక వ్యవస్థ పటిష్టతను ప్రపంచానికి చాటిచెప్పాయి.

**రికార్డు స్థాయి వృద్ధి.. గణాంకాల విశ్లేషణ**

తాజా అధికారిక సమాచారం ప్రకారం.. ఏప్రిల్ నెలలో భారత మొత్తం ఎగుమతులు వస్తువులు, సేవలు కలిపి గతేడాది ఇదే సమయంతో పోలిస్తే 13.6 శాతం వృద్ధిని నమోదు చేసి.. 80.8 బిలియన్ డాలర్ల అసాధారణ మైలురాయిని చేరుకున్నాయి. వస్తువుల ఎగుమతులు 43.56 బిలియన్ డాలర్లు కాగా... సేవల ఎగుమతులు.. 37.2 బిలియన్ డాలర్లుగా ఉంది. ముఖ్యంగా ఐటీ రంగానికి తోడు ఫార్మాస్యూటికల్స్, ఇంజినీరింగ్ వస్తువులు, రసాయనాలు, వ్యవసాయ ఉత్పత్తుల రంగాల్లో నమోదైన రెండంకెల వృద్ధి భారత్‌ను గ్లోబల్ ట్రేడ్ మ్యాప్‌లో అగ్రస్థానంలో నిలిపింది.

**భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు.. భారత్‌కు సానుకూలత**

పశ్చిమాసియాలో యుద్ధ వాతావరణం వల్ల హోర్ముజ్ జలసంధి వంటి కీలక జలమార్గాలు ప్రమాదంలో పడ్డాయి. అయితే ఈ అనిశ్చితిని భారత్ తన వ్యూహాత్మక దౌత్యం, పటిష్టమైన ఉత్పత్తి సామర్థ్యంతో అధిగమించింది. గల్ఫ్ ప్రాంతంలో ఉద్రిక్తతల కారణంగా అంతర్జాతీయ కొనుగోలుదారులు ప్రత్యామ్నాయ సరఫరాదారుల కోసం వెతుకుతున్న తరుణంలో భారత్ అత్యంత నమ్మదగిన భాగస్వామిగా అవతరించింది.

యూరప్, అమెరికా, ఆఫ్రికా, ఆగ్నేయ ఆసియా దేశాల నుంచి భారత ఉత్పత్తులకు డిమాండ్ విపరీతంగా పెరిగింది. సరఫరాలో జాప్యం జరగకుండా ప్రభుత్వం తీసుకున్న ముందస్తు చర్యలు, నౌకల భద్రతకు కల్పించిన భరోసా ఈ విజయానికి మూలస్తంభాలుగా నిలిచాయి.

**దిగుమతుల తీరు తెన్నులు**

ఎగుమతులతో పాటు దిగుమతులు కూడా పెరిగాయి. గతేడాది ఏప్రిల్‌లో 82.3 బిలియన్ డాలర్లుగా ఉన్న దిగుమతులు ఈసారి 88.6 బిలియన్ డాలర్లకు చేరాయి. దీనికి ప్రధాన కారణం అంతర్జాతీయ మార్కెట్లో పెరిగిన ముడి చమురు ధరలు. యుద్ధ భయం వల్ల చమురు నిల్వలను పెంచుకోవడం, పారిశ్రామిక అవసరాల కోసం బంగారం, ఎలక్ట్రానిక్ విడిభాగాలు, ముడిసరుకుల దిగుమతి పెరగడం వాణిజ్య లోటుపై స్వల్ప ప్రభావాన్ని చూపింది. అయినప్పటికీ ఎగుమతులలోని జోరు ఈ ఒత్తిడిని సమర్థవంతంగా బ్యాలెన్స్ చేస్తోంది.

**ప్రభుత్వ విధానాల సత్ఫలితాలు**

భారత వాణిజ్య రంగం ఇంతటి స్థిరత్వాన్ని ప్రదర్శించడానికి కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న విప్లవాత్మక పథకాలే కారణమని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. మేక్ ఇన్ ఇండియాతో స్థానిక ఉత్పత్తిని పెంచి, విదేశీ దిగుమతులపై ఆధారపడటాన్ని తగ్గించింది. ఉత్పత్తి ఆధారిత ప్రోత్సాహకాల ద్వారా ఎలక్ట్రానిక్స్, ఫార్మా రంగాల్లో భారత్ గ్లోబల్ హబ్‌గా మారింది. వ్యూహాత్మక వాణిజ్య ఒప్పందాలు వల్ల వివిధ దేశాలతో కుదుర్చుకున్న ద్వైపాక్షిక ఒప్పందాలు ఎగుమతులకు సులభతర మార్గాలను ఏర్పరిచాయి.

**విశ్వగురువు దిశగా అడుగులు**

ప్రపంచం ఆర్థిక మాంద్యం, యుద్ధ భయాల మధ్య కొట్టుమిట్టాడుతున్న వేళ భారత్ సాధించిన ఈ 80.8 బిలియన్ డాలర్ల వాణిజ్యం సామాన్యమైన విషయం కాదు. ఇది కేవలం అంకెలకు పరిమితమైన విజయం కాదు.. భారత పారిశ్రామిక శక్తికి, సేవల రంగం యొక్క నైపుణ్యానికి, పటిష్టమైన నాయకత్వానికి నిదర్శనం. రాబోయే నెలల్లో కూడా ఇదే జోరు కొనసాగితే ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో భారత్ ప్రపంచ వాణిజ్యంలో తన సరికొత్త చరిత్రను లిఖించడం ఖాయంగా కనిపిస్తోంది.

# రూ.40 వేల కోట్ల ఒమన్-భారత్ గ్యాస్ పైప్‌లైన్‌కు గ్రీన్ సిగ్నల్!



అంతర్జాతీయ భౌగోళిక రాజకీయాల్లో అనిశ్చితి, గల్ఫ్ ప్రాంతంలో పెరుగుతున్న ఉద్రిక్తతల మధ్య భారత్ తన ఇంధన అవసరాలను తీర్చుకునేందుకు అత్యంత సాహసోపేతమైన అడుగు వేస్తోంది. పశ్చిమాసియా దేశాల నుంచి సహజ వాయువును నేరుగా భారత్‌కు చేరవేసేందుకు ఉద్దేశించిన "మిడిల్ ఈస్ట్-ఇండియా డీప్ వాటర్ పైప్‌లైన్" ప్రాజెక్టును పట్టాలెక్కించేందుకు కేంద్ర ప్రభుత్వం సిద్ధమవుతోంది. సుమారు రూ. 40,000 కోట్ల భారీ వ్యయంతో చేపట్టనున్న ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్, దేశ ఇంధన ముఖచిత్రాన్ని సమూలంగా మార్చివేసే "గేమ్ చేంజర్"గా అభివర్ణించబడుతోంది.

**సాంకేతిక అద్భుతం.. సముద్ర గర్భంలో 2,000 కి.మీ ప్రయాణం**

ఈ ప్రాజెక్ట్ కేవలం ఒక పైప్‌లైన్ మాత్రమే కాదు.. ఇది ప్రపంచ ఇంజనీరింగ్ రంగంలోనే ఒక విస్మయం. ఒమన్ తీరం నుంచి గుజరాత్‌లోని ముంద్రా లేదా పోర్‌బందర్ తీరాన్ని అనుసంధానించే ఈ పైప్‌లైన్ పొడవు సుమారు 2,000 కిలోమీటర్లు. అరేబియా సముద్రం అడుగున దాదాపు 3,450 మీటర్ల లోతులో దీనిని నిర్మించనున్నారు. ఇంతటి లోతైన సముద్ర గర్భంలో పైప్‌లైన్ నిర్మించడం ప్రపంచంలోనే మొదటిసారి కానుంది. ఈ మార్గం ద్వారా ప్రతిరోజూ 31 మిలియన్ మెట్రిక్ స్టాండర్డ్ క్యూబిక్ మీటర్ల సహజ వాయువును భారత్‌కు తరలించాలని లక్ష్యంగా పెట్టుకున్నారు.

**హోర్ముజ్ చిక్కుముడికి శాశ్వత పరిష్కారం**

ప్రస్తుతం భారత్ దిగుమతి చేసుకుంటున్న సహజ వాయువులో సింహభాగం హోర్ముజ్ జలసంధి ద్వారానే వస్తోంది. అయితే ఇరాన్-ఇజ్రాయెల్ ఘర్షణలు గల్ఫ్ దేశాల మధ్య నెలకొన్న ఉద్రిక్త పరిస్థితుల వల్ల ఈ మార్గం ఎప్పుడూ ప్రమాదపు అంచునే ఉంటోంది. ఈ అనిశ్చితి వల్ల అంతర్జాతీయ మార్కెట్‌లో గ్యాస్ ధరలు అమాంతం పెరిగి, భారత ఆర్థిక వ్యవస్థపై భారం పడుతోంది. సాధారణంగా 10 డాలర్లు ఉండే యూనిట్ ధర, యుద్ధ మేఘాల వల్ల 25 డాలర్ల వరకు చేరుతోంది. ఈ అండర్ వాటర్ పైప్‌లైన్ పూర్తయితే హోర్ముజ్ జలసంధితో సంబంధం లేకుండా నేరుగా గ్యాస్ దిగుమతి చేసుకోవచ్చు. ఇది రవాణా ఖర్చులను తగ్గించడమే కాకుండా, సరఫరాలో స్థిరత్వాన్ని కలిగిస్తుంది.

**చైనాకు ధీటుగా.. ఇంధన నిల్వల వేటలో భారత్**

ప్రపంచ దేశాలతో పోటీ పడుతున్న తరుణంలో ఇంధన భద్రతలో చైనా సాధించిన ప్రగతి భారత్‌కు ఒక సవాలుగా మారింది. రష్యా, మధ్య ఆసియా దేశాల నుంచి భూమార్గం ద్వారా పైప్‌లైన్లను నిర్మించుకున్న చైనా 2026 నాటికి 80 బిలియన్ క్యూబిక్ మీటర్ల గ్యాస్ నిల్వ సామర్థ్యాన్ని అందుకోనుంది. ప్రస్తుతం భారత్ వద్ద కేవలం 10-12 రోజులకు సరిపడా నిల్వలు మాత్రమే ఉండటం ఆందోళనకరం. ఈ నేపథ్యంలో గెయిల్ , ఐఓసీ వంటి ప్రభుత్వ రంగ సంస్థలను రంగంలోకి దింపిన కేంద్ర పెట్రోలియం శాఖ, త్వరితగతిన సాంకేతిక, ఆర్థిక నివేదికలను సిద్ధం చేయాలని ఆదేశించింది.

**భవిష్యత్తు అవసరాలకు భరోసా**

గల్ఫ్ రీజియన్‌లో దాదాపు 2,500 ట్రిలియన్ క్యూబిక్ అడుగుల భారీ సహజ వాయువు నిల్వలు ఉన్నాయి. ఈ పైప్‌లైన్ కేవలం ఒమన్‌కే పరిమితం కాకుండా, భవిష్యత్తులో యూఏఈ, సౌదీ అరేబియా, కతార్ , ఇరాన్ వంటి గ్యాస్ సంపన్న దేశాలతో

కూడా అనుసంధానించబడే అవకాశం ఉంది. ఈ అండర్ వాటర్ పైప్‌లైన్ నిర్మాణం పూర్తి కావడానికి 5 నుండి 7 ఏళ్ల సమయం పట్టవచ్చు. ఇది పూర్తయితే భారత్ ఇంధన రంగంలో తన పరాయి దేశాలపై ఆధారపడటాన్ని తగ్గించుకోవడమే కాకుండా గ్లోబల్ ఎనర్జీ పాలిటిక్స్‌లో కీలక శక్తిగా అవతరిస్తుంది. పర్యావరణ హితమైన సహజ వాయువు వినియోగాన్ని పెంచి, 2070 నాటికి నెట్-జీరో ఉద్గారాల లక్ష్యాన్ని చేరుకోవడంలో ఈ ప్రాజెక్ట్ వెన్నెముకగా నిలవనుంది.

# పెట్రోల్, డీజిల్ ధరల్లో స్వల్ప మార్పులు

అంతర్జాతీయ ఉద్రిక్తతల ప్రభావం దేశీయ ఇంధన ధరల పై పడింది. అంతర్జాతీయ మార్కెట్‌లో ముడిచమురు ధరలు భారీగా పెరగడంతో దేశీయ చమురు మార్కెటింగ్ కంపెనీలు పెట్రోల్ పై రూ.3.39 పైసలు, డీజిల్ పై రూ.3.26 పైసలు చొప్పున పెంచుతూ నిర్ణయం తీసుకున్నాయి. దీంతో తెలుగు రాష్ట్రాల్లోని ప్రధాన నగరాల్లో పెట్రోల్ డీజిల్ ధరల్లో స్వల్ప మార్పులు కనిపిస్తున్నాయి. హైదరాబాద్‌లో ఈరోజు పెట్రోల్ ధర లీటరుకు రూ.110.89గా ఉంది, ఇది నిన్నటి రూ.107.50 ధరతో పోలిస్తే స్వల్ప పెరుగుదలను సూచిస్తుంది. గత 10 రోజులుగా, ధరలు రూ.107.46 నుంచి రూ.110.89 మధ్య హెచ్చుతగ్గులకు లోనవుతున్నాయి. ఈ క్రమంలో నేడు(శుక్రవారం) తెలుగు రాష్ట్రాల్లోని ప్రధాన నగరాల్లో పెట్రోల్ డీజిల్ ధరలు ఎలా ఉన్నాయో ఇప్పుడు తెలుసుకుందాం.

**మే 15వ తేదీన పెట్రోల్ డీజిల్ ధరలు..**

హైదరాబాద్
లీటర్ పెట్రోల్ ధర: రూ.110.89
లీటర్ డీజిల్ ధర రూ. 98.96

**వరంగల్**
లీటర్ పెట్రోల్ ధర: రూ.110.53
లీటర్ డీజిల్ ధర రూ.98.65

**విశాఖపట్నం**



లీటర్ పెట్రోల్ ధర: రూ.111.74
లీటర్ డీజిల్ ధర రూ. 99.47

**విజయవాడ**

లీటర్ పెట్రోల్ ధర: రూ.113.03
లీటర్ డీజిల్ ధర రూ. 100.71

## తెలుగు రాష్ట్రాల్లో గ్యాస్ సిలిండర్ ధరలు



అంతర్జాతీయ ఉద్రిక్తతల(ఇరాన్-ఇజ్రాయెల్ వివాదం) కారణంగా చమురు మార్కెటింగ్ కంపెనీలు దేశీయ వంట గ్యాస్(ఎల్పీజీ) సిలిండర్ ధరలను పెంచిన విషయం తెలిసిందే. గత నెలలో ఇంట్లో ఉపయోగించే సాధారణ వంట గ్యాస్ సిలిండర్ ధర రూ. 60 పెరిగింది. ఈ పెంపుతో హైదరాబాద్‌లో 14.2 కిలోల సిలిండర్ ధర సుమారు రూ. 965కు చేరుకుంది. ఇప్పటికీ నగరంలో గ్యాస్ సిలిండర్ ధరల్లో ఎలాంటి మార్పు లేదు. కానీ, ఈ నెల(మే) ఒకటో తేదీన చమురు కంపెనీల వాణిజ్య అవసరాల కోసం వినియోగించే 19 కేజీల కమర్షియల్ గ్యాస్ సిలిండర్ ధరలు పెంచుతూ నిర్ణయం తీసుకున్నాయి. దీంతో హైదరాబాద్‌లో కమర్షియల్ సిలిండర్ ధర రూ.3,069కు చేరుకుంది. ఈ రోజు(మే 15) తెలుగు రాష్ట్రాల్లోని ప్రధాన నగరాల్లో గ్యాస్ సిలిండర్ ధరలు ఏ విధంగా ఉన్నాయో చూద్దాం.

**మే 15వ తేదీన గ్యాస్ సిలిండర్ ధరలు**

హైదరాబాద్: రూ.965.00
వరంగల్: రూ. 984.00
విశాఖపట్నం: రూ. 921.00
విజయవాడ: రూ. 937.50
గుంటూరు: రూ. 937.50

## ఐఫోన్ 18 ధర లీక్: శాంసంగ్ ని ఆపిల్ ఫాలో అవుతోందా ? ధరల విషయంలో కీలక మార్పులు..

ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న ఆపిల్ ఫ్లాగ్‌షిప్ ఫోన్ ఐఫోన్ 18 ప్రో మ్యాక్స్ 2026 సెప్టెంబర్‌లో విడుదల చేసే అవకాశం ఉంది. అయితే ఈసారి ధరల విషయంలో ఆపిల్ ఒక కొత్త ప్లాన్‌తో వస్తున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే శాంసంగ్ గెలాక్సీ ఎస్26 సిరీస్ కోసం వాడిన ఫార్ములానే ఆపిల్ కూడా వాడబోతోందని వార్తలు వస్తున్నాయి.

**ప్రో మ్యాక్స్ ధర**

సాధారణంగా కొత్త మోడల్ రాగానే ధరలు పెరుగుతాయని అందరూ అనుకుంటారు. కానీ, ఐఫోన్ 18 ప్రో మ్యాక్స్ ధరను పెంచకుండా, పాత ధరకే అందుబాటులో ఉంచాలని ఆపిల్ భావిస్తోంది. ప్రీమియం ఫోన్లు కొనేవారు కెమెరా, బ్యాటరీ, ఏఐ (ఏఐ) ఫీచర్ల కోసం ఎంతైనా ఖర్చు చేస్తారు. వారిని ఆకర్షించడానికి ధరను స్థిరంగా ఉంచడం ఆపిల్ ప్లాన్.

**శాంసంగ్ రూట్లోనే ఆపిల్**

ఈ ఏడాది ప్రారంభంలో శాంసంగ్ కూడా ఇదే పనిచేసింది. గెలాక్సీ ఎస్26 అల్ట్రా ధరను పెంచకుండా అలాగే ఉంచి, తక్కువ మోడళ్లయిన గెలాక్సీ ఎస్26, ఎస్26 ప్లస్ ధరలను మాత్రమే పెంచింది. ఇప్పుడు ఆపిల్ కూడా అదే ఫార్ములా పాటిస్తూ, టాప్ మోడల్ ధరను అలాగే ఉంచి, మిగిలిన మోడళ్ల ధరలు పెంచే అవకాశం ఉంది.

**ఐఫోన్లు కాస్ట్లీ కానున్నాయా**

ప్రో మ్యాక్స్ ధర పెరగకపోయినా, సామాన్యులు కొనే ఐఫోన్ 18, ఐఫోన్ 18 ఎయిర్ వంటి మోడళ్ల ధరలు పెరిగే అవకాశం ఉంది. ఫోన్ తయారీ ఖర్చులు పెరగడంతో, ఆ భారాన్ని ఆపిల్ ఈ తక్కువ ధర ఫోన్లపై వేయాలని చూస్తోంది. దీనివల్ల 2027 నాటికి బేసిక్ ఐఫోన్ మోడల్స్ కూడా ఇంతకుముందు కంటే ఖరీదైనవిగా మారొచ్చు.

**ఎందుకీ ప్లాన్**

ఆపిల్ కంపెనీకి అత్యంత ఎక్కువ లాభాలను తెచ్చిపెట్టేది ప్రో మ్యాక్స్ మోడలే. అందుకే ఆ ఫోన్ ధరను పెంచి కస్టమర్లను దూరం చేసుకోకుండా, ఇతర మోడళ్ల ధరల అడ్జస్ట్ ద్వారా లాభాలను కాపాడుకోవాలని ఆపిల్ చూస్తోంది. అయితే ఇవి ప్రస్తుత సమాచారం ఆధారంగా అంచనాలు మాత్రమే. 2026 సెప్టెంబర్‌లో ఆపిల్ కొత్త ఐఫోన్ మోడల్ విడుదలయ్యే సమయానికి కంపెనీ నిర్ణయాల్లో మార్పులు ఉండవచ్చు.

## సామాన్యుడి జేబుకు చిల్లు.. భారీగా పెరిగిన పెట్రోల్, డీజిల్ ధరలు



పశ్చిమాసియా దేశాల్లో నెలకొన్న యుద్ధ ఉద్రిక్తతలు అంతర్జాతీయ మార్కెట్‌ను అతలాకుతలం చేస్తున్నాయి. ఈ భౌగోళిక రాజకీయ పరిణామాల ప్రభావం తాజాగా దేశీయ ఇంధన ధరలపై పడింది. గత కొంతకాలంగా స్థిరంగా ఉన్న పెట్రోల్, డీజిల్ ధరలను చమురు కంపెనీలు సవరించాయి. అంతర్జాతీయ మార్కెట్‌లో ముడిచమురు ధరలు భారీగా పెరగడంతో, దేశీయ చమురు మార్కెటింగ్ కంపెనీలు పెట్రోల్‌పై రూ.3.42 పైసలు, డీజిల్‌పై రూ.3.26 పైసలు చొప్పున పెంచుతూ నిర్ణయం తీసుకున్నారు.తాజా పరిణామంతో హైదరాబాద్ లీటర్ పెట్రోల్ ధర రూ.110.88కు, డీజిల్ ధర రూ.98.96కి చేరింది. ఇక ఆంధ్రప్రదేశ్‌లోని విశాఖపట్నంలో లీటర్ పెట్రోల్ ధర రూ.111.63, డీజిల్ రూ.96.36గా, విజయవాడాలో లీటర్ పెట్రోల్ ధర రూ.113.53, డీజిల్ రూ.101.17గా ఉంది. అయితే, పశ్చిమాసియాలో ఉద్రిక్త పరిస్థితుల వల్ల సరఫరా గొలుసు దెబ్బతినవచ్చనే ఆందోళనల మధ్య అంతర్జాతీయ మార్కెట్‌లో క్రూడ్ ఆయిల్ ధరలు బ్యారెల్‌కు భారీగా పెరిగాయి. ఈ అదనపు భారాన్ని తగ్గించుకోవడానికి చమురు సంస్థలు ఈ ధరల పెంపును వినియోగదారులకు మోపక తప్పలేదని విశ్లేషకులు భావిస్తున్నారు.

**సామాన్యులపై తీరని భారం..**

ఇప్పటికే నిత్యావసర ధరలతో ఇబ్బంది పడుతున్న సామాన్యులకు, తాజా ఇంధన ధరల పెంపు అదనపు భారంగా మారనుంది.

రవాణా ఖర్చులు పెరగడం వల్ల కూరగాయలు, ఇతర నిత్యావసర వస్తువుల ధరలు కూడా పెరిగే అవకాశం ఉందని ఆర్థిక నిపుణులు హెచ్చరిస్తున్నారు. పెరిగిన ధరలు నేడు ఉదయం 6 గంటల నుంచే దేశవ్యాప్తంగా అన్ని ప్రధాన నగరాల్లో తక్షణమే అమల్లోకి వచ్చేశాయి. స్థానిక పన్నులు (వ్యాట్) ఆధారంగా ఒక్కో రాష్ట్రంలో ఈ ధరల మార్పు స్వల్పంగా మారే అవకాశం ఉంది.

## గౌతమ్ అదానీకి బిగ్ రిలీఫ్



దేశీయ బిలియనీర్ గౌతమ్ అదానీపై అమెరికాలో నమోదైన మోసం ఆరోపణల కేసులు త్వరలో ముగిసే అవకాశమున్నట్లు సమాచారం వెలుగులోకి వచ్చింది. ఇదే నిజమైతే అదానీ గ్రూప్‌నకు అతిపెద్ద ఊరట కానుంది. అమెరికా న్యాయ శాఖ ఈ వారంలో క్రిమినల్ ఆరోపణలను ఉపసంహరించుకునే అవకాశముందని సంబంధిత వర్గాలు చెప్పినట్టు బ్లూమ్‌బర్గ్ తన కథనంలో పేర్కొంది. ఇదే సమయంలో, యూఎస్ సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ కమిషన్ (ఎస్ఈసీ) దాఖలు చేసిన సివిల్ మోసం కేసును కూడా పరిష్కరించే దిశగా చర్చలు జరుగుతున్నట్లు సమాచారం. అమెరికాలో గౌతమ్ అదానీపై 2024, నవంబర్‌లో అభియోగాలు నమోదయ్యాయి. అదానీ సంస్థ, దాని అనుబంధ కంపెనీలు సౌర విద్యుత్ ప్రాజెక్టుల కాంట్రాక్టులు పొందడానికి భారత ప్రభుత్వ అధికారులకు సుమారు 265 మిలియన్ డాలర్లు లంచాలు ఆఫర్ చేసినట్లు ప్రాసిక్యూటర్లు ఆరోపించారు. ఆ విషయాన్ని అమెరికన్ పెట్టుబడిదారుల నుంచి దాచిపెట్టారని అధికారులు ఆరోపించారు. అయితే అదానీ గ్రూప్ ఈ ఆరోపణలను మొదటి నుంచి ఖండిస్తూ వస్తోంది. అదానీ, ఇతర నిందితులు అమెరికాలో లేకపోవడంతో ఈ కేసు విచారణ పెద్దగా ముందుకు సాగలేదు.

గత రెండేళ్లుగా వివాదాలు, విచారణల కారణంగా గ్లోబల్ ఇన్వెస్టర్లలో విశ్వాసం కోల్పోయిన అదానీ గ్రూప్‌నకు ఈ పరిణామం సహాయపడవచ్చు. ముఖ్యంగా విదేశీ పెట్టుబడులను సేకరించడం, అంతర్జాతీయ బాండ్ మార్కెట్లలోకి తిరిగి రావడం, భారీ మౌలిక వసతుల ప్రాజెక్టులకు నిధులు సమీకరించడం వంటి అంశాల్లో అదానీ సంస్థకు ఇది కీలక మలుపు కావొచ్చు. అయితే, ఈ పరిణామం పూర్తిగా అదానీకి 'క్లీన్ చిట్' లభించిందనే అర్థం కాదని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ఎస్ఈసీ తరఫున జరిమానా లేదా ఇతర షరతులతో కూడిన సెటిల్‌మెంట్ జరగవచ్చని విశ్లేషకులు భావిస్తున్నారు. అయినప్పటికీ, క్రిమినల్ కేసులు వెనక్కి తీసుకుంటే అదానీ గ్రూప్‌పై ఉన్న అంతర్జాతీయ ఒత్తిడి తగ్గనుంది.

## అలాంటి పరిస్థితుల్లో ఆడలేను: వన్డే రిటైర్మెంట్‌పై కోహ్లీ సంచలన వ్యాఖ్యలు




బెంగళూర్: ఇప్పటికే టెస్ట్, టీ20 ఫార్మాట్?కు గుడ్ బై చెప్పిన భారత స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ కేవలం వన్డేలు మాత్రమే ఆడుతోన్న విషయం తెలిసిందే. ఈ క్రమంలో వన్డే రిటైర్మెంట్, 2027 వన్డే వరల్డ్ కప్?లో ఆడటంపై కోహ్లీ సంచలన వ్యాఖ్యలు చేశారు. తాను జట్టులో కొనసాగాలంటే పరస్పర గౌరవం ఉండాలని.. అంతేకానీ ప్రతిసారీ నా సత్తా నిరూపించుకోవాల్సి వస్తే అలాంటి పరిస్థితుల్లో తాను ఉండలేనని పరోక్షంగా బీసీసీఐకి తేల్చిచెప్పారు. తనకు ఆటపై ఎంతో నిబద్ధత, గౌరవం ఉందని.. ఆట కోసం తాను ఏమైనా చేస్తానని.. ఇదే సమయంలో అవతలి వైపు నుంచి కూడా తనకు గౌరవం ఇవ్వాలని.. అలాకాకుండా జట్టులో స్థానం కోసం పదే పదే నా సామర్థ్యాన్ని నిరూపించుకోవాలనే పరిస్థితులను తాను కోరువడం లేదని.. అలాంటి పరిస్థితుల్లో ఆడటం తనకు ఆసక్తి లేదని స్పష్టం చేశారు. రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు (RCB) పాడ్‌కాస్ట్‌లో స్పోర్ట్స్ ప్రెజెంటర్ మయంతి లాంగర్‌తో కోహ్లీ మాట్లాడుతూ వన్డే రిటైర్మెంట్, 2027 వన్డే వరల్డ్ కప్?లో ఆడటం గురించి కీలక వ్యాఖ్యలు చేశారు. "నా ఆలోచన విధానం చాలా స్పష్టం. నా అవసరం ఉందనుకుంటే జట్టులో భాగస్వామ్యం అవుతా. తాను జట్టులో కొనసాగాలంటే పరస్పర గౌరవం ఉండాలి. ప్రతిసారీ నా సామర్థ్యం నిరూపించుకోవాల్సి వస్తే అలాంటి పరిస్థితుల్లో తాను ఉండలేను. ఎందుకంటే నా సన్నాహాల పట్ల నిజాయితీగా ఉన్నాను. ఆటను ఎదుర్కొనే విధానంలో నిజాయితీగా ఉంటా. ఏకాగ్రతతో కష్టపడతా. నా క్రికెట్ కెరీర్‌లో నాకు లభించిన ప్రతిదానికీ నేను దేవునికి రుణపడి ఉంటా. నేను ఆడటానికి వచ్చినప్పుడు ఏకాగ్రతతో ఆడతా. భారత క్రికెట్ పట్ల తన నిబద్ధత ఎన్నడూ మారలేదు. ఇన్నేళ్లుగా తన కెరీర్‌ను తీర్చిదిద్దిన అదే క్రమశిక్షణ, తీవ్రతతో తాను సన్నద్ధమవుతూనే ఉన్నాను" అని కీలక వ్యాఖ్యలు చేశారు కోహ్లీ. తాను ఫిట్ నెస్ విషయంలో ఇప్పటికీ కాంప్రమైజ్ అవ్వనని.. ఒక వన్డే మ్యాచ్‌లో 40 ఓవర్ల పాటు బౌండరీ చుట్టు పరిగెత్తామన్న పరిగెత్తుతానని.. దానికి తగినట్టుగానే సిద్ధమవుతానని తెలిపారు. 50 ఓవర్ల పాటు ప్రతి బంతిని నా కెరీర్‌లో ఆడబోయే చివరి బంతిగా భావించి ఆడతాననే చెప్పుకొచ్చారు. జట్టు కోసం నాతో సాధ్యమైనదంతా చేస్తానన్నారు. జట్టు కోసం ఇంత అంకితభావంతో పని చేసినప్పటికీ జట్టులో స్థానం కోసం పదే పదే నా సామర్థ్యాన్ని నిరూపించుకోవాల్సి వస్తే అలాంటి పరిస్థితుల్లో ఆడటం తనకు ఇష్టం లేదన్నారు. 2027 వన్డే వరల్డ్ కప్ ఆడాలనుకుంటున్నానని.. అందుకు తగ్గట్లుగా సన్నద్ధమవుతున్నాని తెలిపారు. భారత్ తరఫున ప్రపంచ కప్ ఆడటం అద్భుతమని అన్నారు. కోహ్లీ వ్యాఖ్యలను నిశితంగా పరిశీలిస్తే అతడికి బీసీసీఐతో గ్యాప్ ఉన్న మాట వాస్తవమేనని అంటున్నారు క్రీడా విశ్లేషకులు.

## ఆల్ టైమ్ కనిష్టానికి రూపాయి పతనం




అమెరికన్ డాలర్ తో పోలిస్తే.. రూపాయి విలువ మరింత పతనమైంది. శుక్రవారం మధ్యాహ్నం ఇన్ ట్రా డే లో గతంలో ఎన్నడూ లేని రీతిలో.. రూపాయి విలువ జీవితకాల కనిష్ఠానికి చేరుకోవడం గమనార్హం. ఈ పరిణామం భారత్ బాహ్య రంగానికి సవాళ్లను మరింత పెంచుతోంది. యూఎస్ డాలర్ తో పోలిస్తే.. రూపాయి విలువ 0.3 శాతం క్షీణించి 96.07 వద్దకు పడిపోయింది. గత సెషన్లో రూపాయి విలువ 95.9575 కనిష్టానికి చేరుగా.. తాజాగా మరింత పతనమై కొత్త రికార్డును నమోదు చేసింది. గ్లోబల్ మార్కెట్లో నెలకొన్న ఒత్తిడుల కారణంగా రూపాయి మారకం విలువ వరుసగా పతనమవ్వడం.. ఆర్థిక వర్గాల్లో ఆందోళనను పెంచుతోంది. రూపాయి విలువ పతనమవ్వడానికి కారణం.. చమురు దిగుమతులు పెరగడమేనని నిపుణులు చెబుతున్నారు. భారత్ తన అవసరాలకు కావలసిన చమురులో 80 శాతంకంటే ఎక్కువ దిగుమతి చేసుకుంటోందని, దీంతో చమురు ధరలు బ్యారెల్ కు 110 డాలర్లకు చేరగా.. దిగుమతుల భారం పెరిగి డాలర్లకు డిమాండ్ ఏర్పడటం వల్ల రూపాయి విలువ పతనమైనట్లు వివరించారు. ఇంధన దిగుమతుల ఖర్చులు పెరిగితే.. దాని ప్రభావం ట్రేడ్ డెఫిసిట్ పై తీవ్రంగా ఉంటుందని తెలిపారు.


## వెలవెలబోతున్న వెండి.. ఒక్కరోజే ధర రూ.10 వేలు ధమాల్




ఒకనొక సమయంలో వినియోగదారులను భయపెట్టిన వెండి ధరలు క్రమంగా దిగి వస్తున్నాయి. హైదరాబాద్ బులియన్ మార్కెట్‌లో సిల్వర్ ధరలు భారీగా క్షీణించాయి. కేవలం 2 రోజుల వ్యవధిలోనే కిలో వెండిపై ఏకంగా రూ.15,000 మేర ధర తగ్గడం ఇన్వెస్టర్లను, సామాన్యులను ఆశ్చర్యానికి గురి చేస్తోంది. ఇవాళ మార్కెట్ వివరాల ప్రకారం.. కిలో వెండి ధరపై ఒక్కరోజే రూ.10,000 పతనమైంది. దీంతో ప్రస్తుతం కిలో వెండి ధర రూ.3,05,000 వద్ద కొనసాగుతోంది. బుధవారం వరకు గరిష్ట స్థాయిల్లో ఉన్న ధరలు, వరుసగా 2 రోజులు తగ్గుముఖం పట్టడంతో కొనుగోలుదారులకు పెద్ద ఊరట లభించింది. డాలర్ ఇండెక్స్‌లో చోటుచేసుకున్న మార్పుల వల్ల ధరలు తగ్గుతున్నాయని మార్కెట్ నిపుణులు అంచనా వేస్తున్నారు.

# షుగర్‌ను తగ్గించడంలో అద్భుతంగా పనిచేసే ఇసబ్‌గోల్






మధుమేహం ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా వేగంగా పెరుగుతున్న జీవనశైలి వ్యాధుల్లో ఒకటి. రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించకపోతే గుండె, కిడ్నీలు, కళ్ళు వంటి అవయవాలపై తీవ్ర ప్రభావం పడే అవకాశం ఉందని అందరికీ తెలిసిందే. మందులతోపాటు సరైన ఆహారం, వ్యాయామం, జీవనశైలి మార్పులు మధుమేహ నియంత్రణలో కీలక పాత్ర పోషిస్తాయి. ఈ నేపథ్యంలో ఇసబ్‌గోల్ మధుమేహ రోగులకు ఉపయోగకరమైన సహజ ఆహార పదార్థంగా గుర్తింపు పొందుతోంది. ఇసబ్‌గోల్‌లో అధికంగా ఉండే ద్రవీభవించే ఫైబర్ జీర్ణక్రియను నెమ్మదింపజేస్తుంది. దీంతో ఆహారంలోని కార్బొహైడ్రేట్లు శరీరంలో నెమ్మదిగా శోషణ అవుతాయి. ఫలితంగా భోజనం అనంతరం రక్తంలో చక్కెర ఒక్కసారిగా పెరగకుండా నియంత్రణలో ఉండేందుకు సహాయపడుతుంది. ముఖ్యంగా టైప్-2 డయాబెటిస్ ఉన్నవారిలో రక్తంలో గ్లూకోజ్ స్థాయిల నియంత్రణకు ఇది ఉపయోగపడుతుందని నిపుణులు చెబుతున్నారు.

### ఫాస్టింగ్ షుగర్ తగ్గుతుంది..

ఇసబ్‌గోల్‌ను క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల ఫాస్టింగ్ బ్లడ్ షుగర్ (ఖీదీూ), ఎపూ1ఎ స్థాయిలు తగ్గే అవకాశం ఉందని కొన్ని అధ్యయనాలు సూచిస్తున్నాయి. అంతేకాకుండా ఇన్సులిన్ రెసిస్టెన్స్ తగ్గించి శరీరం ఇన్సులిన్‌ను మెరుగ్గా వినియోగించుకునేలా చేయడంలో కూడా ఇది సహాయపడుతుందని చెబుతున్నారు. రక్తంలో చక్కెర నియంత్రణతోపాటు కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గించడంలో, జీర్ణక్రియ మెరుగుపరచడంలో కూడా ఇసబ్‌గోల్ ఉపయోగపడుతుంది. జీర్ణ సమస్యలను తగ్గించి జీర్ణ వ్యవస్థకు కూడా మేలు చేస్తుందని నిపుణులు పేర్కొంటున్నారు. ఇసబ్‌గోల్ తీసుకునే సరైన సమయం భోజనం ముందు అని సూచిస్తున్నారు. ముఖ్యంగా అధిక కార్బోహైడ్రేట్లు ఉన్న ఆహారం తినే ముందు 10 నుంచి 20 నిమిషాల ముందు తీసుకుంటే భోజనం తర్వాత గ్లూకోజ్ పెరుగుదలను తగ్గించడంలో ఇది సహాయపడుతుందని చెబుతున్నారు.

### ఎంత పరిమాణంలో తీసుకోవాలి..

సాధారణంగా దీనిని రోజుకు 5 నుంచి 10 గ్రాముల వరకు, అంటే ఒక టేబుల్ స్పూన్ పరిమాణంలో తీసుకోవచ్చని సూచిస్తున్నారు. అయితే మొదట తక్కువ మోతాదుతో ప్రారంభించి క్రమంగా పెంచడం మంచిదని చెబుతున్నారు. ఇసబ్‌గోల్ నీటిని ఎక్కువగా శోషించుకునే గుణం కలిగి ఉండటంతో తప్పనిసరిగా తగినంత నీటితో తీసుకోవాలి. అలాగే ఇసబ్‌గోల్ తీసుకునేటప్పుడు తప్పకుండా పాటించాల్సిన జాగ్రత్తలు కూడా కొన్ని ఉన్నాయి. కనీసం ఒకటి లేదా రెండు గ్లాసుల నీటితో కలిపి తీసుకోవాలి. లేకపోతే గొంతులో ఇరుక్కోవడం లేదా జీర్ణ సమస్యలు వచ్చే ప్రమాదం ఉంటుంది. రోజంతా ఎక్కువగా ద్రవాలు తీసుకోవడం కూడా ఎంతో అవసరం. ఫైబర్‌ను ఒక్కసారిగా ఎక్కువగా తీసుకుంటే కడుపు ఉబ్బరం, అసౌకర్యం వంటి సమస్యలు రావచ్చు, కాబట్టి మోతాదును నెమ్మదిగా పెంచడం మంచిది. అలాగే ఇది కొన్ని మందుల శోషణను ఆలస్యం చేసే అవకాశం ఉన్నందున ఇతర మందులు తీసుకునే ముందు లేదా తర్వాత కనీసం రెండు గంటల వ్యవధి ఉండేలా చూసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు.

### వీరు తీసుకోకూడదు..

మింగడంలో ఇబ్బందులు ఉన్నవారు లేదా పేగు ఆడకపోవడం వంటి సమస్యలు ఉన్నవారు ఇసబ్‌గోల్ వాడకూడదని హెచ్చరిస్తున్నారు. మధుమేహ రోగులు దీన్ని ప్రారంభించిన తర్వాత రక్తంలో చక్కెర స్థాయిలను క్రమం తప్పకుండా పరిశీలించుకోవడం అవసరం. అవసరమైతే వైద్యులు మందుల మోతాదును మార్చాల్సి రావచ్చని చెబుతున్నారు. ఇసబ్‌గోల్ మధుమేహ నియంత్రణకు సహాయపడే సహజ ఆహార పదార్థమే గానీ, ఇది వైద్య చికిత్సకు ప్రత్యామ్నాయం కాదని నిపుణులు స్పష్టం చేస్తున్నారు. సరైన ఆహారం, వ్యాయామం, మందులు, వైద్యుల సూచనలతోపాటు దీన్ని ఉపయోగిస్తే మెరుగైన ఫలితాలు పొందవచ్చని చెబుతున్నారు.

# వేసవిలో ఎక్కువగా వచ్చే కడుపు ఉబ్బరం సమస్య తగ్గాలంటే.. వీటిని తినండి..



వేసవి కాలంలో కడుపు ఉబ్బరం (బ్లోటింగ్) సమస్య చాలా మందిని ఇబ్బంది పెడుతుంది. ముఖ్యంగా వేడి ఎక్కువగా ఉన్న సమయంలో శరీరంలో నీటి లోపం, అజీర్ణం, తిన్న ఆహారం నెమ్మదిగా జీర్ణం కావడం వంటి కారణాల వల్ల పొట్ట ఉబ్బినట్లు, భారంగా అనిపించడం సాధారణమే. ఇలాంటి సమయంలో శరీరానికి చల్లదనం ఇవ్వడంతోపాటు జీర్ణక్రియకు సహాయపడే పండ్లను తీసుకోవాలని చూస్తూ ఉంటారు. అందులో బొప్పాయి అనాసపండు ప్రధానంగా చర్చకు వస్తాయి. ఈ రెండు పండ్లలో కూడా జీర్ణక్రియకు ఉపయోగపడే ప్రత్యేక ఎంజైములు ఉండటంతో, బ్లోటింగ్ తగ్గించడంలో సహాయపడతాయని భావిస్తారు. అయితే ఏ పండు ఎలాంటి పరిస్థితుల్లో ఎక్కువ ప్రయోజనం ఇస్తుందో తెలుసుకోవడం అవసరం. అసలు వేసవిలో బ్లోటింగ్ ఎందుకు ఎక్కువ అవుతుంది? అలాంటి సమయంలో ఏ పండును తీసుకోవడం ద్వారా చక్కటి ఫలితాలను పొందవచ్చు .. అన్న వివరాలను వైద్యులు వివరిస్తున్నారు.

### కడుపు ఉబ్బరం ఎందుకు..

వేసవి కాలంలో అధిక చెమట వల్ల శరీరంలో నీటి లోపం ఏర్పడుతుంది. దీని ప్రభావం జీర్ణవ్యవస్థపై పడుతుంది. నీరు తక్కువగా ఉండటం వల్ల ఆహారం సరిగా జీర్ణం కాక పొట్ట ఉబ్బరం సమస్య వస్తుంది. అలాగే వేసవిలో ఎక్కువగా పండ్లు తినడం, ఒకేసారి అధిక మోతాదులో తీసుకోవడం కూడా గ్యాస్, ఫెర్మెంటేషన్‌కు (పులవడం) దారితీస్తుంది. వేడి కారణంగా జీర్ణక్రియ మందగించడం కూడా మరో కారణంగా ఉంటుంది. సాధారణంగా బొప్పాయిలో పపైన్ అనే జీర్ణ ఎంజైమ్ ఉంటుంది. ఇది ప్రోటీన్లను విభజించి జీర్ణక్రియను సులభతరం చేస్తుంది. అందువల్ల పొట్టలో భారంగా అనిపించడం, అజీర్ణం వంటి సమస్యలు తగ్గే అవకాశం ఉంటుంది. బొప్పాయి తేలికగా జీర్ణమయ్యే పండు. ఇందులో తక్కువ ఆమ్లత్వం (ూశీష ాూఎఱఎ) ఉండటం వల్ల సున్నితమైన జీర్ణాశయం ఉన్నవారికి కూడా అనుకూలంగా ఉంటుంది. అలాగే ఇందులో ఉండే ఫైబర్ మలబద్ధకాన్ని తగ్గించి, పొట్ట సాఫీగా పనిచేయడానికి సహాయపడుతుంది.

### ప్రోటీన్లను జీర్ణం చేసే పైనాపిల్..

అలాగే అనాసపండులో బ్రోమెలైన్ అనే శక్తివంతమైన ఎంజైమ్ ఉంటుంది. ఇది కూడా ప్రోటీన్లను జీర్ణం చేయడంలో సహాయపడుతుంది. ముఖ్యంగా మాంసాహారం లేదా అధిక ప్రోటీన్ ఉన్న ఆహారం తిన్న తర్వాత తీసుకుంటే జీర్ణక్రియకు ఉపయోగపడుతుంది. అయితే అనాసపండులో సహజ ఆమ్లత్వం ఎక్కువగా ఉంటుంది. అలాగే చక్కెర శాతం కూడా కొంత ఎక్కువగా ఉండటం వల్ల సున్నితమైన జీర్ణవ్యవస్థ ఉన్నవారిలో గ్యాస్, కడుపు మంట, బ్లోటింగ్‌ను మరింత పెంచే అవకాశం ఉంటుంది. అందుకే దీనిని పరిమిత మోతాదులో మాత్రమే తీసుకోవాలని సూచిస్తున్నారు.

### జీర్ణక్రియకు పనిచేసే బొప్పాయి..

ఇక ఈ పండ్ల మధ్య ముఖ్య తేడాలను గమనించినట్లయితే బొప్పాయిలోని పపైన్ సాధారణ జీర్ణక్రియను సాఫీగా ఉంచడంలో సహాయపడుతుంది. అనాసలోని బ్రోమెలైన్ మరింత శక్తివంతంగా పనిచేసి గట్టి ప్రోటీన్లను విభజిస్తుంది. బొప్పాయి తక్కువ ఆమ్లత్వం కలిగిన పండు. అనాసపండు సహజంగా ఆమ్ల గుణం ఎక్కువగా కలిగి ఉంటుంది. అదే విధంగా బొప్పాయిలోని ఫైబర్ పొట్టకు మృదువుగా పనిచేస్తుంది. అనాసలో కొంత ఎక్కువ ఇన్సోల్యూబుల్ ఫైబర్ ఉండటంతో కొందరిలో గ్యాస్ సమస్య పెరుగుతుంది. సున్నితమైన జీర్ణాశయం లేదా ×దీూ సమస్య ఉన్నవారికి బొప్పాయి ఎక్కువగా అనుకూలంగా భావిస్తారు. అనాసపండు కొందరిలో జీర్ణాశయం గోడలకు చికాకు కలిగించే అవకాశం ఉంటుంది.

### కడుపు ఉబ్బరం అధికంగా ఉంటే..

అలాగే భారీగా భోజనం చేసిన తర్వాత వచ్చే భారంగా అనిపించే బ్లోటింగ్‌కు బొప్పాయి ఉపయోగకరంగా ఉంటుంది. ప్రోటీన్ ఎక్కువగా ఉన్న ఆహారం తిన్న తర్వాత అనాసపండు కొద్దిమోతాదులో తీసుకుంటే సహాయపడుతుంది. ×దీూ లేదా సున్నితమైన జీర్ణవ్యవస్థ ఉన్నవారు బొప్పాయిని ఎంచుకోవడం మంచిదిగా భావిస్తున్నారు. యాసిడ్ రిఫ్లక్స్ లేదా కడుపుమంట సమస్య ఉన్నవారు అనాసపండును తగ్గించడం మంచిది. పండ్లు ఆరోగ్యకరమైనవే అయినా, అధిక మోతాదులో తీసుకుంటే సమస్యలు వస్తాయి. ముఖ్యంగా వేసవిలో కేవలం పండ్లతోనే భోజనం చేయడం లేదా ఒకేసారి ఎక్కువగా తినడం వల్ల జీర్ణవ్యవస్థపై ఒత్తిడి పెరుగుతుంది. అందువల్ల పరిమిత మోతాదులో తీసుకోవడం అవసరం. బ్లోటింగ్ సమస్యను తగ్గించడంలో బొప్పాయి సాధారణంగా సురక్షితమైన, జీర్ణాశయానికి మృదువైన ఎంపికగా భావిస్తున్నారు. అనాసపండు కూడా జీర్ణక్రియకు సహాయపడినా, అది ప్రతి ఒక్కరికీ సరిపోవచ్చు అనడం కష్టం. వ్యక్తిగత జీర్ణవ్యవస్థ, ఆహార అలవాట్లు, ఆరోగ్య పరిస్థితులను బట్టి ఈ పండ్ల ప్రభావం మారవచ్చు. కాబట్టి తరచూ బ్లోటింగ్ సమస్య ఉంటే పోషకాహార నిపుణుల సలహా తీసుకోవడం మంచిది.

# యుక్త వయస్సులో బరువు వేగంగా పెరిగితే.. మరణ ప్రమాదం ఎక్కువే.. పరిశోధనలో వెల్లడి..

యుక్త వయస్సులో వేగంగా బరువు పెరగడం భవిష్యత్తులో తీవ్రమైన ఆరోగ్య సమస్యలకు దారితీస్తుందని తాజా పరిశోధన హెచ్చరించింది. ముఖ్యంగా టీనేజ్ చివరి దశ నుంచి 20ల వయస్సు వరకు అధిక బరువు పెరిగిన వారిలో అకాల మరణ ప్రమాదం గణనీయంగా పెరుగుతుందని పరిశోధకులు గుర్తించారు. గుండె జబ్బులు, మధుమేహం, రక్తపోటు, స్ట్రోక్ వంటి వ్యాధుల ముప్పు కూడా ఎక్కువవుతుందని అధ్యయనం వెల్లడించింది. స్వీడన్‌లో నిర్వహించిన ఈ అధ్యయనంలో 17 నుంచి 60 సంవత్సరాల మధ్య వయస్సు కలిగిన 6 లక్షల మందికి పైగా వ్యక్తుల బరువు మార్పులను పరిశీలించారు. బరువు వేగంగా పెరిగినవారిలో మరణాల రేటు ఎక్కువగా కనిపించిందని పరిశోధకులు తెలిపారు. ముఖ్యంగా చిన్న వయస్సులోనే ఊబకాయం ప్రారంభమైతే శరీరం ఎక్కువకాలం మెటబాలిక్ ఒత్తిడికి గురవుతుందని, ఇది గుండె, రక్తనాళాలపై ప్రతికూల ప్రభావం చూపుతుందని పేర్కొన్నారు.



### 70 నుంచి 84 శాతం పెరిగిన ప్రమాదం..

29 ఏళ్ల వయస్సుకల్లా ఊబకాయంతో బాధపడుతున్న వారిలో అకాల మరణ ప్రమాదం 70 నుంచి 84 శాతం వరకు పెరిగినట్లు అధ్యయనం తెలిపింది. మహిళల్లో ఈ ప్రమాదం మరింత ఎక్కువగా ఉండటం గమనార్హం. గుండెపోటు, స్ట్రోక్, టైప్-2 డయాబెటిస్, హైపర్‌టెన్షన్, ఫ్యాటీ లివర్ వంటి సమస్యలు కూడా వీరిలో అధికంగా కనిపించాయని వెల్లడించారు. పురుషుల్లో చిన్న వయస్సులో బరువు పెరగడం కొన్ని రకాల క్యాన్సర్ల ముప్పును పెంచగా, మహిళల్లో మాత్రం క్యాన్సర్ ప్రమాదంలో అంత స్పష్టమైన మార్పు కనిపించలేదని అధ్యయనం పేర్కొంది. మెనోపాజ్ సమయంలో జరిగే హార్మోన్ల మార్పులు కూడా దీనికి కారణం కావచ్చని పరిశోధకులు భావిస్తున్నారు. సగటున ప్రతి ఏడాది సుమారు 0.4 కిలోల బరువు పెరిగినప్పటికీ, దీర్ఘకాలంలో అది పెద్ద ప్రభావం చూపుతుందని అధ్యయనం తెలిపింది. 17 నుంచి 30 ఏళ్ల మధ్య దాదాపు 6.5 కిలోల బరువు పెరిగిన వారిలో కూడా మరణ ప్రమాదం పెరిగినట్లు గుర్తించారు.

### ఆరోగ్యకరమైన అలవాట్లను పాటించాలి..

చిన్న వయస్సులో బరువు పెరగడం వల్ల శరీరం ఎక్కువకాలం అధిక కొవ్వు ప్రభావానికి గురవుతుందని నిపుణులు చెబుతున్నారు. దీని వల్ల రక్తనాళాల్లో కొవ్వు పేరుకుపోవడం, రక్తంలో చక్కెర స్థాయిలు పెరగడం, శరీరంలో దీర్ఘకాలిక ఇన్‌ఫ్లమేషన్ (వాపు) ఏర్పడటం వంటి సమస్యలు వస్తాయి. తక్కువ శారీరక శ్రమ, ఒత్తిడి, ఫాస్ట్ ఫుడ్ అలవాట్లు యువతలో బరువు పెరుగుదలకు ప్రధాన కారణాలుగా భావిస్తున్నారు. యువత బరువు నియంత్రణ కోసం ఆరోగ్యకరమైన అలవాట్లు పాటించాలని నిపుణులు సూచిస్తున్నారు. తక్కువ కేలరీల ఆహారం తీసుకోవడం, రోజుకు కనీసం ఐదు సార్లు పండ్లు, కూరగాయలు తినడం మంచిదని చెబుతున్నారు. రోజూ అదనంగా 2,000 అడుగులు నడవడం, వారానికి కనీసం 150 నిమిషాలు వ్యాయామం చేయడం, వారంలో రెండు సార్లు శక్తివర్ధక వ్యాయామాలు చేయడం ఉపయోగకరమని సూచిస్తున్నారు. అలాగే ప్రతిరోజూ బరువును పరిశీలించడం, ఆకలి లేకున్నా కూడా తినే అలవాట్లను తగ్గించడం, నీటిని ఎక్కువగా తాగడం, అల్పాహారం మానకుండా సమయానికి భోజనం చేయడం వంటి చిన్న మార్పులు కూడా బరువు నియంత్రణలో సహాయపడతాయని నిపుణులు చెబుతున్నారు.

# హైదరాబాద్‌లో SRH, RCB మ్యాచ్ టికెట్ ధరలు భారీగా పెంపు.. కోహ్లీ ఫ్యాన్స్ ఫైర్



**హైదరాబాద్ పెన్ పవర్:** హైదరాబాద్: ఐపీఎల్ 19లో భాగంగా 2026, మే 22న హైదరాబాద్?లోని ఉప్పల్ స్టేడియం వేదికగా సన్‌రైజర్స్ హైదరాబాద్, రాయల్ ఛాలెంజర్స్ బెంగళూర్ జట్లు తలపడనున్నాయి. ఈ సీజన్?లో హైదరాబాద్?లో ఇదే లాస్ట్ మ్యాచ్ కావడం.. మరోవైపు ఆర్సీబీ, కోహ్లీ ఫ్యాన్స్ స్టేడియంలో మ్యాచ్ చూసేందుకు పెద్ద ఎత్తున ఆసక్తి చూపిస్తున్నారు. దీంతో ఈ మ్యాచ్ టికెట్లకు భారీ డిమాండ్ నెలకొంది.
ఈ డిమాండ్‌ను క్యాష్ చేసుకుంటూ మ్య?చ్ టికెట్ ధరలను ఎస్‌ఆర్‌హెచ్ యాజమాన్యం భారీగా పెంచింది. టికెట్ రేట్లను డబుల్ చేసింది. ఈ మ్యాచ్‌కు సంబంధించిన టికెట్ బుకింగ్స్ శుక్రవారం (మే 15) డిస్ట్రిక్ యాప్?లో ఓపెన్ అయ్యాయి. బుకింగ్స్ ఓపెన్ అయిన నిమిషాల్లోనే టికెట్ల కోసం అభిమానులు పోటీపడ్డారు. ప్రస్తుతం వెయిటింగ్‌లో లక్షల మంది ఫ్యాన్స్ ఉన్నారు.
లక్షల సంఖ్యలో వెయిటింగ్ చూపిస్తే.. టికెట్ దొరకడమేలా అంటూ మండిపడుతున్నారు ఫ్యాన్స్. కాసేపట్లో సోల్డ్ ఔట్ అని పెట్టి.. టికెట్లను బ్లాక్ మార్కెట్ లోకి మళ్లిస్తున్నారని ఆరోపిస్తున్నారు ఫ్యాన్స్. బ్లాక్ టికెట్ దందాపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు ఫ్యాన్స్. ముఖ్యంగా కోహ్లీ ఫ్యాన్స్ మండిపడుతున్నారు. టికెట్ ధరలు భారీగా పెంచడమే కాకుండా అసలు టికెట్లు అందుబాటులో లేకుండా చేయడమేంటని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

పెరిగిన ధరలు ఇవే
950 టికెట్ 2000 కి
1500 ఉన్న టికెట్ 3000 కి
1910 ఉన్న టికెట్ 3500 కి
2500 ఉన్న టికెట్ 4500 కి
4500 ఉన్న టికెట్ 6000 కి
7000 ఉన్న టికెట్ ధర 10 వేల రూపాయలకు
23 వేలు ఉన్న బాక్స్ టికెట్ ధర 30 వేల రూపాయలకు
30 వేలు ఉన్న కార్పోరేట్ బాక్స్ టికెట్ ధర 45 వేలకు పెంపు

# ఆర్సీబీలోకి కొత్త ప్లేయర్.. నువాన్ తుషారా రిప్లేస్‌మెంట్ ప్రకటించిన బెంగళూర్



**హైదరాబాద్ పెన్ పవర్:** బెంగళూర్: ప్లే ఆఫ్స్ ముంగిట డిఫెండింగ్ ఛాంపియన్ రాయల్ చాలెంజర్స్ బెంగళూర్ (ఆర్సీబీ) జట్టులో కీలక మార్పు చోటు చేసుకుంది. శ్రీలంక పేసర్ నువాన్ తుషార్ స్థానంలో ఇంగ్లాండ్ సీనియర్ బౌలర్ రిచర్డ్ గ్లీసన్ ఆర్సీబీ జట్టులోకి వచ్చారు. ఈ విషయాన్ని ఆర్సీబీ యాజమాన్యం శుక్రవారం (మే 15) అఫిషియల్?గా అనౌన్స్ చేసింది. శ్రీలంక క్రికెట్ బోర్డు నుంచి ఎన్వోసీ రాకపోవడంతో ఐపీఎల్ టోర్నీకి దూరమైన నువాన్ తుషారా స్థానంలో ఇంగ్లాండ్ పేసర్ రిచర్డ్ గ్లీసన్?ను రూ. 1.6 కోట్లకు జట్టులోకి తీసుకున్నట్లు ఆర్సీబీ ప్రకటించింది. 38 ఏళ్ల గ్లీసన్? ఇంగ్లాండ్ తరపున ఆరు అంతర్జాతీయ టీ20 మ్యాచ్‌లకు ప్రాతినిధ్యం వహించి తొమ్మిది వికెట్లు పడగొట్టాడు. ఐపీఎల్ 2024లో చెన్నై సూపర్ కింగ్స్, ఐపీఎల్ 2025లో ముంబై ఇండియన్స్ తరపున ఆడాడు. కానీ అతడికి పెద్దగా అవకాశాలు రాలేదు. కీలకమైన నాకౌట్ పోరులో ఈ అనుభవజ్ఞుడైన పేసర్ తమ బౌలింగ్ విభాగాన్ని మరింత బలోపేతం చేస్తాడని ఆర్సీబీ భావిస్తోంది. డిఫెండింగ్ ఛాంపియన్ హోదాలో బరిలోకి దిగిన ఆర్సీబీ అందుకు తగ్గట్లుగా ఆడుతోంది. ఈ సీజన్?లో ఇప్పటి వరకు 12 మ్యాచులు ఆడిన ఆర్సీబీ 8 విజయాలు, నాలుగు పరాజయాలతో పాయింట్ల పట్టికలో అగ్రస్థానంలో కొనసాగుతోంది. 16 పాయింట్లతో ఆర్సీబీ ప్లే ఆఫ్స్ బెర్తును దాదాపు ఖరారు చేసుకుంది.

# అలాంటి పరిస్థితుల్లో ఆడలేను: వన్డే రిటైర్మెంట్‌పై కోహ్లీ సంచలన వ్యాఖ్యలు



**హైదరాబాద్ పెన్ పవర్:** ఇప్పటికే టెస్ట్, టీ20 ఫార్మాట్?కు గుడ్ బై చెప్పిన భారత స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ కేవలం వన్డేలు మాత్రమే ఆడుతోన్న విషయం తెలిసిందే. ఈ క్రమంలో వన్డే రిటైర్మెంట్?, 2027 వన్డే వరల్డ్ కప్?లో ఆడటంపై కోహ్లీ సంచలన వ్యాఖ్యలు చేశారు. తాను జట్టులో కొనసాగాలంటే పరస్పర గౌరవం ఉండాలని.. అంతేకానీ ప్రతిసారీ నా సత్తా నిరూపించుకోవాల్సి వస్తే అలాంటి పరిస్థితుల్లో తాను ఉండలేనని పరోక్షంగా బీసీసీఐకి తేల్చిచెప్పారు. తనకు ఆటపై ఎంతో నిబద్ధత, గౌరవం ఉందని.. ఆట కోసం తాను ఏమైనా చేస్తానని.. ఇదే సమయంలో అవతలి వైపు నుంచి కూడా తనకు గౌరవం ఇవ్వాలని.. అలాకాకుండా జట్టులో స్థానం కోసం పదే పదే నా సామర్థ్యాన్ని నిరూపించుకోవాలనే పరిస్థితులను తాను కోరువడం లేదని.. అలాంటి పరిస్థితుల్లో ఆడటం తనకు ఆసక్తి లేదని స్పష్టం చేశారు. రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు (=జదీ) పాడ్‌కాస్ట్‌లో స్పోర్ట్స్ ప్రెజెంటర్ మయంతి లాంగర్‌తో కోహ్లీ మాట్లాడుతూ వన్డే రిటైర్మెంట్, 2027 వన్డే వరల్డ్ కప్?లో ఆడటం గురించి కీలక వ్యాఖ్యలు చేశారు. "నా ఆలోచన విధానం చాలా స్పష్టం. నా అవసరం ఉందనుకుంటే జట్టులో భాగస్వామ్యం అవుతా. తాను జట్టులో కొనసాగాలంటే పరస్పర గౌరవం ఉండాలి. ప్రతిసారీ నా సామర్థ్యం నిరూపించుకోవాల్సి వస్తే అలాంటి పరిస్థితుల్లో తాను ఉండలేను. ఎందుకంటే నా సన్నాహాల పట్ల నిజాయితీగా ఉన్నాను. ఆటను ఎదుర్కొనే విధానంలో నిజాయితీగా ఉంటా. ఏకాగ్రతతో కష్టపడతా. నా క్రికెట్ కెరీర్‌లో నాకు లభించిన ప్రతిదానికీ నేను దేవునికి రుణపడి ఉంటా. నేను ఆడటానికి వచ్చినప్పుడు ఏకాగ్రతతో ఆడతా. భారత క్రికెట్ పట్ల తన నిబద్ధత ఎన్నడూ మారలేదు. ఇన్నేళ్లుగా తన కెరీర్‌ను తీర్చిదిద్దిన అదే క్రమశిక్షణ, తీవ్రతతో తాను సన్నద్ధమవుతూనే ఉన్నాను" అని కీలక వ్యాఖ్యలు చేశారు కోహ్లీ. తాను ఫిట్ నెస్ విషయంలో ఇప్పటికీ కాంప్రమైజ్ అవ్వనని.. ఒక వన్డే మ్యాచ్‌లో 40 ఓవర్ల పాటు బౌండరీ చుట్టు పరిగెత్తామన్న పరిగెత్తుతానని.. దానికి తగినట్టుగానే సిద్ధమవుతానని తెలిపారు. 50 ఓవర్ల పాటు ప్రతి బంతిని నా కెరీర్‌లో ఆడబోయే చివరి బంతిగా భావించి ఆడతాననే చెప్పుకొచ్చారు. జట్టు కోసం నాతో సాధ్యమైనదంతా చేస్తానన్నారు. జట్టు కోసం ఇంత అంకితభావంతో పని చేసినప్పటికీ జట్టులో స్థానం కోసం పదే పదే నా సామర్థ్యాన్ని నిరూపించుకోవాల్సి వస్తే అలాంటి పరిస్థితుల్లో ఆడటం తనకు ఇష్టం లేదన్నారు. 2027 వన్డే వరల్డ్ కప్ ఆడాలనుకుంటున్నానని.. అందుకు తగ్గట్లుగా సన్నద్ధమవుతున్నాని తెలిపారు. భారత్ తరపున ప్రపంచ కప్ ఆడటం అద్భుతమని అన్నారు. కోహ్లీ వ్యాఖ్యలను నిశితంగా పరిశీలిస్తే అతడికి బీసీసీఐతో గ్యాప్ ఉన్న మాట వాస్తవమేనని అంటున్నారు క్రీడా విశ్లేషకులు.

# మరో విడాకులు: 4 ఏళ్ల వైవాహిక బంధానికి మౌనిరాయ్ బ్రేకప్

గ్లామర్ ప్రపంచంలో జంటలు విడిపోవడం అనేది ఇటీవలి కాలంలో సర్వసాధారణంగా మారిపోయింది. రంగుల కలలు, విలాసవంతమైన జీవనశైలి, ఆర్థిక స్వేచ్ఛ వంటివి అప్పుడప్పుడు వ్యక్తిగత విభేదాలకు లేదా ఈగోలకు దారితీస్తున్నాయనే విమర్శలు వినిపిస్తూనే ఉన్నాయి. ఇటీవల నటి హన్సిక తన వైవాహిక జీవితంలో తలెత్తిన వివాదాలు, విడాకుల కథనాలతో నిరంతర వార్తల్లో నిలిచిన సంగతి తెలిసిందే. కొద్దిరోజులుగా మౌనిరాయ్ పైనా ఇలాంటి పుకార్లు కొనసాగుతున్నాయి. ఇంతలోనే ఇప్పుడు నటి మౌనీ రాయ్ కూడా తన భర్త సూరజ్ నంబియార్ నుంచి విడిపోతున్నట్లు ప్రకటించి అందరినీ ఆశ్చర్యానికి గురిచేశారు. గత నాలుగు ఏళ్లుగా వైవాహిక బంధంలో ఉన్న ఈ జంట సోషల్ మీడియాలో ఒకరినొకరు అన్‌ఫాలో చేసుకోవడంతో విడాకుల వార్తలు మొదట బయటకు వచ్చాయి. ఈ క్రమంలో మౌనీ రాయ్ పరపతిని, డబ్బును ఆమె భర్త వాడుకుని మోసం చేశాడంటూ మీడియాలో కొన్ని కథనాలు వెలువడ్డాయి. అయితే ఈ తప్పుడు ప్రచారాలను మౌనీ– సూరజ్ తీవ్రంగా ఖండించారు. తమ సంబంధం గురించి వస్తున్న కల్పిత కథనాలు వాస్తవానికి దూరంగా ఉన్నాయని.. కేవలం సంచలనం కోసమే ఇలాంటి వార్తలను సృష్టిస్తున్నారని వారు అసహనం వ్యక్తం చేశారు. పరిస్థితిని గమనించిన ఈ జంట ఒక సంయుక్త ప్రకటనను విడుదల చేస్తూ... తాము విడిపోవాలని నిర్ణయించుకున్నట్లు అధికారికంగా ధ్రువీకరించారు. తమ వ్యక్తిగత ప్రాధాన్యతలు మారుతున్న తరుణంలో పరస్పర గౌరవంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు వారు పేర్కొన్నారు. విడిపోయినా భవిష్యత్తులో మంచి స్నేహితులుగా కొనసాగుతామని.. ఈ క్లిష్ట సమయంలో తమ ఏకాంతానికి భంగం కలిగించవద్దని మీడియాను, అభిమానులను అభ్యర్థించారు. ప్రైవసీని గౌరవించడం అత్యవసరమని వారు స్పష్టం చేశారు. సెలబ్రిటీల జీవితాల్లో జరిగే ఇలాంటి సంఘటనలు తరచుగా మీడియాలో చర్చనీయాంశమవుతుంటాయి. ఒకరి వ్యక్తిగత జీవితాన్ని అడ్డు పెట్టుకుని అసత్య ప్రచారాలు చేయడం సరికాదని ఈ జంట తమ నోట్‌లో ఘాటుగానే స్పందించారు. తాము విడిపోతున్న విషయాన్ని ప్రైవేట్‌గా, సామరస్యపూర్వకంగా పరిష్కరించుకోవడానికి సమయం కావాలని వారు కోరారు. వివాహ బంధం ముగిసినా... ఒకరిపై ఒకరికి ఉన్న గౌరవాన్ని కాపాడుకుంటూ విడిపోవడమే ఉత్తమమని వారు భావిస్తున్నారు.
ఏది ఏమైనా మౌనీ రాయ్ – సూరజ్ నంబియార్ విడిపోవడం బాలీవుడ్ వర్గాల్లో పెద్ద చర్చకు దారితీసింది. సెలబ్రిటీలు తమ వ్యక్తిగత సమస్యలను బహిరంగపరచడానికి ఇష్టపడరు కాబట్టి.. వారి నిర్ణయాన్ని గౌరవించాల్సిన బాధ్యత అందరిపై ఉంది. ఈ ప్రకటనతో ఇప్పటి వరకు వస్తున్న రకరకాల పుకార్లకు చెక్ పడినట్లయింది. భవిష్యత్తులో వారు తమ తమ కెరీర్‌లపై దృష్టి సారిస్తూ వ్యక్తిగత ప్రశాంతతను కోరుకుంటున్నారు.



మానస వారణాసి గ్రేస్ మరియు గ్లామర్‌తో స్పాట్‌లైట్‌ను దొంగిలించింది



ఇషా తల్వార్ మండుతున్న రెడ్ లుక్‌లో గ్లామ్ కోటియన్‌గా మారిపోయింది

Printed by Published by GANTYADA APPARAO on behalf of GANTYADA APPARAO, printed at SRI SAI GANGA PRINTERS AND PUBLICATIONS D.NO: 49-1-35, MIRIYALAPALEM CENTER, RAILWAY STATION ROAD, PRAKASAM, ANDHRA PRADESH - 523001 and published at Plot No: 29, H.NO: 1-24-725, Sri Gayatri Nilayam, Dwaraka Nagar, Tirumalagiri, Secundrabad, Telangana. Editor : GANTYADA APPARAO. PRGI Registration No. "TGTEL/25/A3106". e-mail : editorpenpower@gmail.com, Mobile: 9059465965